


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

### సమస్యల పరిష్కారానికి సానుకూలం

- ఉద్యోగ సంఘాలతో మంత్రుల భేటీ



10

# 'పిల్లలే సంపద' మాట నిజం చేస్తాం

- జనాభా సంరక్షణ ఈ సమయంలో కీలకం
- జనంతోనే అభివృద్ధి..జనాభాతోనే భవిష్యత్
- పాపులేషన్ నిర్వహణ దేశానికి అత్యవసరం
- యువ నైపుణ్యం-వృద్ధుల అనుభవమే మనకు ఆస్తి
- మైక్రో ఫ్యామిలీలు వద్దు, ఉమ్మడి కుటుంబమే ముద్దు
- ప్రపంచ జనాభా దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- పాపులేషన్ మేనేజ్‌మెంట్ డాక్యుమెంటేషన్ విడుదల

4



జనాభా నియంత్రణ కాదు.. జనాభా సంరక్షణ నేటి నినాదం..'పిల్లలే సంపద' అనే మాటను నిజం చేసి చూపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. విజయవాడ అంబేద్కర్ కళావేదికలో ప్రపంచ జనాభా దినోత్సవంలో ఆయన పాల్గొని పాపులేషన్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్ డాక్యుమెంటేషన్‌ను విడు దల చేశారు. నాడు స్థానికసంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారిని అనర్హులు చేస్తూ నిబంధనలు తెచ్చాం.. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. ఫెర్టిలిటీ రేట్ గణనీయంగా పెర గాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా దేశాల్లో జనాభా తగ్గిపోతోందని చెబుతూ 'పిల్లలే సంపద' కార్యక్రమానికి నేటి నుంచే నాంది పలకాలని భావిస్తున్నామని తెలిపారు.

## గొడ్డలి పార్టీతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

- తెలంగాణలో ఆరుగురిని చంపిన హంతకుడికి, జగన్‌కు దగ్గరి పోలికలు
- మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



4

వైసీపీకి రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఏమాత్రం లేవు..ఆ పార్టీతో రాష్ట్రానికి నష్టమే తప్ప ప్రయోజనం లేదు.. వైసీపీ నేర ప్రవృత్తి, దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యత మీడియాపై ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. హిట్, రన్ అండ్ ఎస్కేప్ గొడ్డలి పార్టీ నైజం. ఇక్కడ ఏదో ఒకటి చేయిం చడం..ఆ తర్వాత బెంగళూరు వెళ్లడం అలవాటైందని తెలిపారు. తెలంగాణలో ఒక సైకో మనస్తత్వంతో ఆరుగురు హత్యకు గుర య్యారు. పోక్సో కేసు పెట్టారని బాధితురాలు, వారి కుటుంబాన్ని, కోపరేట్ చేయలేదని సొంత కుటుంబాన్ని హత్య చేశాడు. గొడ్డలి పార్టీ అధినేతకు, తెలంగాణలోని హంతకుడి మనస్తత్వానికి దగ్గర పోలికలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

### వియత్నాం బోటు ప్రమాదంలో

# ముగ్గురు ఏపీ వాసుల దుర్మరణం

- తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- మృతదేహాలను తీసుకొచ్చేందుకు చర్యలు
- బాధితులకు సాయం అందించాలని ఆదేశం
- ఘటనపై స్పందించిన మంత్రి లోకేష్
- హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేసిన ఎంబసీ




6

వియత్నాంలో బోట బోల్తాపడిన ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు పర్యాటకులు మృతిచెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో కడప జిల్లాకు చెందిన ముడియం శ్రీధర్, కృష్ణా జిల్లాకు చెందిన గెల్లి జయలక్ష్మి, సత్యసాయి జిల్లాకు చెందిన నల్లపేట ఆదిశేషయ్య రవితేజ మృతిచెందారు. మృతుల కుటుం బసభ్యులకు ప్రభుత్వం తరపున అన్నివిధాలా అండగా ఉండాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సీఎం ఆదేశించారు.

## మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్‌గా బ్రాహ్మణికి అరుదైన గుర్తింపు




హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణికి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు దక్కింది. భారతదేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తల జాబితాలో ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ 'ఫార్చ్యూన్ ఇండియా' ప్రకటించిన మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ - 2026 జాబితా లో చోటు సంపాదించారు. ఢిల్లీలో జరిగిన ఫార్చ్యూన్ ఇండియా 'మోస్ట్ పవర్ ఫుల్ విమెన్ 2026' సదస్సులో బ్రాహ్మణికి ఈ అవార్డును అందజేశారు.

11

### ఉగ్రవాద సంస్థలకు తీసిపోని

## గొడ్డలి పార్టీ నెట్‌వర్క్

- సైకోలను పెంచిపోషించేది జగన్..
- వైసీపీ శిక్షణ శిబిరాల్లో మానసిక ఉగ్రవాదుల తయారీ
- ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ ఫైర్




13

## దివికేగిన 'గానకోకిల'

- మధుర గాయని ఎస్.జానకి కన్నుమూత

- సీఎం చంద్రబాబు, లోకేష్ సంతాపం



సంగీతమే శ్వాసగా ఆరు దశాబ్దాల పాటు వేలాది గీతాలతో భారతీయ చలన చిత్ర రంగంపై తనదైన ముద్ర వేసిన మధుర గాయని ఎస్.జానకి తుదిశ్వాస విడిచారు. మైసూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం కన్నుమూశారు. ఆమె మృతిపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సంతాపం తెలిపారు. భారతీయ సంగీత ప్రపంచానికి ఆమె అందించిన సేవలను స్మరించుకున్నారు.

6

## మళ్లీ కలుద్దాం

7



భారత్-కొరియా సంబంధాల బలోపేతమే లక్ష్యంగా మంత్రి లోకేష్ చేపట్టిన దక్షిణకొరియా పర్యటన విజయవంత మైంది. లోకేష్ బృందానికి దక్షిణ కొరియా ప్రభుత్వంతో పాటు అక్కడి పారిశ్రామికవేత్తల నుంచి సముచిత గౌరవం లభించింది. పర్యటన విజయవంతంపై లోకేష్ స్పందించారు. కొరియన్ స్ఫూర్తికి తగ్గట్టుగా 'పల్లి పల్లి'గా అంటే వేగంగా, లక్ష్యంతో ముందుకు సాగాం. ప్రతి సమావేశాన్ని సార్థకం చేసినందుకు కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ, సియోల్‌లోని భారత రాయబార కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి బోర్డు బృందా నికి ధన్యవాదాలు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ‘పిల్లలే సంపద’ మాట నిజం చేస్తాం



- ప్రజలతో సంప్రదించి నాంది పలుకుతాం
- జనాభా సంరక్షణ ఈ సమయంలో కీలకం
- జనంతోనే అభివృద్ధి.. జనాభాతోనే భవిష్యత్
- పాపులేషన్ నిర్వహణ దేశానికి అత్యవసరం
- యువ నైపుణ్యం-వృద్ధుల అనుభవమే మనకు ఆస్తి
- మైక్రో ఫ్యామిలీలు వద్దు, ఉమ్మడి కుటుంబమే ముద్దు
- 2047కే స్వర్ణాంధ్ర సాధించే సత్తా మనకుంది
- తలసరి ఆదాయం రూ.55 లక్షలు మా సంకల్పం
- ప్రపంచ జనాభా దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- పాపులేషన్ మేనేజ్‌మెంట్ డాక్యుమెంటేషన్ విడుదల





విజయవాడ (చైతన్యరథం): జనాభా నియంత్రణ కాదు.. జనా భా సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. సమీప భవిష్యత్తు లోనే ‘పిల్లలే సంపద’ అనే మాటను నిజం చేసి చూపుతామని తెలిపారు. విజయవాడ అంబేద్కర్ కళావేదికలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన కార్యక్ర మంలో పాల్గొని ప్రసంగించారు. గతంలో జనాభా నియంత్రణ కోసం ప్రభుత్వాలు పనిచేశాయి.. దీనికోసం స్థానికసంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారిని అనర్హులు చేస్తూ నిబంధనలు కూడా తెచ్చాం.. ప్రస్తుతం పరిస్థితులు మారా యని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఇప్పుడు విధానాలను మార్చుకోవాల్సిన తరుణం వచ్చేసిందని స్పష్టం చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఫెర్టిలిటీ రేట్ గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉందని.. భవిష్యత్తులో జనంతోనే అభివృద్ధి, జనాభా ఉంటేనే భవిష్యత్తులో పరిస్థితులు మారతాయని పేర్కొ న్నారు. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా దేశాల్లో జనాభా తగ్గిపో తోందని చెబుతూ ‘పిల్లలే సంపద’ కార్యక్రమానికి నేటి నుంచే నాంది పలకాలని భావిస్తున్నామని తెలిపారు. దేశమంటే మట్టి కాదోయ్-దేశమంటే మనుషులోయ్ అని గురజాడ చెప్పిన మాటలను మరో మారు గుర్తు చేసుకోవాల్సిన అవసరం వచ్చింది. జనాభా నియంత్రణ కాదు జనాభా సంరక్షణ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుంది. గతంలో జనాభా నియంత్రణపై ఆలో చన చేశాం. దానికి అనుగుణంగా ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టాయి. మహిళల్లో అక్షరాస్యత పెరిగితేనే జనాభా నియంత్రణ సాధ్యమని అప్పట్లో ఆలోచన చేశాం. స్థానిక సంస్థల్లో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే పోటీకి అనర్హత అనే నిబంధనలు కూడా పెట్టాం. ఒక్కరు ముద్దు, ఇద్దరితో సరి, ముగ్గురు వద్దు అనే లాంటి ప్రచారాలు కూడా చేశాం. 20 ఏళ్ల క్రితం ఐటీ లాంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని సంపద సృష్టించాం. అప్పుడు ఐటీ, ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నాను. జనాభా నిర్వహ ణ గురించి కూడా చర్చిస్తున్నాం. ఆడబిడ్డలను చదివిస్తేనే కుటుం బానికి ఆస్తి. గతంలో వరకట్నం ఉండేది. ఇప్పుడు ఎదురు కట్నం అనే పరిస్థితి వచ్చింది. అందుకే మహిళలకు చట్టసభల్లో రిజర్వే షన్ గురించి మాట్లాడుతున్నాం. టోటల్ ఫెర్టిలిటీ రేటు మన రాష్ట్రంలోనూ పెరగాల్సి ఉంది. ఎలాంటి అభివృద్ధి అయినా జనా భా ఉంటేనే అది సార్ధకం అవుతుందని స్పష్టం చేశారు.

### అభివృద్ధి కోసం జనాభా నిర్వహణ కీలకం

మైక్రో ఫ్యామిలీల గురించి యువత ఆలోచన చేయటం ప్రమాదకరం. ప్రపంచవ్యాప్తంగా 40 దేశాల్లో జనాభా గణనీయం గా తగ్గిపోతోంది. భారత్‌లో దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి కూడా అదే. మన అభివృద్ధి సంతులనం కావాలంటే జనాభా నిర్వహణ చాలా కీలకం. అంగన్‌వాడీలు, పాఠశాలల్లోనూ చిన్నారుల సంఖ్య తగ్గుతోంది. వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. ప్రతీ 100 మంది జనాభాలో 89 శాతం మందికి రెండో సంతానం లేదు. ఏపీలోని విశాఖ వంటి జిల్లాల్లోనూ ఫెర్టిలిటీ రేటు అతి తక్కువగా ఉంది. ఏపీ విస్తీర్ణంలో 7 స్థానంలో ఉన్నా పాపులేషన్ డెన్సిటీలో దిగువన ఉన్నాం. పిల్లలే మన రాష్ట్ర సంపద. వారితోనే ఆర్థిక ప్రగతి. సరిపడా జనాభా లేకుంటే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఆర్థిక ప్రగతి సాధించేలా రాష్ట్రంలో వేగంగా నిర్ణయాలు తీసు కుంటున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తు న్నాం. పీ4 ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచుతున్నాం. అభివృద్ధి ప్రాజెక్టులు కూడా సమతూకంలో జరగాలనే అన్ని ప్రాం తాలకూ పరిశ్రమలు, ప్రాజెక్టులు వచ్చేలా చూస్తున్నాం. ఆర్థిక అసమానతలు తగ్గించి అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. జనాభా సంరక్షణ అనేదే ఈ సమయంలో కీలకం. జనాభా పెంచాలని మాట్లాడితే విమర్శలు వచ్చాయి. పిల్లలను పెంచటం అనేది కేవలం మహిళలు ఒక్కరిదే బాధ్యత మాత్రమే కాదు..అది ఉమ్మడి బాధ్యత. కాన్పుల్లో సిజేరి యన్ ఆపరేషన్లు తగ్గాలి. మహిళల ఆరోగ్య రక్షణ అత్యంత కీలకం. జనాభా నిర్వహణ ఇక ఓ వాస్తవిక అంశం అని గుర్తించాలి. సంతానం వద్దనుకునే దంపతులు పెరగటం

(తరువాయి 3లో..)



చైతన్యరథం



# ‘పిల్లలే సంపద’ మాట నిజం చేస్తాం

(2వ పేజీ తరువాయి)

దురదృష్ట కరం. మైక్రో ఫ్యామిలీలు వద్దు- భారతీయ ఉమ్మడి కుటుంబ వ్యవస్థే ప్రపంచానికి ఆదర్శం. పిల్లలే సంపద- ఉమ్మడి కుటుం బమే శ్రీరామ రక్ష అని వివరించారు.

## సామాజిక మాధ్యమాలతో మానసిక సమస్యలు

ఇవాళ తెలంగాణాలో జరిగిన ఘటన అత్యంత బాధాకరం. పోక్సో కేసులో ఉన్న నిందితుడు తనపై కేసు పెట్టిన వారి కుటుం బంలో ఆరుగురిని హత్య చేశాడు. అత్యంత దారుణమైన ఘటన ఇది. సామాజిక మాధ్యమాలు బాధ్యతారహితంగా వినియోగిం చటం, అసభ్యకరమైన, హింసాత్మక దృశ్యాల కారణంగా మానసిక సంతులన కోల్పోతున్నారు. విలువైన సమయాన్ని కూడా వృథా చేసుకుంటున్నారు. సోషల్ మీడియా వ్యసనంగా మారితే ఇబ్బం దికరమైన పరిస్థితులు తలెత్తుతాయి. టెక్నాలజీ- స్పిరిచ్యువాలిటీ ద్వారా యువతకు ప్రపంచాన్ని జయించే శక్తి సొంతం అవు తుంది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సంజీవని కార్యక్రమం చేపట్టాం. యువతతో పాటు వృద్ధులు సమాజానికి ఆస్తిగా తయా రుకావాలి.


త్వరలో ప్రభుత్వం వృద్ధుల కోసం క్షేమం అనే కార్యక్ర మాన్ని తీసుకురావాలని ఆలోచన చేస్తోంది. నిరంతరం నైపుణ్యా లను అందిపుచ్చుకుంటేనే అత్యుత్తమ మానవవనరులు దేశానికి అందుతాయి. టెక్నాలజీ- నాలెడ్జి ఉన్నా దేశంలో చాలా రంగాల్లో నాయకత్వ లేమి ఉంది. అంగన్‌వాడీల నుంచే పిల్లల ఆరోగ్యంతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నాం. పాఠశాలల్లో విద్య అంది ంచేందుకు తల్లికి వందనం కింద ప్రతిఒక్కరికీ రూ.15 వేల చొప్పున ఇస్తున్నాం. 2047 నాటికి మన తలసరి ఆదాయం రూ.55 లక్షలకు చేర్చాలన్నదే నా సంకల్పం. జనాభా లేకపోతే మనం చేసుకున్న అభివృద్ధి లక్ష్యాలను సాధించలేం. 2040కే స్వర్ణాంధ్ర సాధించే సత్తామనకుందని స్పష్టం చేశారు. అనంతరం పాపులేషన్ మేనేజ్‌మెంట్ ఫ్రేమ్ వర్క్ డాక్యుమెంటేషన్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్‌రావు, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా తదితరులు పాల్గొన్నారు.













# గొడ్డలి పార్టీతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

- దానికి రాజకీయ పార్టీ లక్షణాలు లేవు
- ఫేక్ ప్రచారమే ఆ పార్టీ అస్త్రం
- కడప స్టీల్ ప్లాంట్ పేరుతో అవినీతి
- లక్షల కోట్ల సంపద ఆవిరైంది
- ఐఏఎస్‌లు, వ్యాపారవేత్తలు నాశనమయ్యారు
- తెలంగాణలో ఆరుగురిని చంపిన హంతకుడికి, జగన్‌కు దగ్గరి పోలికలు
- ఏదో ఒకటి చేయించడం...
- బెంగళూరులో వెళ్లడం అలవాటైంది
- మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): వైసీపీకి రాజకీయ పార్టీకి ఉండాల్సి న లక్షణాలు ఏమాత్రం లేవని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఇటువంటి పార్టీతో రాష్ట్రానికి నష్టమే తప్ప ప్రయోజనం ఏమీ ఉండదని స్పష్టం చేశారు. వైసీపీ నేర ప్రవృత్తి, దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యత మీడియా ఉందని పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. వైసీపీకి రాజకీయ పార్టీ లక్షణాలు, ఆ పార్టీ అధినేతకు నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు లేవు.. అందుకే తాను ఆ పార్టీని గొడ్డలి పార్టీ అంటున్నా.. వైసీపీ చరిత్ర అంతా రక్త చరిత్రేనని పేర్కొన్నారు. వైసీపీ పోకడలు, వారి ప్రవృత్తిని చూసిన ఎవరికైనా ఇది అర్థమవుతుందని వివరించారు. జగన్‌రెడ్డి, ఆయన కుటుంబం వల్ల అనేకమంది ఐఏఎస్‌లు బల య్యారని, వ్యాపారవేత్తలను నాశనం చేశారని దుయ్యబట్టారు. ఇప్పటికీ పెట్టుబడులు పెట్టే వారిని బెదిరిస్తూ పరిశ్రమలు తరిమే స్తామని చెబుతున్నారని, పరిశ్రమలు వచ్చి ఉపాధి కల్పన జరిగితే కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని భయపడుతున్నారని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం పూర్తయింది. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి కావస్తున్నాయి.. అందుకే గొడ్డలి పార్టీలో టెన్షన్ మొదలైందని పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ అరాచకాలపై సమాజంలోనూ మార్పురావాలని కోరారు. సొంత ప్రయోజనాలు, భూములు కొట్టేసే కుట్రలో భాగంగా రైతుల భూములను 22ఏలో పెట్టి ఇబ్బందులు గురి చేశారని, వాటిని తమ ప్రభుత్వం పరిష్కరిస్తోందని తెలిపారు. 22ఏలో పెట్టిన కార ణంగా గత ప్రభుత్వంలో రైతులు కనీసం యూరియా తెచ్చుకు నేందుకు కూడా ఆస్కారం లేకుండా పోయిందని మండిపడ్డారు.

## స్టీల్ ప్లాంట్ పేరుతో గనులు దోచారు

సొసైల్ మీడియాలో తప్పుడు పోస్టులు, వ్యక్తిత హనన పోస్టుల కట్టడికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుపై ఇంకా వర్క్‌వుట్ చేస్తున్నామని వివరించారు. సోషల్ మీడియాను సమాజానికి పనికొచ్చే విధంగా కాకుండా వ్యక్తిత్వ హననాలకు ఉపయోగించడంతో పాటు, మహి ళలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఇలాగే వదిలేస్తే సమాజానికి చాలా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. దీని కారణంగా మహిళలు స్వేచ్ఛగా బయట తిరిగే పరిస్థితి ఉండదన్నారు. బ్రాహ్మణీ స్టీల్ లిమిటెడ్ నుంచి ప్రభుత్వం భూములు వెనక్కి తీసుకున్న అంశంపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఒక వ్యక్తి అవినీతి దాహానికి లక్షల కోట్ల సంపద ఆవిరైందని.. స్టీల్ ప్లాంట్ పేరుతో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డా రు. బ్రహ్మణీ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకుందని, అయితే ఓబులాపురం మైనింగ్ అంశం ఇంకా ముగియలేదని తెలిపారు.

## హిట్.. రన్.. ఎస్కేప్ గొడ్డలి పార్టీ నైజం

వైసీపీ అధినేత జగన్ నైజాన్ని ప్రస్తావించారు. హిట్, రన్ అండ్ ఎస్కేప్ గొడ్డలి పార్టీ నైజమని, ఇక్కడ ఏదో ఒకటి చేయించడం, వెళ్లి పక్క రాష్ట్రంలోని బెంగళూరులో ఉండటం అలవాటైందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని, పార్టీ నేతలను టార్గెట్ చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో ఒక సైకో మనస్తత్వంతో ఆరుగురు హత్యకు గురయ్యారు. పోక్సో కేసు పెట్టారని బాధితురాలు, వారి కుటుంబాన్ని, కోపరేట్ చేయ లేదని సొంత కుటుంబాన్ని హత్య చేశాడు. సొంత బాబాయిని చంపడం, కన్న తల్లి, సొంత చెల్లి వ్యవహారాల్లో జగన్ వైఖరి ఏమిటో అంతా చూశాం. గొడ్డలి పార్టీ అధినేతకు, తెలంగాణలోని హంతకుడి మనస్తత్వానికి దగ్గర పోలికలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# ధవళేశ్వరం.. మరింత పటిష్ఠం

- రేపు కొత్త గేట్లు అమర్చే పనులను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రూ.152.95 కోట్లతో 117 పాత ఫ్లడ్ గేట్ల స్థానంలో కొత్త గేట్లను బిగించనున్న ప్రభుత్వం
- 2014 టీడీపీ హయాంలో గేట్లకు మరమ్మతులు
- గత వైసీపీ పాలనలో బ్యారేజ్ రక్షణపై తీవ్ర నిర్లక్ష్యం
- నేడు సీడబ్ల్యూసీ సూచనతో గేట్ల మార్పునకు ముందడుగు
- పిచ్చుకలంకలో రైతులతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి
- తర్వాత పోలవరం ప్రాజెక్టు పరిశీలన.. అధికారులతో సమీక్ష




అమరావతి (చైతన్యరథం): ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు జీవనాడి ధవళేశ్వరం బ్యారేజీ మరో చారిత్రాత్మక ఘట్టానికి సిద్ధ మవుతోంది. గోదావరి నదిపై నిర్మితమై లక్షలాది ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తోన్న ధవళేశ్వరం బ్యారేజీకి ప్రభుత్వం కొత్తగేట్లు అమర్చనుంది. బ్యారేజీకు ఉన్న 117 గేట్లను మార్చాల్సి రావవడంతో వాటి స్థానాల్లో కొత్తవి ఏర్పాటు చేసేం దుకు గేట్లను అమర్చే పనులకు ఈ నెల 13న సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. ధవళేశ్వరం ఆనకట్ట కొత్త గేట్ల అమరిక కు ప్రభుత్వం రూ.152.95 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో పార్ట్-1కు రూ.130.42 కోట్లు, పార్ట్-2కు రూ.22.53 కోట్లు ఖర్చు చేయనుంది. 117 పాత ఫ్లడ్ గేట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయనుంది. 12 హెడ్ స్లూయిజ్ గేట్ల బాటమ్ టియర్ షట్టర్లకు మరమ్మతులు చేయనున్నారు. 175 క్రస్ట్ గేట్లకు కొత్త రబ్బరు సీల్స్, 734 రోలర్ బేరింగ్స్ కొత్తవి అమర్చనున్నారు. 197 గేట్లకు వైర్ రోప్స్ మార్పు, సౌండ్ బ్లాస్టింగ్, పెయింటింగ్, పార్ట్-2 కింద 102 మాస్టర్ కంట్రోలర్ ప్యానెల్స్, 175 గేట్లకు ఎలక్ట్రికల్ కేబుల్స్-వైరింగ్ చేయనున్నారు. ఈ పనులను BECOM ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టింది. ఈ మొత్తం పనులను BECOM ఇన్‌ఫ్రా సంస్థ రెండేళ్లలో పూర్తి చేసి ప్రభు త్వానికి అప్పగించనుంది.

## వైసీపీ ప్రభుత్వం..నిలువెత్తు నిర్లక్ష్యం

సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతుల విషయంలో గత ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టుల మరమ్మతులను పట్టించుకోకపోవడంతో ఆ ప్రాజెక్టుల రెండు గేట్లు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. అయినా ప్రాజెక్టుల నిర్వహణపై నాటి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిం చింది. ధవళేశ్వరం ఆనకట్ట విషయానికి వస్తే 2014లో రూ. 31.77 కోట్లతో 58 గేట్లకు మరమ్మతులను నాటి టీడీపీ ప్రభు త్వం చేయించింది. 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం బ్యారేజ్ రక్షణపై తీవ్ర నిర్లక్ష్యం చూపింది. కనీస మరమ్మతులు, నిర్వహణ పనులు చేపట్టలేదు. దీంతో 2024లో ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టు రిపేర్లకు గత ఏడాది జూన్ 30న పరిపాలనా ఆమోదం ఇచ్చింది. బ్యారేజీ గేట్లను అమర్చి 50 ఏళ్లు దాటడంతో ఆపరే టింగ్ మెకానిజం సర్వీస్ లైఫ్ ముగిసింది. బ్యారేజ్‌ను రెండుసార్లు సందర్శించిన సీడబ్ల్యూసీ మరమ్మతులకు సిఫార్సు చేయడంతో ప్రభుత్వ కొత్త గేట్లను అమర్చేందుకు నిర్ణయం తీసుకుంది.



## ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన వివరాలు


ఉదయం 10.25 గంటలకు ఉండవల్లి నుంచి బయలుదేరి 11 గంటలకు వేమగిరి గ్రామానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్దకు చేరుకుంటారు. 11.25 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ నూతన గేట్ల ఏర్పాటు పనులను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడి నుంచి ఆత్రేయపురం మండలం పిచ్చుకులంక గ్రామానికి 11.45 గంటలకు చేరుకుని రైతులతో సమావేశమవుతారు. సుమారు గంట పాటు రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరనున్నారు. మధ్యాహ్నం 1.20 గంటలకు పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారు. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 2 పనులు, పవర్ హౌస్ నిర్మాణాన్ని పరిశీలిస్తారు. అనంతరం అధి కారులతో సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 5.20 గంటలకు పోలవరం ప్రాజెక్టు సందర్శన ముగించుకుని అమరావతికి చేరుకుంటారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన సీఎం చంద్రబాబు

మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పలువురికి సీఎం సహాయనిధి నుంచి సాయం అందజేశారు. అనంతరం పార్టీ నేతలతో భేటీ అయ్యారు.

# భారతీయ సంగీతానికి తీరనిలోటు

## గాయని జానకి మృతిపై సీఎం చంద్రబాబు, లోకేష్ సంతాపం

అమరావతి(చైతన్యరథం): ప్రముఖ గాయని జానకి మైసూరులోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సంగీత ప్రపంచానికి ఆమె అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. 'దక్షిణ భారతదేశపు స్వర కోకిల, ప్రముఖ నేపథ్య గాయని జానకమ్మ మరణంపై తీవ్రంగా విచారిస్తున్నా. తెలుగు గడ్డపై పుట్టిన ఆమె, ఆరు దశా బ్దాలకు పైగా సాటిలేని సంగీత వారసత్వాన్ని నిర్మించి తన కాలాతీత స్వరంతో తరతరాలను స్పృశించారు. భారతీయ సంగీ తానికి ఆమె చేసిన అపారమైన సేవ ఎప్పటికీ చిరస్మరణీయం. ఆమె కుటుంబసభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి నా సంతాపం తెలియజేస్తున్నా' అని పేర్కొన్నారు.

**సంగీత ప్రియుల మనసు గెలిచారు: లోకేష్**

ప్రముఖ గాయని ఎస్.జానకి మృతిపై మంత్రి లోకేష్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. దక్షిణ భారత గానకోకిలగా ప్రసిద్ధి పొందిన ఆమె 48 వేలకు పైగా పాటలు పాడి సంగీత ప్రియుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు.

తన మధురమైన గాత్రంతో దశాబ్దాల పాటు కోట్లాదిమంది ప్రేక్షకులను అలరిం చారు. భారతీయ సినీ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన జానకి గారు తెలుగునేలపై జన్మించడం మనందరికీ గర్వకారణం. ఆమె మరణం సినీ రంగానికి తీరనిలోటు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# వియత్నాం బోటు ప్రమాదంలో
# ముగ్గురు ఏపీ వాసుల దుర్మరణం

- తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- మృతదేహాలను తీసుకొచ్చేందుకు చర్యలు
- బాధితులకు సాయం అందించాలని ఆదేశం
- ఘటనపై స్పందించిన మంత్రి లోకేష్
- హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేసిన ఎంబసీ



అమరావతి (చైతన్యరథం): వియత్నాంలో పర్యాటక బోటు బోల్తా బోల్తాపడిన ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు పర్యాటకులు మృతిచెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి మొత్తం 33 మంది వియత్నాం పర్యటనకు వెళ్లగా వారిలో 19 మంది ప్రమాదానికి గురైన బోటులో ఉన్నారు. ఈ ప్రమాదంలో కడప జిల్లాకు చెందిన ముడియం శ్రీధర్, కృష్ణా జిల్లాకు చెందిన గెల్లి జయలక్ష్మి, సత్యసాయి జిల్లాకు చెందిన నల్లపేట ఆదిశేషయ్య రవితేజ మృతి చెందారు. కృష్ణా జిల్లాకు చెందిన గెల్లి కిశోర్ తీవ్ర అస్వస్థతతో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారందరూ సురక్షితంగా ఉన్నారు. విహారయాత్రకు వెళ్లిన రాష్ట్రానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని సీఎం చంద్ర బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యసేవలు అందేలా చూడాలని, ప్రాణాలతో బయటపడిన వారిని సురక్షితంగా రాష్ట్రా నికి తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబసభ్యులకు ప్రభు త్వం తరపున అన్నివిధాలా అండగా ఉండాలని, వారికి అవస రమైన సహాయ సహకారాలు వెంటనే అందించాలని ఆదేశిం చారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు..వియత్నాం ప్రభుత్వ అధికారులు, అక్కడి భారత రాయబార కార్యాలయంతో నిరంత రం సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మృతదేహాలను స్వదేశానికి త్వరితగతిన తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.







**అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లు**

ఈ ఘటనపై భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. వియ త్నాంలోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తోంది. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయమందించేందుకు అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లను కూడా అందుబాటులోకి తీసు కొచ్చింది. అత్యవసర సహాయం కోసం +84362817930, +84 915523714, +84334520414, +8491308 9165 ఈ నెంబర్లను సంప్రదించాలని భారత ఎంబసీ సూచిం చింది. ఈ పర్యటనను ప్రముఖ సెల్‌ఫోన్ కంపెనీ తన వ్యాపార భాగస్వాముల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విహారయాత్రలో భాగంగా నిర్వహించినట్లు తెలుస్తోంది. 3 బోట్లలో విహార యాత్ర కు 250 మంది డిస్ట్రిబ్యూటర్లు వెళ్లినట్లు తెలుస్తోంది. వీరిలో 40 మంది తెలంగాణ మొబైల్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు.

**ఏపీ భవన్ అధికారులో మాట్లాడిన లోకేష్**

వియత్నాంలో జరిగిన బోటు ప్రమాదంలో ఏపీ వాసుల మృతిపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఆ దేశ భారత ఎంబసీ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు తక్షణ సాయం అందేలా చూడాలని కోరారు. ప్రమాదంలో చిక్కు కున్న తెలుగువారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అంది స్తామని తెలిపారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులతోనూ మాట్లా డారు. కేంద్రం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు.



చైతన్యరథం

# మళ్లీ కలుద్దాం

- దక్షిణకొరియాలో విజయవంతమైన లోకేష్ పర్యటన
- సంబంధాల బలోపేతంలో నూతన అధ్యాయం
- వారంలో 50కి పైగా కంపెనీలతో పెట్టుబడి చర్చలు
- యువనేత స్పీడ్‌కు ఆశ్చర్యపోయిన కొరియన్ ప్రతినిధులు
- పల్లి..పల్లి మంత్రి అంటూ ప్రశంసల వర్షం
- కొరియన్ స్ఫూర్తితో ముందుకు: లోకేష్ స్పందన



సియోల్ (దక్షిణకొరియా): భారత్–కొరియా సంబంధాల బలోపేతమే లక్ష్యంగా రిపబ్లిక్ ఆఫ్ కొరియా (దక్షిణకొరియా) ఆహ్వానం మేరకు మంత్రి నారా లోకేష్ చేపట్టిన సౌత్ కొరియా పర్యటన విజయవంతమైంది. మంత్రి లోకేష్ బృందానికి దక్షిణ కొరియా ప్రభుత్వంతో పాటు అక్కడి పారిశ్రామిక వేత్తల నుంచి సముచిత గౌరవం లభించింది. ఎల్జీ లాంటి గ్లోబల్ కంపెనీలు ప్రత్యేకంగా తమ హెడ్ క్వార్టర్స్‌కు ఆహ్వానించి ఉన్నతస్థాయి బృందంతో గౌరవార్థం విందు ఇవ్వడం మంత్రి లోకేష్‌కు దక్కిన అరుదైన గౌరవం. ఈనెల 5 నుంచి 11 వరకు నిర్వహించిన అధికారిక పర్యటనలో 50కి పైగా కార్పోరేట్ సంస్థల నాయక త్వాన్ని కలిసి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా లోకేష్ కోరారు. తొలిరోజు సియోల్‌లో తెలుగు ప్రజలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంతో ప్రారంభమైన పర్యటన.. శుక్రవారం సీఐఐ ఆధ్వర్యాన పెట్టుబడిదారులతో నిర్వహించిన రోడ్‌షోతో ముగి సింది. రాష్ట్రంతో ద్వైపాక్షిక, రాజకీయ, వాణిజ్య సహకారాన్ని బలోపేతం ప్రాధాన్యతను గుర్తిస్తూ, దక్షిణ కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ మంత్రి లోకేష్‌ను అధికారికంగా ఈ పర్యటనకు ఆహ్వానించింది. లోకేష్ జరిగిన చర్చల్లో ఎల్జీ, హ్యుందయ్, శాంసంగ్, బీఎస్‌కే ఫైనాన్షియల్ వంటి దిగ్గజ కొరియన్ కార్పో రేట్ సంస్థలు, తమ ఉన్నత నాయక త్వంతో సంప్రదించి ఆంధ్ర ప్రదేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న స్పష్టమైన పారిశ్రా మిక విధానాలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, అందజేస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి లోకేష్ ఇచ్చిన ప్రజెంటేషన్ తో వివిధ సంస్థల ప్రతినిధి బృందాలు ఫిదా అయ్యాయి. పర్యటన తొలిరోజున సియోల్‌లో భారత రాయబారి గౌరంగ లాల్ దాస్‌తో నిర్వహించిన మర్యాదపూర్వక భేటీలో కొరియా ప్రాధాన్యతారంగ పరిశ్రమలను ఏపీకి తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ విజన్‌ను ఆవిష్కరించారు.

### అపెక్స్-కొరియా సహాయ విభాగం ప్రారంభం

దక్షిణకొరియా ప్రముఖ వాణిజ్య కేంద్రమైన బుసాన్‌లో ఏపీఈ డీబీ ఆధ్వర్యాన అపెక్స్–కొరియా పేరిట పెట్టుబడిదారుల సహా యక, అనుసంధాన విభాగంను ప్రారంభించడం ఆంధ్రప్రదేశ్ ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలకు నిదర్శనం. శ్రీసిటీ పరిసరాల్లో ఇప్పటికే కొలువై ఉన్న 40కి పైగా కొరియన్ కంపెనీలతో పాటు కొత్తగా వచ్చేందుకు ఆసక్తి చూపే సంస్థలకు భరోసా ఇచ్చిన ట్లయింది. ఆంధ్రప్రదేశ్‌లో కేవలం రెండేళ్ల వ్యవధిలో 'కియా' సాధించిన విజయాన్ని ఉదహరిస్తూ ఏపీ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు, త్రీ ఎస్ మోడల్ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్), వేగవంతమైన అను మతులపై మంత్రి లోకేష్ వివరించిన తీరుపై కొరియా మీడియా, దిగ్గజ కంపెనీలు సానుకూలంగా స్పందించాయి. లోకేష్ బృందం పర్యటనపై కోట్రా దక్షిణాసియా విభాగాధిపతి క్యుంగ్‌హూన్ కిమ్ ప్రశం సల వర్షం కురిపిస్తూ హ్యాట్సాఫ్ అంటూ అభినందనలు తెలపడం పర్యటన విజయ వంతానికి నిదర్శనం. చివరగా మంత్రి లోకేష్ వేగం చూసి పల్లి..పల్లి మంత్రి అని కొరియన్ ప్రతినిధులు కొత్త పేరు పెట్టారు. ఆ పదాలకు కొరియన్ భాషలో త్వరగా త్వర గా..వేగంగా అని అర్థం. వారంరోజుల అధికారిక పర్యటనను పెట్టుబడుల యాత్రగా మార్చిన లోకేష్ లౌక్యం రాష్ట్రాభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధి, కమిట్‌మెంట్‌కు నిదర్శనం.

### లోకేష్ ధన్యవాదాలు

దక్షిణకొరియా పర్యటన విజయ వంతంపై మంత్రి లోకేష్ స్పందించారు. సియోల్‌లో సంభాషణలు, భాగస్వామ్యాలు, భవిష్యత్తు కోసం ఒక ఉమ్మడి దార్శనికతతో నిండిన వారంరోజుల పర్యటన విజయవంతమైంది. కొరియన్ స్ఫూర్తికి తగ్గట్టుగా మేము ప్రతీ దాన్ని 'పల్లి పల్లి'గా అంటే వేగంగా, లక్ష్యంతో ముందుకు సాగాం. ప్రతి సమావేశాన్ని సార్థకం చేసినందుకు కొరియా గణతంత్ర విదేశాంగ మంత్రిత్వ శాఖకు, సియోల్ లోని భారత రాయబార కార్యాలయానికి, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి బోర్డులోని మా అద్భుతమైన బృందానికి హృదయపూర్వక ధన్య వాదాలు. మళ్లీ కలుద్దాం, సియోల్ కంసమ్నిదా అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.







## షాబాద్‌లో ఆరుగురి హత్య

- బాలిక కుటుంబాన్ని చంపి..భార్య, పిల్లలను సైతం
- పోక్సో కేసు పెట్టారని బెయిల్‌పై వచ్చి ఘాతుకం
- నిందితుడు రాజ్‌కుమార్‌పై రూ.2 లక్షల రివార్డ్
- నిర్లక్ష్యం వహించిన ఎస్సైపై సస్పెన్షన్ వేటు

హైదరాబాద్(చైతన్యరథం): రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ పోలీసుస్టేషన్ పరిధిలో ఆరుగురు దారుణ హత్యకు గురైన ఘట నపై పోలీసులు కీలక ప్రకటన చేశారు. నిందితుడు రాజ్‌కు మార్‌పై రూ.2 లక్షల రివార్డు ప్రకటించారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి ఈ మొత్తాన్ని అందజేస్తామన్నారు. ఈ ఘటనలో షాబాద్ ఎస్సై రమేష్‌ను సస్పెండ్ చేసినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వెల్లడించారు. ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామ న్నారు. మరోవైపు పరారీలో ఉన్న నిందితుడి కోసం 10 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, టోల్‌ప్లాజా వివరాల ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్‌కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు కుమారులతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి లక్ష్మి, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో నరికి చంపిన విషయం తెలిసిందే. మొదట షాబాద్ పీఆర్ ఆర్ స్టేడియం సమీపంలో ఉన్న మైనరు బాలిక (17) ఇంట్లోకి ప్రవేశించి.. ఆమెను బలవం తంగా లాక్కెళ్లే క్రమంలో బాలిక తల్లి, నాయనమ్మ అడ్డుపడ్డారు. నిందితుడు వారిద్దరినీ కత్తితో పొడిచి చంపాడు. అనంతరం బాలికను దైవాల గూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీ పంలోకి తీసుకెళ్లి పీక కోసి హత్య చేశాడు. అనంతరం దైవాల గూడలోని తన ఇంటికొచ్చి భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు.



# గాజువాక సమగ్రాభివృద్ధికి కంకణం

- మంత్రి నారాయణతో కలిసి పల్లా సుదీర్ఘ సమీక్ష
- అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశాలు




విశాఖపట్నం (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి దార్శనికతకు అనుగుణంగా గాజువాక నియోజకవర్గాన్ని ఆధునిక మౌలిక వసతులతో కూడిన ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పి. నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమక్షంలో జీవీఎంసీ పరిధిలో సుమారు రూ.2 కోట్ల విలువైన మూడు అత్యాధునిక జేసీబీ వాహనాలను ప్రజల సేవల కోసం గాజువాక నియోజకవర్గానికి అంకితం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ, అత్యవసర సేవలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడంలో ఈ వాహనాలు కీలక పాత్ర పోషించనున్నాయి.

ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాక నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, కొత్తగా చేపట్టనున్న ప్రాజెక్టులపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే కొనసాగుతున్న పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షిస్తూ, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్దిష్ట గడువులో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్,డీసీసీబీ చైర్మన్ కోనా తాతారావు, మాజీ కార్పొరేటర్లు, ఎన్డీఏ కూటమి నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అత్యాధునిక జీటీఎస్

గాజువాక ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సుమారు రూ.9 కోట్ల వ్యయంతో అత్యాధునిక గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరిచేలా ఈ ప్రాజెక్టును రూపొందించాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.

### పార్కులు, స్టేడియాలకు సరికొత్త హంగులు

గాజువాక ప్రజలకు నాణ్యమైన వినోద, క్రీడా వసతులు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నియోజకవర్గంలోని ఎనిమిది ప్రధాన పార్కులను ఆధునికీకరించాలని నిర్ణయించారు. ప్రతి పార్కులో ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు, ఆధునిక లైటింగ్, డ్రైనేజీ వ్యవస్థ, చిన్నారుల ఆటస్థలాలు ఏర్పాటు చేయనున్నారు. హరిజన జగ్గయ్యపాలెం, శీలానగర్ పార్కులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. అలాగే కూర్మన్నపాలెం ఇండోర్ స్టేడియం, ప్లే గ్రౌండ్‌లను మరింత ఆధునికీకరించి యువతకు మెరుగైన క్రీడా వసతులు కల్పించాలని నిర్ణయించారు.

### ప్రధాన రహదారుల విస్తరణతో ట్రాఫిక్ సమస్యలకు చెక్

గాజువాకలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. కాకతీయ ఐటీఐ జంక్షన్ నుంచి శైవాణి స్కూల్ వరకు, జగ్గు జంక్షన్ నుంచి వై జంక్షన్ వరకు, పాత గాజువాక జంక్షన్ నుంచి శ్రీనగర్ ఏపీఐఐసీ జంక్షన్ వరకు, గంగవరం ప్రధాన రహదారి, వడ్లపూడి రహదారి, కూర్మన్నపాలెం–దువ్వాడ రైల్వేస్టేషన్ రహదారి,వంటిల్లు జంక్షన్ నుంచి జగ్ జంక్షన్ వరకు రహదారుల విస్తరణతో పాటు అవసరమైన చోట్ల ఆధునిక డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. టీడీఆర్ సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పరిష్కరించి వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

### చిరు వ్యాపారులకు ఊరట... స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్

కూర్మన్నపాలెం–దువ్వాడ ఫ్లైఓవర్ కింద సుమారు రూ.4 కోట్ల వ్యయంతో 70 అత్యాధునిక దుకాణాలతో కూడిన స్మార్ట్‌స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఆధునిక వాక్‌వేలు, ప్రజలకు అనుకూలమైన మౌలిక వసతులతో ఈ మార్కెట్‌ను అభివృద్ధి చేసి చిరు వ్యాపారులకు శాశ్వతజీవనోపాధి కల్పించాలని మంత్రి సూచించారు. వంటిల్లు జంక్షన్, వడ్లపూడి జంక్షన్, మాతృశ్రీ జంక్షన్‌లను ట్రాఫిక్‌కు అనుకూలంగా విస్తరించి, ఫ్రీ లెఫ్ట్‌లు, సెంట్రల్ ఐలాండ్లు,శిల్పాలు, ఫౌంటెన్లు, ల్యాండ్‌స్కేపింగ్‌తో ఆధునిక జంక్షన్లుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. గాజువాకపరిధిలోని 21శ్మశానవాటి కలను తాగునీరు, మరుగుదొడ్లు, సీసీ రహదారులు, వెయిటింగ్ హాళ్లు, విద్యుత్ సదుపాయాలతో ఆధునికీ కరించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. ప్రజలకు గౌరవప్రదమైన అంత్యక్రియల వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. యువత మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా క్రీడల వైపు మళ్లేలా జీవీఎంసీ పరిధిలో ఖాళీ స్థలాలను గుర్తించి ఏడు ప్రాంతాల్లో ఆధునిక బాక్స్ క్రికెట్ మైదానాలు ఏర్పాటుచేయాలని సమావేశంలో నిర్ణయించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని పల్లా తెలిపారు.

గాజువాక అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని మంత్రి నారాయణ క్షుణ్ణంగా సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయడంతోపాటు ప్రజలకు ఉపయోగపడే ప్రతి ప్రాజెక్టును నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి దార్శనికతకు అనుగుణంగా గాజువాకను ఆధునిక రహదారులు, పరిశుభ్రమైన వాతావరణం, అత్యాధునిక క్రీడా వసతులు, స్మార్ట్ పట్టణ మౌలిక సదుపాయాలతో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఆరోగ్యాంధ్ర కూటమి లక్ష్యం: మంత్రి డోలా




ప్రకాశం/ ఒంగోలు (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ప్రసూతి మరియు స్త్రీ వైద్య శాస్త్ర సొసైటీ ఆధ్వర్యంలో "ఉమెన్స్ హెల్త్ నేషన్స్ ప్రైడ్" అనే నినాదంతో ఒంగోలులో 3 రోజుల రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. సదస్సులో కీనోట్ ఉపన్యాసాలు, సైంటిఫిక్ పేపర్ ప్రజెంటేషన్లు,ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు నిర్వహించారు. రెండవ రోజు శనివారం సదస్సుకు ముఖ్య అతిథులుగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బిఎన్ విజయ్‌కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ... "స్త్రీల ఆరోగ్యంపై దృష్టి సారించే కీలకమైన రంగాలు గైనకాలజీ, ప్రసూతి శాస్త్రం మరియు పునరుత్పత్తి ఆరోగ్యం. ఈ సదస్సు స్త్రీల పునరుత్పత్తి ఆరోగ్యం, గర్భధారణ ఫలితాలు మరియు మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్న అద్భుతమైన పరిశోధనలు, అభివృద్ధి చెందుతున్న పద్ధతులు మరియు వినూత్న పరిష్కారాలను అన్వేషిస్తుంది" అన్నారు.

శాస్త్రీయ పురోగతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం ద్వారా సంరక్షణను మెరుగుపరచడంపై దృష్టి సారించడం అభినందనీయమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని తెలిపారు.

గర్భిణీ, బాలింత మహిళలకు అంగన్వాడి కేంద్రాలతో పౌష్టిక అందించడంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## వియాత్నాం ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర విచారం

- ప్రమాదంలో మచిలీపట్నంవాసి మరణం అత్యంత బాధాకరం
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ

మచిలీపట్నం (చైతన్యరథం): వియాత్నాంలో జరిగిన పడవ ప్రమాదంలో 15మంది భారతీయులు మరణించిన వార్తపట్ల మంత్రి కొల్లు రవీంద్ర విచారం వ్యక్తం చేశారు. మచిలీపట్నానికి చెందిన వ్యాపారవేత్త గెల్లి కిషోర్ భార్య జయశ్రీ మరణించడం అత్యంత బాధాకరమని, ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారు. కుటుంబ పరిస్థితిపై ఆరా తీశారు. బాధిత కుటుంబ సభ్యులు వియత్నాం వెళ్లేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం తరఫున చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసు కుంటోందని, క్లిష్ట సమయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఇండియన్ ఎంబసీ అధికారులతో మాట్లాడి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## వియత్నాం ప్రమాదం విషాదకరం: పవన్



అమరావతి(చైతన్యరథం): వియత్నాంలో చోటుచేసుకున్న టూరిస్ట్ బోటు ప్రమాదంలో 15మంది భారతీయులు మృతి అత్యంత విషాదకరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పర్యాటకుల బోటు మునిగి రాష్ట్రానికి చెందిన పలు వురు ప్రాణాలు కోల్పోవడంపట్ల విచారం వ్యక్తం చేశారు. ముంబయిలో భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్‌కళ్యాణ్ స్పృహలోకి వచ్చిన అనంతరం కార్యాలయ అధికారులు బోటు ప్రమాదం వివరాలు తెలియజేశారు. రాష్ట్రం నుంచి మొత్తం 32మంది వియత్నాం పర్యటనకు వెళ్లగా, వారిలో 19మంది ప్రమాదానికి గురైన బోటులో ఉన్నారని అధికారులు వివరించారు. ప్రమాదంలో ముగ్గురు ఆంధ్రప్రదేశ్ వాసులున్నారని తెలిపారు. విహారం కోసం వియత్నాం వెళ్లిన వారిలో 15మంది భారతీయులు, అందులో రాష్ట్రానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం డిప్యూటీ సీఎంను తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధితులకు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని దిశానిర్దేశం చేశారు.

### బోటు ప్రమాదం దురదృష్టకరం: కొలుసు

వియత్నాంలోని ప్రసిద్ధ దీవివద్ద జరిగిన బోటు ప్రమాదంలో 15మంది భారతీయులు మరణించడం వారిలో ముగ్గురు తెలుగువారు ఉండడం దురదృష్టకరం. ఈ ప్రమాదంలో మృతి చెందిన తెలుగువారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులను ఇప్పటికే అప్రమత్తం చేసింది. వియత్నాం దేశానికి వెళ్లిన తెలుగు వారిని క్షేమంగా ఇంటికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. బాధిత కుటుంబాలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని సమాచార మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# కడపలో కరోనాకు అడ్డుకట్ట వేయండి

- కలెక్టర్, డీఎంహెచ్‌వోను ఆదేశించిన జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత
- కేసులు నమోదైన ప్రాంతాల్లో నిబంధనల అమలుకు ఆదేశం
- వియత్నాంలో కడపవాసుల దుర్మరణంపై మంత్రి సవిత దిగ్భ్రాంతి
- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ
- విదేశాంగ అధికారులతో మాట్లాడుతున్నామని వెల్లడి



అమరావతి (చైతన్య రథం): కడప జిల్లాలో కరోనా మహమ్మారి వ్యాప్తి చెందకుండా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆదేశించారు. అదే సమయంలో కరోనా నివారణ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కొవిడ్-19 నిబంధనలు అమలు చేయాలని కలెక్టర్ సీహెచ్ శ్రీధర్, డీఎంహెచ్‌వో రవిబాబును ఫోన్‌లో ఆదేశించారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కడపలో ఎనిమిది కరోనా కేసులు నమోదు కావడమే కాకుండా ఇద్దరు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో కొవిడ్-19 నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. స్థానికుల్లో కరోనా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలు, ఆసుపత్రుల వద్ద మాస్కులు వాడకంతప్పనిసరి చేయాలన్నారు. జ్వరం, దగ్గు, ఇతర కోవిడ్ లక్షణాలున్న వారిని గుర్తించి ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. కలెక్టర్ శ్రీధర్, డీఎంహెచ్‌వో రవిబాబు మాట్లాడుతూ, ఎనిమిది కరోనా కేసులు వినా కొత్తగా కేసులు నమోదు కాలేదన్నారు.

ప్రస్తుతం కరోనా వెరియంట్ వ్యాప్తిపై శాంపిళ్లను పూణే ల్యాబ్‌కు పంపామన్నారు. ప్రస్తుతం నమోదైన కరోనా వేగ వంతంగా వ్యాప్తి చెందుతుందా... నెమ్మదిగా సోకుతుందా..? అనేది ల్యాబ్ నుంచి వచ్చే రిపోర్టులో వెల్లడవుతుందన్నారు. ఇప్పటికే కరోనా కేసులు నమోదైన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టామని, బ్లీచింగ్ వెదజల్లామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కరోనా నమోదైన కుటుంబాల్లో సభ్యులకుకూడా తక్షణమే పరీక్షలు నిర్వహించి, పాజిటివ్ నమోదయితే వారిని కూడా ఐసోలేషన్ వార్డుకు తరలించాలన్నారు. నెగిటివ్ వస్తే... కొద్ది రోజులపాటు వారి ఇళ్లల్లోనే ఐసోలేషన్‌లో ఉంచాలని తెలిపారు. మరో మరణం సంభవించకుండా, ప్రస్తుతం ఐసోలేషన్ వార్డులో ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైనమేరకు కోవిడ్ -19 టీకాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శ్రీధర్‌ను,డీఎంహెచ్‌వో రవిబాబుకు మంత్రి సవిత ఫోన్‌లో స్పష్టంచేశారు.

### వియత్నాం బాధిత కటుంబానికి అండగా ఉంటాం

వియత్నాం సందర్శనకు వెళ్లిన కడపవాసి, ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆ దేశంలో జరిగిన బోటు ప్రమాదంలో ముడియం శ్రీధర్ సహా 15 మంది మృత్యువాతపడడం బాధాకరమన్నారు. సంతోషంగా ముగియాల్సిన విదేశీ టూర్ విషాదంగా ముగియడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సాను భూతిని వ్యక్తంచేశారు. శ్రీధర్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే విదేశాంగ అధికారులతో, ఢిల్లీ ఏపీ భవన్ అధికారులతో మంత్రి నారా లోకేశ్ మాట్లాడారని తెలిపారు. ఏపీకి చెందిన టూరిస్టులతో పాటు శ్రీధర్ మృతదేహాన్ని కూడా స్వస్థలానికి రప్పిస్తామన్నారు. ఎప్పటికప్పుడు వియత్నాం, ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులతో మాట్లాడుతున్నామని మంత్రి సవిత తెలిపారు.

# సోషల్ మీడియా విద్వేషాలపై కఠిన చట్టం



- గొడ్డలి పార్టీ కుట్రలపై మంత్రి రవీంద్ర ఫైర్
- రాష్ట్రాభివృద్ధే కూటమి లక్ష్యమని వెల్లడి
- మచిలీపట్నంలో గ్రీవెన్స్: 464లో 357 అర్జీలు పరిష్కారం

మచిలీపట్నం (చైతన్య రథం): సోషల్ మీడియాను అడ్డగోలుగా వాడుతూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా త్వరలోనే చట్టాన్ని తీసుకొస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజలకు జవాబుదారీగా నిలవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులంతా వారంలో ఒక రోజు ప్రజల నుండి వినతులు స్వీకరించడం లక్ష్యంగా పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు 30 అర్జీలు స్వీకరించామని, ఇప్పటి వరకు 464 అర్జీలు రాగా 357 అర్జీలు పరిష్కరించామని, కొన్ని అర్జీలను ఆయా శాఖలకు పంపించామని పేర్కొన్నారు.

వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ మొత్తాన్ని అస్తవ్యస్తం చేశారని, ఫలితంగా నేడు వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. గతంలో ప్రజల ఆస్తులకు చెందిన పాస్ పుస్తకాలు, భూమి సరిహద్దు రాళ్లపై జగన్ రెడ్డి ఫోటోలు వేసుకున్నారని, జగన్‌రెడ్డి ఫోటో వేసుకోవడానికి సుమారు రూ. 700కోట్ల ప్రజాధనాన్ని దోచిపెట్టారని ఆరోపించారు. కానీ నేడు రెవెన్యూ సమస్యలన్నింటినీ పరిష్కరించి ప్రజలకు వారి ఫోటో, ట్యాంపర్ చేయడానికి వీల్లేని క్యూఆర్ కోడ్, ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం వల్ల రాష్ట్రానికి వేల కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయని, వందలాది పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని,లక్షలాది ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, నిరంతరం కష్టపడే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, నారా లోకేష్ చిత్తశుద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, ఈ అభివృద్ధిని ఓర్వలేక గొడ్డలి పార్టీ నాయకులు రాష్ట్రంపై రోజుకో రకంగా విషం చిమ్ముతున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ కులం, మతం, ప్రాంతాల మధ్య వైషమ్యాలు పెంచుతున్నారని, ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గొడ్డలి పార్టీ వైఖరిని గుర్తించి ప్రజలు 151 సీట్ల నుండి 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదని, ఓట్లేసి గెలిపించిన వ్యక్తులు అసెంబ్లీకి కూడా రాకుండా ప్రజాతీర్పును అవహేళన చేస్తున్నారని అన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా ఉన్న జగన్ రెడ్డి రాష్ట్రంలో అలజడులు సృష్టించాలనే ఆలోచన తప్ప అభివృద్ధి గురించి ఆలోచించడం లేదని విమర్శించారు.

గతంలో అమలాపురంలో రెండు కులాల మధ్య చిచ్చు పెట్టి లబ్ది పొందేందుకు కొన్ని ఇళ్లను తగలబెట్టేశారని, ఇప్పుడు కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, పేటీఎం కూలీలతో ప్రభుత్వ పెద్దల కుటుంబ సభ్యులపై తప్పుడు వ్యాఖ్యలు చేయిస్తున్నారని, మతం పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి బయటకు రామరాజ్యం అంటూ, వెనుక నుండి రాముడి గురించి తప్పుడు కూతలు కూసిన వారిని వెనకేసుకొస్తున్నారని, ఈ ద్వంద్వ వైఖరి పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే వ్యక్తులకు ఈ ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత లేదని, జగన్ రెడ్డి లాంటి దుర్మార్గులు ఈ సమాజానికి అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు కూతలు కూసే ఎవరికైనా తగిన గుణపాఠం చెబుతామని, మన రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను కుట్రలు చేయడానికి వాడుకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్‌కు శస్త్ర చికిత్స

- రెండు భుజాలకీ రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్...
- తొలుత కుడి భుజానికి మూడున్నర గంటలపాటు శస్త్ర చికిత్స



అమరావతి (చైతన్య రథం): డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు శనివారం ఉదయం ముంబయిలో శస్త్ర చికిత్స జరిగింది. రెండు భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్ తీవ్రంగా ఉండటంతో.. ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు శస్త్ర చికిత్స అవసరమని వైద్య నిపుణులు సూచించారు. అప్పటికే పవన్ నిర్వహించాల్సిన అధికారిక కార్యక్రమాలు నిర్ణయమైనందున వాటిని ముగించుకొన్న తరువాత శస్త్ర చికిత్స చేయించు కొంటానని పవన్ వైద్యులకు తెలియచేశారు. ఈనేపథ్యంలో కుడి భుజానికి సంబంధించిన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీకి శనివారం ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్‌కు మూడున్నర గంటల సమయం పట్టినట్టు వైద్యులు తెలిపారు. మరో భుజానికి రెండు నెలల వ్యవధిలో శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుంది.

### పదేళ్ళనుంచి నొప్పి భరిస్తూ...

పవన్‌కు 2016లో భుజానికి గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు తగిన విశ్రాంతి అవసరమని సూచించినా సమావేశాలలో పాల్గొన్నారు. 2018లో చేపట్టిన పోరాట యాత్ర సందర్భంలో జనసేన పార్టీ శ్రేణులు తమ అభిమాన నాయకుడికి దగ్గరగా వెళ్లి చేతులుకలపాలనే ఉద్దేశంతో చేతులు పట్టి లాగేవారు.తరవాత గాయాన్ని అశ్రద్ధ చేయడంతో.. 2019 ఎన్నికల అనంతరం మదనపల్లెలో టమోటా రైతుల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్ళిన సందర్భంలో తీవ్రమైన నొప్పికి గురయ్యారు. ఏప్రిల్‌లో పవన్ కళ్యాణ్ ముక్కుకి శస్త్ర చికిత్స చేసే సందర్భంలో పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంలో భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్, మజిల్ టేర్స్ తీవ్రస్థాయిలో ఉన్నట్టు గుర్తించారు. వీలైనంత త్వరగా ఆపరేషన్ చేయించుకోవడం మంచిదని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే కొద్దివారాల కిందట ముంబయిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో భాగంగా శనివారం కుడి భుజానికి ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతోంది.

# ఘనంగా ఎస్ఎస్‌జీ వార్షిక క్రీడా పోటీలు

**ముఖ్య అతిథిగా హాజరైన ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రలడ్డా**



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ విభాగంలోని స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ వార్షిక క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. మంగళగిరిలోని ఎస్ఎస్‌జీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్ చంద్ర లడ్డా, ఐజీ పీహెచ్ డీ రామకృష్ణ తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ డైరెక్టర్ ఏ జగదీష్, ఎస్పీ చెన్నుపాటి భద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక పోటీల్లో 25 క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఇంటెలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్డా టగ్ ఆఫ్ వార్ పోటీలను ప్రారంభించారు. క్రీడల పోటీల్లో ఆరు విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచిన ఎస్ కమలేంద్రరావు ఈ ఏడాది వార్షిక క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. క్రీడలు శారీరక ధృడత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని ఇంటెలిజెన్స్ చీఫ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో అందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రీడాపోటీలను నిర్వహించేందుకు సహకరించిన ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం అధికారులు, శాప్ చైర్మన్ రవినాయుడు, ఇతర అధికారులకు స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ధన్యవాదాలు తెలియచేసింది.

# పక్కాగా.. పుష్కరాలు!

- గోదావరి తీరాన ఆధ్యాత్మిక వైభవానికి కూటమి కార్యాచరణ
- సీఎం, డిప్యూటీ సీఎం దిశానిర్దేశంతో ముందస్తు ఏర్పాట్లు
- ఆరు జిల్లాల్లో భక్తులకు అత్యున్నత సౌకర్యాలు
- భద్రత, పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- పనులను పరిశీలించిన మంత్రులు నారాయణ, దుర్గేష్



రాజమహేంద్రవరం(చైతన్యరథం): 2027 గోదావరి పుష్కరాలను దేశంలోనే ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక మహోత్సవంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం ఏడాది ముందుగానే సమగ్ర కార్యాచరణ ప్రారంభించింది. సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ దిశానిర్దేశంలో మున్సిపల్ మంత్రి నారాయణ,పర్యాటక మంత్రి దుర్గేష్ శనివారం రాజమహేంద్రవరంలో విస్తృతంగా పర్యటించి పుష్కరాల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనకు ముందు స్థానిక హోటల్‌లో మంత్రి కందుల దుర్గేష్,ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు,ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నారాయణ సమీక్ష నిర్వహించారు. పుష్కరాల మాస్టర్ ప్లాన్, కేంద్ర ప్రభుత్వ సహకారం, నిధుల కేటాయింపు,శాఖల సమన్వయంపై విస్తృతంగాచర్చించారు. అనంతరం కోటిలింగాల ఘాట్, పుష్కర్ ఘాట్లను సందర్శించిన మంత్రులు భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించారు. సుమారు రెండు కిలోమీటర్లమేర నడకమార్గంలో క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు.

ఆర్ ఎమ్ సి కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించి, గోదావరి రివర్ ఫ్రంట్, ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్డు, నగరంలోని డ్రైనేజీ,సివరేజ్ వ్యవస్థల పురోగతిపై అధికారులకు పలుసూచనలు చేశారు. తర్వాత రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్నతాధికారులతో కలిసి పుష్కరాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

### భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం: నారాయణ

మంత్రి నారాయణ మాట్లాడుతూ 2027 జూన్ 26నుంచి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సిద్ధమవుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికేపలుమార్లు ఉన్నతస్థాయి సమీక్షలునిర్వహించి అన్నిశాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఇరిగేషన్, దేవాదాయ, హోం, మున్సిపల్, ఆర్ అండ్ బీ, పర్యాటక తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. రాజమహేంద్రవరం నగరంలో మౌలిక వసతుల అభివృద్ధికి రూ.585 కోట్లను కేటాయించినట్టు వెల్లడిం చారు. ఈ నిధులతో ప్రధాన రహదారులు, డ్రైనేజీ, సివరేజ్, తాగునీటి సరఫరా, పారిశుధ్య వ్యవస్థలను ఆధునికీకరిస్తామని తెలిపారు. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత ఎక్కువమంది భక్తులువచ్చే అవకాశముందని,అందుకే ఏడాదిముందుగానే పక్కా ప్రణాళికతో పనులు ప్రారంభించినట్టు చెప్పారు. వర్షాకాలం ముగిసిన వెంటనే ఇరిగేషన్ శాఖకు సంబంధించిన సివిల్ పనులు వేగవంతం అవుతాయని తెలిపారు.

### అఖండ గోదావరి ప్రాజెక్టుతో ఆధ్యాత్మికత: మంత్రి దుర్గేష్

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. సీఎం, డిప్యూటీ సీఎం మార్గదర్శకత్వంలో పుష్కరాలు జరిగే ఆరు జిల్లాల్లో భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, దేవాదాయ, పర్యాటక శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు.కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలతో కార్యాచరణ రూపొందించామని, 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్టు ద్వారా గోదావరి పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని, రాజమహేంద్రవరం ఘాట్ల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా హోమ్ స్టేలు,టెంట్ సిటీలు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. టెంపుల్ టూరిజంతోపాటు అన్ని రకాల పర్యాటక రంగాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, గత పుష్కరాలకంటే మెరుగైన ఏర్పాట్లు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా రూ.100కోట్ల నిధులు మంజూరయ్యాయని,రూ.100కోట్ల వ్యయంతో'అఖండ గోదావరి' పనులు జరుగుతున్నాయని చెప్పారు. అదే విధంగా విద్యుత్ పనులకు రూ.50కోట్లు, రివర్ ఫ్రంట్‌కు రూ.22 కోట్లు, అమృత్-2.0 కింద రూ.95కోట్లు, ఖేలో ఇండియా పథకం కింద రూ.14కోట్లు కేటాయించినట్టు వివరించారు. గోదావరిజిల్లాల ప్రజల ఆధ్యాత్మిక భావాలను గౌరవిస్తూ ఈ పుష్కరాలను ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ పుష్కరాల నిర్వహణలో ఎక్కడా రాజీపడకుండా ప్రభుత్వం నిధులను సమకూరుస్తోందన్నారు. పోలవరం అథారిటీతో చర్చించి లెఫ్ట్ మెయిన్ కెనాల్ అభివృద్ధికి రూ.250 కోట్ల నిధుల సమీకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పుష్కరాల తొలి దశ పనులకు రూ.580 కోట్ల నిధుల కేటాయింపు చారిత్రాత్మక నిర్ణయమన్నారు. విద్యుత్ శాఖ అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులు, దేవాదాయ శాఖ రూ.15 కోట్ల పనులు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు తదితర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని శాఖలు పుష్కర పనుల్లో నిమగ్న మయ్యాయని తెలిపారు. మంత్రి నారాయణ చొరవతో నగరంలో శాశ్వత మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఘాట్ల సంఖ్యను రెట్టింపు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ధవళేశ్వరంనుంచి వెంకటనగరం వరకు ఉన్న అన్ని ఘాట్ల అభివృద్ధికి నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని, నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని చెప్పారు. పర్యటనలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా,అసిస్టెంట్ కలెక్టర్ క్షితిజ్ ఆదిత్య శర్మ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి సానుకూలం

- ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రులు పార్థసారథి, సత్యప్రసాద్
- 23 డిమాండ్లపై 21న మరో సమావేశం: ఉద్యోగ సంఘాలకు హామీ
- ఆందోళనలు వాయిదా వేసుకోవాలని మంత్రుల విజ్ఞప్తి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్‌లు స్పష్టంచేశారు. ఏపీ సచివాలయంలో ఏపీ జెఏసి అమరావతి ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శనివారం ఇరువురు మంత్రుల నేతృత్వంలో సమావేశమై ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రాథమికంగా చర్చించారు. ఈ సమావేశం అనంతరం మంత్రులు ఇరువురు మీడియాతో మాట్లాడగా, ముందుగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరుకావాల్సి ఉండగా,ముందస్తు కార్యక్రమాల మూలంగా ఆయన రాలేకపోయారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా సమస్యలను ప్రక్కన పెట్టడంతో ఈ సమస్య వచ్చిందని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మొత్తం 23డిమాండ్లను ఇవ్వడం జరిగిందని, వాటన్నింటినీ మంత్రులు ఇరువురూ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి పూర్తి సానుకూలంగా ఉన్నారని, అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన ప్రయత్నం చేస్తుందని స్పష్టం చేశారు.

ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 21వ తేదీన మరోసారి సచివాలయంలో అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటుచేస్తామని మంత్రులు ఇరువురూ ప్రకటించారు. ఈలోగా రాష్ట్ర ఆర్థిక మంత్రితో కూడా ఉద్యోగసంఘాల సమస్యలపై మరొకసారి చర్చిస్తామని వారు పేర్కొన్నారు. కావున ఉద్యోగులు వారి ఆందోళన కార్యక్రమాల కార్యాచరణను వాయిదా వేసుకోవాలని మంత్రులిరువురు ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు సూచించారు.

రాష్ట్ర రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగ సంఘాలతో నిర్వహించిన సమావేశం పూర్తి సహృద్భావ వాతావరణంలో జరిగిందని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి పూర్తి సానుకూలంగా ఉన్నారని పునరుద్ఘాటించారు.గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతోనే నేడు ఉద్యోగులకు ఈ పరిస్థితి వచ్చిందని, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన 23 డిమాండ్లను పరిశీలించామని, వాటన్నింటినీ ఏ విధంగా పరిష్కరించాలనే దానిపై ఈ నెల 21న మరోసారి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.దానికంటే ముందు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో చర్చి స్తామని అన్నారు. అవసరమైతే 21వ తేదీ కంటే ముందుగానే ఈ సమావేశాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

అంతకు ముందు జరిగిన సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలుసమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, సేవా సంబంధిత అంశాలు, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లపై అమరావతి జెఏసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఇతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మంత్రుల బృందంతో విస్తృతంగా చర్చించారు. ఉద్యోగ సంఘాల నేతలు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని మంత్రులు శ్రద్ధగా ఆలకించి, వాటిని సానుకూల దృక్పథంతో పరిశీలించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి సానుకూలంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని చెప్పారు. ప్రభుత్వం ఉద్యోగుల మధ్య పరస్పర సహకారం, సమన్వయం మరింత బలోపేతం అయ్యేలా నిరంతరం చర్చలు కొనసాగిస్తామని, ఉద్యోగుల సంక్షేమం మరియు సమర్థవంతమైన పరిపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని మంత్రులు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, అసోసియేట్ చైర్మన్ టి.వి. ఫణిపెర్రాజు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు, కోశాధికారి ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మసర్తి నాగేశ్వరరావు, స్టేట్ కో-చైర్మన్లు పి.ఎస్.ఎస్.ఎన్.పి.శాస్త్రి, స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, లాంగ్వేజ్ పండిట్స్ అసోసియేషన్ జి.శివానందరెడ్డి, క్లాస్-4 సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మల్లేశ్వరరావు,ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.కిషోర్‌కుమార్, ప్రచారకార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఉమెన్ కమిటీ రాష్ట్ర చైర్‌పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి, రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి, ఉద్యమ కమిటీ నాలుగు జోన్ల చైర్మన్లు సత్తి నాగేశ్వరరెడ్డి, బత్తిన రామకృష్ణ, సి.హెచ్. సురేష్‌బాబు, రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటరాజేష్, రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షుడు సంపత్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల ఆర్లయ్య, ఉమెన్ కమిటీ రాష్ట్ర అసోసియేట్ చైర్‌పర్సన్ సైకం శివకుమార్‌రెడ్డి, కోశాధికారి వి.ఎస్.సాయి లక్ష్మి, కాపిటల్ యూనిట్ చైర్మన్ పి.రవి ప్రసాద్, ఉమెన్ కమిటీ చైర్‌పర్సన్ ఎన్.సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# పేదలకు కల్పతరువు.. సీఎంఆర్ఎఫ్

## - రూ.59.42 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి జనార్ధన్ రెడ్డి



బనగానపల్లె (చైతన్య రథం): సీఎంఆర్ఎఫ్.. పేదలకు కల్పతరువు లాంటిదని ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా.. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిరుపేదలను ఆదుకుంటున్నామన్నారు. శనివారం బనగానపల్లెలోని మంత్రి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేతులమీదుగా రూ.59.42లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరిగింది. 60మంది లబ్ధిదారులకు రూ.59.42 లక్షలమేర చెక్కులు పంపిణీ చేసిన మంత్రి, వైద్య సహాయం పొందిన రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

కూటమి పాలనలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పుణ్యమే.కుల, మత, ప్రాంత, పార్టీలతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ అందిస్తున్నాం. నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కొండంత అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తోంది. పేదలకు కూటమి ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం అందిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట సీఎంఆర్ఎఫ్ వరంగా మారింది" అని పేర్కొన్నారు.

### డిప్యూటీ సీఎం శస్త్రచికిత్స విజయవంతంపై

# మంత్రి కందుల దుర్గేష్ హర్షం

## త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలన్న మంత్రి దుర్గేష్

అమరావతి (చైతన్య రథం): ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ముంబయిలో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి కావడంపట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వైద్యులు కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని తెలిపినట్లు మంత్రి దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అచంచలమైన నిబద్ధత, పట్టుదల గల ప్రజా నాయకుడని, నిరంతరం ప్రజల శ్రేయస్సు, ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా శ్రమిస్తున్నారన్నారు. శస్త్ర చికిత్స అనంతరం ఆయన త్వరితగతిన పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని, మళ్లీ యథావిధిగా ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయన పరిపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. సమస్య ఏదైనా, ప్రజల్లో ఉంటూ వారి కన్నీళ్లు తుడవాలనే తపన ఉన్న జనసేనాని పవన్ కళ్యాణ్‌కు కోట్లాది ప్రజల ఆశీస్సులు, అభిమానుల ప్రార్థనల బలం అండగా ఉన్నాయని, ఆయన తన శారీరక ఇబ్బందులను సైతం లెక్కచేయకుండా నిరంతరం ప్రజలకోసమే తపించే నిఖార్సైన ప్రజా నాయకుడని కొనియాడారు. రాష్ట్ర ప్రగతి ప్రయాణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన త్వరలోనే పూర్తి శక్తి సామర్థ్యాలతో, రెట్టింపు ఉత్సాహంతో విధుల్లోకి చేరుకుంటారని ఆశిస్తున్నట్టు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఆయన అనారోగ్యంతో ఉన్నా ప్రజాసమస్యలపై ఆలోచన నిరంతరం సాగుతూనే ఉంటుందని, ప్రజాసేవలో అలసట ఎరుగని ఆయన పోరాట పటిమ, దృఢ సంకల్పం మనందరికీ ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# ఫార్చ్యూన్ ఇండియా జాబితాలో నారా బ్రాహ్మణి

## రైతే పునాదిగా బ్రాహ్మణి నాయకత్వానికి జాతీయ గుర్తింపు - బ్రాహ్మణి ఘనతపై చంద్రబాబు, లోకేష్ అభినందన వెల్లువ






అమరావతి (చైతన్య రథం): ప్రతిభకు, నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తూ హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి మరోఅరుదైన జాతీయస్థాయి గౌరవాన్ని అందుకున్నారు.దేశవ్యాప్తంగా వివిధరంగాల్లో విశేష ప్రభావం చూపిన మహిళలను గుర్తిస్తూ ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ ఫార్చ్యూన్ ఇండియా ప్రకటించిన"100మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ -2026" జాబితాలో ఆమెకు స్థానందక్కడం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచింది. దేశ ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామిక రంగానికి మహిళా పారిశ్రామిక వేత్తలు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఫార్చ్యూన్ ఇండియా ఏటా ఈ జాబితాను ప్రకటిస్తుంది. ఢిల్లీలో జరిగిన ప్రత్యేక వేడుకలో బ్రాహ్మణికి ఈ గౌరవాన్ని అందజేశారు."వ్యాపారం అంటే లాభాలుమాత్రమే కాదు... రైతు గెలిస్తేనే సంస్థ గెలుస్తుంది" అనే తత్వాన్ని ఆచరణలో చూపిస్తూ నారా బ్రాహ్మణి హెరిటేజ్ ఫుడ్స్ ను ముందుకు నడిపిస్తున్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిగత అవార్డుకాదని, రైతుల విశ్వాసానికి, మహిళా నాయకత్వానికి, విలువలతో కూడిన వ్యాపార నిర్వహణకు దక్కిన జాతీయ గుర్తింపుగా బ్రాహ్మణి అభివర్ణించారు.

### వ్యాపారంలో విజయం... విలువల్లో మరింత ఎత్తు

హెరిటేజ్ ఫుడ్స్ ప్రయాణంలో నారా బ్రాహ్మణి చూపించిన నాయకత్వం ప్రత్యేకమైనది. సంస్థ అభివృద్ధిని మాత్రమే కాకుండా రైతులకు స్థిరమైన ఆదాయం, నాణ్యమైన పాల సేకరణ, సాంకేతికత వినియోగం, ఆధునిక డైరీ వ్యవస్థ, వినియోగదారులకు నమ్మకమైన ఉత్పత్తులు అనే అంశాలను సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్లారు. వ్యాపారం ఎంత పెద్దదైనా దాని పునాది రైతేనని ఆమె ఎప్పుడూ చెబుతుంటారు. హెరిటేజ్ ఫుడ్స్ వేలాదిమంది పాల ఉత్పత్తిదారుల జీవితాలకు ఆధారంగా నిలుస్తోంది. ప్రతి లీటర్ పాల వెనుక ఒక రైతు కుటుంబం ఉంటుందని, ఆ కుటుంబం ఆర్థికంగా బలపడాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోందని ఆమె పలుమార్లు స్పష్టం చేశారు. రైతులతో నిర్మించుకున్న ఈ విశ్వాసమే హెరిటేజ్‌ను దేశంలోని ప్రముఖ డైరీ సంస్థల్లో ఒకటిగా నిలబెట్టింది.

### మహిళా నాయకత్వానికి జాతీయ గుర్తింపు

గతంలో బిజినెస్ టుడే మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ వేదికపైనా,ఇండియా టుడే 50వ వార్షికోత్సవ వేడుకలోనూ బ్రాహ్మణి తన నాయకత్వ దృక్పథాన్ని పంచుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తనకుఅత్యంత స్ఫూర్తినిచ్చే మార్గదర్శిగా అభివర్ణిస్తూ, స్పష్టత, స్వేచ్ఛతో నడిపించే దార్శనికుడిగా ఆయనను కొనియాడారు. రాజకీయ ఆకాంక్షలేమీ లేవని స్పష్టం చేస్తూ, హెరిటేజ్ ఫుడ్స్‌ను మరింత ముందుకు తీసుకెళ్లడం, లక్షలాది మంది మహిళా రైతులను శక్తిమంతం చేయడం, డైరీ, పోషకాహార రంగాల్లో ఆవిష్కరణలు తీసుకురావడమే తన అభిరుచి అని పేర్కొన్నారు.అందుకే ఫార్చ్యూన్ ఇండియా దేశంలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల జాబితాలో ఆమెను ఎంపిక చేయడం విశేషం.

### అవార్డును అంకితం చేసిన బ్రాహ్మణి

ఈ గుర్తింపు లభించిన సందర్భంగా నారా బ్రాహ్మణి స్పందిస్తూ, ఈ మైలురాయి తనతోపాటు ఈ ప్రయాణంలో నడిచిన బృందం, గురువులు, భాగస్వాముల సమష్టి కృషికి నిదర్శనమని తెలిపారు. ఈ గుర్తింపుపట్ల కృతజ్ఞతతోపాటు, మరిన్ని కొత్త అవకాశాలవైపు ముందుకు సాగాలనే ఉత్సాహం కలుగుతోందని పేర్కొన్నారు. హెరిటేజ్ విజయానికి అసలైన భాగస్వాములు రైతులేనని, వారి జీవనోపాధిని మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

### కుటుంబం నుంచి అభినందనల వెల్లువ

కోడలు సాధించిన ఘనతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా స్పందించారు. బ్రాహ్మణి తమ కుటుంబానికి గర్వకారణంగా నిలుస్తూ, తెలుగు అమ్మాయిలకు ఆత్మవిశ్వాసంతో నాయకత్వం వహించేలా స్ఫూర్తినిస్తున్నారని కొనియాడారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ఆమె నాయకత్వాన్ని, అంకితభావాన్ని, శ్రేష్ఠతపట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తోందని పేర్కొంటూ,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

భార్యసాధించిన విజయంపై మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఫార్చ్యూన్ ఇండియా 100 మంది శక్తిమంతమైన మహిళల జాబితాలో గుర్తింపు పొందిన బ్రాహ్మణికి తన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సోషల్‌మీడియా వేదికగా ప్రశంసలు కురిపించారు. ప్రతిభతో, నాయకత్వంతో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బ్రాహ్మణి తండ్రి, ప్రముఖ నటుడు బాలకృష్ణ కూడా కుమార్తె సాధించిన ఈ ఘనతపై అభినందనలు తెలిపారు.

### ఒక మహిళ విజయం... లక్షల మందికి స్ఫూర్తి

ఫార్చ్యూన్ ఇండియా గుర్తింపు కేవలం ఒక అవార్డు కాదు. ఒక మహిళా నాయకురాలు వ్యాపారాన్ని విజయవంతంగా నడిపిస్తూ, రైతు సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని, విలువలతో ముందుకు సాగితే దేశం కూడా గుర్తిస్తుందనే సందేశాన్ని ఇది అందిస్తోంది. నారా బ్రాహ్మణి సాధించిన ఈ గౌరవం తెలుగు మహిళలకు, యువ పారిశ్రామికవేత్తలకు, వ్యవసాయాధారిత పరిశ్రమలకు, మరియు ప్రతి రైతు కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది.

# అక్రమ మైనింగ్‌పై నోరు మెదపవేం రామిరెడ్డి?

- **పరిహారం అడిగే హక్కు మీకు లేదు**
- **మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం**
- **ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై మాజీ ఎమ్మెల్యేపై ధ్వజం**
- **బహిరంగ చర్చకు సవాలు విసిరిన మంత్రి**

బనగానపల్లె (చైతన్య రథం): అక్రమ మైనింగ్‌పై నోరు మెదపని మాజీ ఎమ్మెల్యే, ఇప్పుడు వ్యక్తిగత విమర్శలతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బనగానపల్లె బైపాస్,రూ.1,200కోట్ల అభివృద్ధి పనులు,ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై ఆధారాలతో సహా బదులిచ్చిన మంత్రి, బహిరంగ చర్చకు సైతం సవాలు విసిరారు. బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బనగానపల్లిలో జరుగుతున్న అభివృద్ధిని, ప్రజల్లో కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్రజలు చూపిస్తున్న విశ్వాసాన్నిచూసి వైఎస్సార్సీపీ నాయకత్వం రాజకీయంగా ఆత్మవిశ్వాసం కోల్పోయిందని ఆరోపించారు. ప్రజా తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకపోవడంతోనే వ్యక్తిగత విమర్శలు, అసత్య ప్రచారాలకు దిగుతున్నారని మండిపడ్డారు.

**ముఖ్యమంత్రి పర్యటనే అసలు సమాధానం**

ముఖ్యమంత్రి బనగానపల్లెకు వచ్చినప్పుడు వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి బ్రహ్మరథం పట్టిన తీరే వైఎస్సార్సీపీ విమర్శలకు అసలు సమాధానమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆదరణ చూసి తాము కాదు, ప్రతిపక్షమే భయపడుతోందని, తిరస్కరణను జీర్ణించుకోలేకనే తనపై అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు.

**అక్రమ మైనింగ్‌పై ఎందుకు మౌనం?**

2019 నుంచి 2024వరకు జరిగిన అక్రమ మైనింగ్‌పై ముఖ్యమంత్రి ప్రజల తరఫున అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది పోయి, తనపై ఆరోపణలు చేసి తప్పించుకోవాలని చూస్తున్నారని రామిరెడ్డిపై మంత్రి ధ్వజమెత్తారు. తనను విమర్శించినంత మాత్రాన అక్రమ




మైనింగ్ ఫైళ్లు మాయం కావని, రికార్డులు తుడిచి పెట్టుకుపోవని స్పష్టంచేశారు. అక్రమ మైనింగ్ ద్వారా లాభపడింది ఎవరు,రాష్ట్రానికి నష్టం చేసింది ఎవరనేదే ప్రజలు అడుగుతున్న ప్రశ్న అని పేర్కొన్నారు.

**బైపాస్ ఆలస్యంపై కౌంటర్**

భూసేకరణకు రూ.5కోట్లు తీసుకొచ్చానని చెప్పుకుంటున్న రామిరెడ్డి, భూసేకరణ పూర్తయితే బైపాస్ ఎందుకు పూర్తికాలేదో, రైతులకు పరిహారం ఇచ్చినా పనులు ఎందుకు నిలిచిపోయాయో సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. 2018లో మొదలైన రోడ్డు 2024 వరకు అందుబాటులోకి రాకపోవడంపై ఐదేళ్లు నిద్రపోయి,ఇప్పుడు కూటమి ప్రభుత్వం పనులు వేగవంతంచేశాక క్రెడిట్‌అడగడం సిగ్గుచేటని అన్నారు. పనులు చేసింది తాముఅయితే, ఫొటోలు దిగింది వారేనని ఎద్దేవాచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులతో చర్చించి, పెండింగ్ సమస్యలు పరిష్కరించి పనులు గాడిలో పెట్టామని, ఐదేళ్ల పాలనలో ఫైళ్లే కదలకపోగా, రెండేళ్లలో పనులు నేల మీద కనిపిస్తున్నాయని తేడా చూపారు.

**రూ.1,200 కోట్ల అభివృద్ధి**

బనగానపల్లిలో రూ.1,200 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రింగ్ రోడ్, బైపాస్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వంటివి ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని మంత్రి తెలిపారు. గ్రామ పంచాయతీ అయిన బనగానపల్లెకు ఆర్డీఓ కార్యాలయం, రింగ్ రోడ్ తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. ఇది కనిపించడం లేదంటే సమస్య అభివృద్ధిలో కాదని, ప్రత్యర్థి రాజకీయ దృష్టిలోనేనని విమర్శించారు. ప్రభుత్వంలో తనకు ప్రాధాన్యత లేదనే ఆరోపణలు రాజకీయ అసహనానికి పరాకాష్ఠగా అభివర్ణించారు. తన పనితీరును ముఖ్యమంత్రి పలుమార్లు ప్రశంసించారని, నియోజకవర్గానికి వరుసగా నిధులు మంజూరయ్యాయని గుర్తుచేశారు.

**పథకాల అమలుపై స్పష్టత**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగినా దీపం పథకం ఆగలేదని, మూడుఉచిత గ్యాస్‌సిలిండర్లు అందిస్తున్నామని మంత్రి వివరించారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, రూ.4,000పింఛన్ వంటి ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, హామీలిచ్చి మోసంచేసే రాజకీయాలు తమకుతెలియవని అన్నారు.

**'గొడ్డలి పార్టీ' వ్యాఖ్యలపై ఘాటు బదులు**

తెలుగుదేశం పార్టీని 'గొడ్డలి పార్టీ' అని విమర్శించే ముందు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును గుర్తుచేసుకోవాలని మంత్రి ఎదురుదాడి చేశారు. ఆ కేసులో నిజాలు వెలుగులోకి రావాలని ప్రజలు ఇప్పటికీ కోరుకుంటున్నారని, గొడ్డలి సంస్కృతి గురించి మాట్లాడే ముందు సొంత పార్టీ చరిత్ర చూసుకోవాలని సూచించారు.

**ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై వాదన**

రైతు భూమి రైతుదా లేక జగన్‌మోహన్‌రెడ్డి ఆస్తా అని ప్రశ్నించిన మంత్రి, రైతు పాస్‌బుక్‌పై జగన్ ఫొటో ముద్రించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము ఇచ్చేది శాశ్వత హక్కు అయితే, గత ప్రభుత్వం ఇచ్చింది రాజకీయ ప్రచారమని, బ్లాక్‌చెయిన్ సాంకేతికతతో ఎవరూ మార్చలేని విధంగా భూ హక్కులు కల్పిస్తున్నామని తెలిపారు.

**బహిరంగ చర్చకు సవాలు**

ఐదేళ్లలో చేసిన అభివృద్ధి వివరాలతో రావాలని రామిరెడ్డికి మంత్రి సవాలు విసిరారు. తన గత పదవీ కాలం, కూటమి ప్రభుత్వంలో రెండేళ్లలో చేసిన ప్రతి పనిని అధికారిక ఆధారాలతో ప్రజల ముందు పెడతానని,వేదిక,తేదీ ప్రత్యర్థియే నిర్ణయించుకోవచ్చని, ప్రజలే తీర్పు చెబుతారని పేర్కొన్నారు.

**షాదిఖానా -కమ్యూనిటీ హాల్ వ్యత్యాసంపై విమర్శ**

షాదిఖానాకు, కమ్యూనిటీ హాల్‌కు మధ్య తేడా తెలియకుండా మాజీ ఎమ్మెల్యే మాట్లాడటం విచారకరమని మంత్రి పేర్కొన్నారు. షాదిఖానా ముస్లిం మైనారిటీ సోదరుల సామాజిక, ధార్మిక కార్యక్రమాల కోసం నిర్మిస్తుంటే, కమ్యూనిటీ హాల్ కుల, మత భేదం లేకుండా అందరికీ అందుబాటులో ఉండే వసతి అని వివరించారు.

**సంజామల-ముదిగేడు రోడ్డు, హాస్టల్ అంశాలపై వివరణ**

సంజామల-ముదిగేడు రోడ్డును తానేశాంక్షన్ చేయించానని చెప్పుకుంటున్న రామిరెడ్డి, తన హయాంలోనే ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. కాంట్రాక్టర్లతో స్వయంగా మాట్లాడి భరోసా ఇచ్చాకే పనులు తిరిగి ప్రారంభమయ్యాయని, డానిష్ ఫైబర్ టెక్నాలజీతో అత్యున్నత ప్రమాణాలతో రహదారి పూర్తిచేశామని తెలిపారు. మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్‌కు అనుబంధంగా విద్యార్థులు ఇబ్బంది పడు తున్న నేపథ్యంలో మార్కెట్ యార్డ్‌లోని 5 ఎకరాల స్థలంలో కొత్త హాస్టల్ నిర్మాణానికి నిధులు కోరానని, కానీ ప్రత్యర్థి ఈ విషయాన్ని వక్రీకరించి, తాను అడగని భవనం గురించి మాట్లాడుతున్నారని స్పష్టంచేశారు. వాస్తవాలపై చర్చకు రావాలని,ప్రజలే తీర్పు చెబుతారని అంటూ మంత్రి తన ప్రసంగం ముగించారు.

---

## తెలుగుదనమంటే భాష కాదు..

# మన సంస్కృతి, మన ఆత్మ

- **తెలుగు భాష, మహిళా గౌరవ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**
- **అబ్బాయిలకూ విలువలు, గౌరవం నేర్పే సమయం వచ్చింది**
- **మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకల్లో హోంమంత్రి అనిత.**



విజయవాడ (చైతన్య రథం): 'దివిసీమ గాంధీ'గా పేరుపొందిన మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాష, తెలుగు సంస్కృతి, సామాజిక సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కొనియాడారు. 1975లో హైదరాబాద్‌లో జరిగిన తొలి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో కీలకపాత్ర పోషించి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. తెలుగు భాషకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో ఆయన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సందర్భంగా నిర్వహించిన 3వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు-2026లో హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు భాష, సాహిత్యం, మహిళా సాధికారత, పుస్తక పఠనం, సామాజిక విలువలు, మహిళల గౌరవ పరిరక్షణ వంటి అంశాలపై మంత్రి మాట్లాడారు. మండలి కుటుంబం తెలుగు భాషా పరిరక్షణను వారసత్వంగా కొనసాగిస్తోందని పేర్కొంటూ మండలి బుద్ధప్రసాద్‌ను అభినందించారు. 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో డిప్యూటీ స్పీకర్‌గా ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని ఎన్నటికీ మరిచిపోలేనని,"ఆయన నాకు గురువు లాంటివారు... శిరసు వంచి నమస్కరిస్తున్నాను" అని మంత్రి అన్నారు.

తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన యద్దనపూడి సులోచనారాణి పేరును సభా ప్రాంగణానికి పెట్టడం ఆమె సాహిత్య సేవలకు దక్కిన గొప్ప గౌరవమని మంత్రి పేర్కొన్నారు. అలాగే రంగనాయకమ్మ, ఓల్గా (పి.లలితకుమారి), వాసిరెడ్డి సీతాదేవి, డి. కామేశ్వరి వంటి ప్రముఖ రచయిత్రుల సేవలను కొనియాడారు.

అదే సమయంలో మహిళా సాధికారత, ప్రజా జీవితం, సామాజిక చైతన్యానికి విశేష సేవలందించిన నన్నపనేని రాజకుమారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, "నాకు మాత్రమే కాదు... రాష్ట్ర మహిళలందరికీ ఆమె స్ఫూర్తిదాయక నాయకురాలు" అని పేర్కొన్నారు. జస్టిస్ జ్యోతిర్మయి సమాజం పట్ల అంకితభావం కలిగిన వ్యక్తి అని పేర్కొన్న మంత్రి, ఈ కార్యక్రమంలో తనతో పాటు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

"తెలుగు తనం అనేది కేవలం భాష కాదు... అది మన సంస్కృతి, మన ఆత్మ" అని మంత్రి అన్నారు. పిల్లలు ఇతర భాషల్లో మాట్లాడినా, ప్రేమలోనైనా, బాధలోనైనా, ఆప్యాయతలోనైనా వారి నోట మొదట వచ్చే పదం "అమ్మ" అని పేర్కొన్నారు. "'అమ్మ' అనే ఒక్క పదంలోనే తెలుగు మాధుర్యం, మమకారం, అనుబంధం, ఆత్మీయత నిక్షిప్తమై ఉన్నాయి" అని తెలిపారు. తెలుగు భాషలో యాసలు మారినా మనసులు ఒక్కటేనని పేర్కొంటూ, శ్రీకాకుళం, కృష్ణా, రాయలసీమ, నెల్లూరు ప్రాంతాల యాసలు వేరైనా భాష గొప్పతనం మారదని అన్నారు. "ప్రాంతాలు వేరైనా... పలుకు వేరైనా... మనల్ని ఏకం చేసేది తెలుగు భాష, తెలుగు మమకారమే" అని పేర్కొన్నారు.

హోంమంత్రిగా తన భద్రత కోసం తుపాకులు ఉన్నప్పటికీ, సమాజాన్ని మార్చే అసలైన శక్తి కలానిదేనని మంత్రి స్పష్టం చేశారు. "కత్తి కన్నా కలం గొప్పది... గన్ కన్నా పుస్తకం గొప్పది. తుపాకి భయాన్ని సృష్టిస్తుంది... పుస్తకం వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది" అని అన్నారు. చిన్నతనంలో తన తండ్రి పుస్తకాలు చదివే అలవాటు పెంచారని, అదే తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిందని గుర్తు చేసుకున్నారు. యువత పుస్తక పఠనాన్ని జీవనశైలిగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు.

మహిళలపై జరుగుతున్న వేధింపులు, సోషల్ మీడియాలో పెరుగుతున్న అసభ్యకర వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, మహిళలకు మాత్రమే కాదు... అబ్బాయిలకు కూడా మహిళలను గౌరవించడం, సంస్కారవంతంగా ప్రవర్తించడం, బాధ్యతతో వ్యవహరించడం నేర్పించే ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.

"నేడు సోషల్ మీడియాలో తల్లి ఎదుట కూడా మాట్లాడలేని భాషను, భార్యతో కూడా ఉపయోగించలేని భాషను, సోదరి లేదా కుమార్తె ఎదుట పలకలేని పదాలను కొందరు ఉపయోగిస్తున్నారు. అలాంటి వికృత సంస్కృతికి సమాజంలో స్థానం ఉండకూడదు" అని అన్నారు. మహిళలను కించపరిచే వారిపై ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. అదే సమయంలో పుస్తక పఠనం, విలువలతో కూడిన విద్య సమాజాన్ని మరింత బాధ్యతాయుతంగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు.

"నేడు మహిళలు అంతరిక్షంలోకి వెళ్తున్నారు... ప్రపంచ స్థాయి విజయాలు సాధిస్తున్నారు. కానీ వారికి దక్కాల్సిన గౌరవం మాత్రం ఇంకా పూర్తిస్థాయిలో లభించడం లేదు. ఆ పరిస్థితి మారాలి. మహిళలను గౌరవించే సమాజమే నిజమైన నాగరిక సమాజం" అని మంత్రి అన్నారు. మహిళా రిజర్వేషన్ అమలుపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేసిన మంత్రి, మహిళల రాజకీయ సాధికారతకు తమ కూటమిప్రభుత్వం సంపూర్ణమద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. తెలుగు భాషను కాపాడేది కేవలం ప్రభుత్వాలు మాత్రమేకాదని...ప్రతి కుటుంబం, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి రచయిత, ప్రతి విద్యార్థి అని పేర్కొన్నారు. "తెలుగు భాష, సాహిత్య సంపదను భావితరాలకు అందించడం మనందరి కర్తవ్యం" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, రచయిత్రులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం

# చదువుతోపాటు క్రీడలకూ ప్రోత్సాహం

## క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యానికి దోహదం: మంత్రి స్వామి




ప్రకాశం/జరుగుమల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశంజిల్లా జరుగుమల్లి జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గార్ల్స్ టెన్ని-కాయిట్ ఛాంపియన్‌షిప్ పోటీలకు శనివారం ముఖ్యఅతిథిగా మంత్రి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... "కూటమి ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తోంది. క్రీడలు మానసిక ఆరోగ్యానికి శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయి. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తున్నాం. పాఠశాలల్లోనూ స్పోర్ట్స్ మీట్‌కు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యంగల క్రీడాకారుల్ని వెలికి తీసి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది"అని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. జరుగుమల్లి జడ్పీ పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజా దర్బార్‌లో మంత్రి మండిపల్లి స్పష్టం

రాయచోటి (చైతన్యరథం): రాయచోటి పట్టణం ఎన్ఎన్ కాలనీలోని కార్యాలయంలో రవాణా,యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. రాయచోటి నియోజకవర్గంలోని వివిధమండలాల నుంచి వచ్చిన ప్రజలు తమవ్యక్తిగత,సామాజిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిఒక్కరి వినతులను మంత్రి ఓర్పుతో ఆలకించి, సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి తగినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వసేవలు వేగంగా అందేలా, అర్హులైన ప్రతిఒక్కరికీ న్యాయంజరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం ప్రజాదర్బార్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.





# సైకోలను పెంచేది జగన్.. సమాజాన్ని రక్షించేది కూటమి ప్రభుత్వం

- ఉగ్రవాద సంస్థలకు గొడ్డలి పార్టీ తీసిపోదు
- వైసీపీ శిక్షణ శిబిరాల్లో మానసిక ఉగ్రవాదుల తయారీ
- సజ్జల భార్గవ రెడ్డి ఆ క్యాంపులకు ఇన్‌ఛార్జి
- 151నుంచి 11కు పడినా జగన్‌లో మార్పు రావట్లేదు
- ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ ఫైర్

మంగళగిరి (చైతన్య రథం): దేశ సార్వభౌమాధికారానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఉగ్రవాదులుగా మారిన వ్యక్తులకు గొడ్డలి పార్టీ బహిరంగంగా మద్దతు తెలపడం అత్యంత విచారకరం, దుర్మార్గమని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్న శక్తులను నిస్సిగ్గుగా వెనకేసుకొస్తున్న జగన్ మోహన్ రెడ్డి వైఖరిని చూస్తుంటే ఆగ్రహంతో పాటు తీవ్ర ఆవేదన కలుగుతోందని పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారతదేశం లాంటి గొప్ప ప్రజాస్వామ్య దేశంలో ఉంటూ "నాకు దేశభక్తి లేదు, దేశం అంటే గౌరవం లేదు" అని బహిరంగంగా ప్రకటిస్తున్న వారిని వైస్సార్సీపీ చేరదీస్తోందని మండిపడ్డారు. దేశంపై దాడి చేసిన ఉగ్రవాదుల పైన సానుభూతి వ్యక్తపరుస్తూ మాట్లాడే వ్యక్తులకు జగన్ మోహన్ రెడ్డి అన్ని రకాలుగా అండదండలు అందిస్తున్నారని ఆరోపించారు.

బచ్చులకోర జోసెఫ్ అలియాస్ 'ప్రశ్న రావణ్' అనే వ్యక్తి మాటలు, ప్రవర్తనను గత కొద్ది రోజులుగా దేశంలోని కోట్ల మంది ప్రజలు చూశారని, హిందూ మతం పైన, హిందూ దేవుళ్ళ పైన అతను చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు కోట్ల మంది హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయని పేర్కొన్నారు. దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగిస్తూ, ప్రభుత్వ వ్యతిరేక యుద్ధానికి కుట్ర పన్నిన ఈ వ్యక్తికి జగన్ మోహన్ రెడ్డి మద్దతు ఇవ్వడం ఏ రకమైన రాజకీయమని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం పట్ల, దేశం పట్ల గౌరవం ఉన్న ఏ పౌరుడైనా ఇటువంటి శక్తులకు మద్దతు ఇస్తారా అని నిలదీశారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారని, కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. హిందువులే కాకుండా క్రిస్టియన్లు, ముస్లిం సోదర సోదరీమణులతో సహా అన్ని మతాల వారు ఇతని మాటల వల్ల బాధపడుతున్నారని, సమాజ శాంతి కాపాడటం కోసం ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.

### 'గొడ్డలి పార్టీ'కి లష్కరే తోయిబాకు తేడా లేదు

ఉగ్రవాది కసబ్‌ను సమర్థించే, దేశంపై యుద్ధం ప్రకటించిన 'ప్రశ్న రావణ'కు గొడ్డలి పార్టీ బహిరంగంగా మద్దతు ఇవ్వడంపై పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైస్సార్సీపీకి ఉందా అని నిలదీశారు. పాకిస్తాన్‌లో లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ లాంటి సంస్థలు క్యాంపులు పెట్టి ఉగ్రవాదులను తయారు చేసినట్లే, వైస్సార్సీపీ కూడా అదే చేస్తోందని ఆరోపించారు. సజ్జల భార్గవ రెడ్డి లాంటి వ్యక్తులను ఇంచార్జ్‌లుగా పెట్టి, శిక్షణ, ఆర్థిక సహాయం అందిస్తూ ఇలాంటి వ్యక్తులను సమాజంపైకి ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులను గెలిపించాలంటూ అంబటి రాంబాబు, కొడాలి నాని, పేర్నినాని లాంటి నేతలు మాట్లాడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. కొంచెమైనా స్పృహ ఉన్నవారెవరైనా ఇలా మాట్లాడతారా అని ప్రశ్నించారు. విజయవాడ ఎయిర్‌పోర్ట్‌లో 'ప్రశ్న రావణ' టీమ్‌కు చెందిన గగన అనే మహిళ జగన్ మోహన్ రెడ్డిని కలిసినప్పుడు పూర్తి లీగల్ సపోర్ట్ ఇస్తామని అభయమిచ్చారని వైస్సార్సీపీ నేతలే ఒప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఆదేశాలతో పొన్నవోలు సుధాకర్ రెడ్డి కోర్టుకు వెళ్లి ఆ వ్యక్తి తరపున వాదించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి పార్టీకి దేశంలో మనుగడ సాగించే అర్హత లేదని, ప్రజలంతా కులమతాలకు అతీతంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

### నోటితో 'హే రామ' అంటూనే హిందూ దేవుళ్ళను దూషించే వారికి అండ

దేశభక్తి లేదు, హిందూ మతం అన్నా దేవుళ్ళన్నా లెక్క లేదని బహిరంగంగా చెప్పే 'ప్రశ్న రావణ'కు గొడ్డలి పార్టీ నేతలు మద్దతు ఇవ్వడంపై పట్టాభిరామ్ తీవ్రంగా మండిపడ్డారు. ఒక పక్క 'హే రామ' అంటూనే మరోపక్క రాముడిని, కృష్ణుడిని, సరస్వతి దేవిని అసభ్యకరంగా దూషించిన వ్యక్తిని వెనకేసుకురావడంపై జగన్ మోహన్ రెడ్డిని నిలదీశారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటుంటే వైస్సార్సీపీ నేతలు అడ్డుపడటం సిగ్గుచేటని అన్నారు. వైస్సార్సీపీ కేవలం రాజకీయ పార్టీ కాదని, అదొక ఉగ్రవాద సంస్థ అని ప్రజలకు అర్థమైపోయిందని దుయ్యబట్టారు. ఇలాంటి వ్యక్తులపై కఠినంగా వ్యవహరించకపోతే ఎంత ప్రమాదమో చెప్పడానికి నిన్న తెలంగాణలో జరిగిన ఘటనే ఉదాహరణ అని, పోక్సో కేసులో బెయిల్‌పై వచ్చిన ఒక వ్యక్తి ఆరుగురిని హత్య చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్నే కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అన్ని కులాలను, మతాలను గౌరవించే ఏకైక కూటమి ఎన్డీయే కూటమి అని పేర్కొన్నారు. తన స్నేహితుల్లో క్రైస్తవులు ఎంతోమంది ఉన్నారని, వారు కూడా ఈ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారని, తన ఇంట్లో పనిచేసే వ్యక్తి క్రిస్టియన్ అని, ఆమెకు ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని, తనను పెంచిన వ్యక్తి కూడా క్రిస్టియన్ అని, ఆయన గుణదల మేరీమాత ఉత్సవాలకు వస్తే తమ ఇంట్లోనే ఉంటారని చెప్పారు.



### రాష్ట్ర ప్రగతిని చూసి కడుపుమంటతో కుట్రలు

చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఉమ్మడి కృషితో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ సౌత్ కొరియాలో చేస్తున్న పర్యటనలు విజయవంతమవుతున్నాయని, ప్రతి నెలా 1వ తేదీనే పెన్షన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ పురోగతిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి రాష్ట్రంలో అశాంతి సృష్టించాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో సామరస్యం, సోదరభావం కాపాడటానికి కృషి చేశారని గుర్తుచేశారు. జగన్ రెడ్డి హయాంలో దేవాలయాలపై దాడులు, రథాల దహనం, రామతీర్థంలో రాముల వారి విగ్రహ శిరచ్ఛేదనం జరిగినా అప్పుడు కఠిన చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టడానికి కపట నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. దేశ సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా పనిచేస్తూ, హిందూ దేవుళ్ళను దూషిస్తున్న వ్యక్తులకు జగన్ రెడ్డి ఆర్థికంగా, రాజకీయంగా అండగా నిలబడ్డారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా పనిచేసిన తన పర్సనల్ లాయర్ పొన్నవోలు సుధాకర్ రెడ్డిని ఆ వ్యక్తికి మద్దతుగా కోర్టుకు పంపించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించే పదవులు కావాలి కానీ, ఆ రాజ్యాంగం పట్ల గౌరవం లేదని ధ్వజమెత్తారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులను తయారు చేసి సమాజంపైకి వదులుతున్న ఇలాంటి పార్టీకి భారత ప్రజాస్వామ్యంలో స్థానం ఉండకూడదని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఈ కుట్రలను తిప్పికొట్టి జగన్ రెడ్డి అండ్ టీమ్ అంతు తేల్చడం ఖాయమని హెచ్చరించారు.

### 151 నుంచి 11కు పడిపోయినా మార్పు లేదు

గత ఎన్నికల్లో గొడ్డలి పార్టీ 151 స్థానాల నుంచి 11 స్థానాలకు దిగజారినా జగన్ మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. రేపు ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ పార్టీకి గుండు సున్నా రావడం ఖాయమని, భారత రాజకీయముఖచిత్రం నుంచే తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని స్పష్టం చేశారు. ఇలా దేశద్రోహులను గెలిపిస్తామని మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దేశ భద్రతకు, సార్వభౌమాధికారానికి సవాళ్లు విసిరే వారిని ఎవరు సమర్థించినా చట్టప్రకారం శిక్షార్హులేనని గుర్తుచేశారు. గత ఐదేళ్లలో దోచుకున్న ప్రజాసొమ్ముతో ఇలాంటి సోషల్ మీడియా శక్తులను తయారు చేసి సమాజంపైకి ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ పార్టీ దిగజారుడుతనాన్ని, కుట్రలను గమనించాలని, మత విద్వేషాలు రాజేస్తున్న శక్తులకు, వారి వెనుక ఉన్న నేతలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## తిరుమల మెట్ల మార్గంలో
# భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు

- చిరుత సంచారమున్న ప్రాంతాల్లో హనుమాన్ బృందాలు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశం

అమరావతి (చైతన్య రథం): తిరుమల అలిపిరి కాలినడక మార్గంలోని దొరసాని మండపం సమీపంలో చిరుతపులి సంచారంపై నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ సీఎం, అటవీ పర్యావరణ మంత్రి పవన్ కళ్యాణ్



అదేశించారు. భక్తుల ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మెట్ల మార్గంలో చిరుత సంచారం అంశాన్ని కార్యాలయ అధికారులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. యాత్రికుల భద్రతకు అటవీశాఖ, టీటీడీ అటవీ విభాగం, టీటీడీ విజిలెన్స్ విభాగాల సమన్వయంతో తీసుకుంటున్న చర్యలను వివరించారు. హనుమాన్ బృందాలను కూడా అప్రమత్తం చేసినట్టు తెలిపారు. చిరుత సంచారం నేపథ్యంలో భక్తుల భద్రతకు భంగం వాటిల్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ నిర్దేశించారు. భక్తులను నిరంతరం అప్రమత్తం చేయాలని, సున్నితమైన ప్రాంతాల్లో దట్టమైన పొదలను తొలగించి వ్యాలెన్స్ సిద్ధం చేయాలని సూచించారు. భక్తులు గుంపులు గుంపులుగా మాత్రమే వెళ్లేలా ముందస్తు అవగాహన కల్పించాలని చెప్పారు. చిరుత సంచారం వార్తలపట్ల భక్తులు ఆందోళనకు గురికాకుండా భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో కరోనా వార్డు



ఏలూరు(చైతన్యరథం): కడప జిల్లాలో కరోనా కేసు నమోదు కావ డంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దీంతో ఏలూరు ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామల ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో కొవిడ్ పది పడకలతో కూడిన కరో నా ప్రత్యేక వార్డును ఏర్పాటుకు శనివారం ఆదేశాలు ఇవ్వడంతో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. ఆర్టీ-పీసీఆర్ కిట్లు, రెమిడిసెవర్ ఇంజక్షన్లు, పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్యూప్‌మెంట్ కిట్స్, ఎన్-95 మాస్కులు, సెంట్రల్ ఆక్సిజన్‌తో సౌకర్యం ఉన్న పది పడకలను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా అందుకు అవస రమైన వైద్యులు, నర్సులు, ఫార్మసీ సిబ్బంది, ల్యాబ్ సిబ్బందిని ప్రత్యేక విధులు నిర్వర్తించడానికి ఏర్పాటు చేశారు.

# బొబ్బిలిలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



బొబ్బిలి(చైతన్యరథం): పట్టణంలో శనివారం రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి వరకూ ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. సుమారు 400 మంది పోలీసులతో పట్టణంలోని అన్ని కూడళ్లలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అసాంఘికశక్తుల కదలికలపై కన్నేశారు. స్థానిక జెండా వీధి జంక్షన్ నుంచి వాహనాల తనిఖీని ప్రారంభించారు. గంజాయి రవాణాను ఉక్కుపాదంతో అణిచి వేయాలన్న దృక్పథంతో బొబ్బిలిలో రాత్రంతా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్పీ దామోదర్ తెలిపారు. ఒడిశా సరిహద్దు ప్రాంతం కావడంతో గంజాయి రవాణాకు ఆస్కారం ఉంటుందని 400 మంది పోలీసులతో రాత్రంతా గస్తీ తిరిగి వాహన తనిఖీలను చేపడుతున్నామన్నారు. ఆకతాయిల ఆగడా లను కట్టడి చేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తం చేస్తున్నామన్నారు. దొంగతనాలను నివారించడానికి, ప్రజలకు ధైర్యం కలిగించేందుకు కార్యక్రమాన్ని చేపడుతు న్నామన్నారు. ఆయనతో డీఎస్పీ రాకోటి గోవిందరావు, సీఐ కింతలి నారాయణరావు, పలు సర్కిళ్ల నుంచి పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ఉన్మాదులపై ఉక్కుపాదం!

రాష్ట్రంలో సోషల్ మీడియా వేదికగా కూటమి ప్రభుత్వంపై సాగుతున్న అభూత కల్పనలు, అసత్య ప్రచారాలు, నేతల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ఉన్మాద శక్తులపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించింది ప్రభుత్వం. భావ ప్రకటనా స్వేచ్ఛను తాము పూర్తిగా గౌరవిస్తామని, అయితే దానిని అడ్డంపెట్టుకుని ప్రభుత్వంపై బురదజల్లడం, కుటుంబ సభ్యులను కించపరుస్తూ వికృతానందం పొందడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తెలిపింది. సోషల్ మీడియా వికృత చేష్టలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసు శాఖలో తక్షణం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో కులం, మతం పేరుతో ప్రతికూల వార్తలను, సమాజంలో చీలిక తెచ్చే అంశాలను కొందరు సోషల్ మీడియాలో వేగంగా వ్యాప్తి చేస్తున్నారు. కొంతమంది ఇటువంటి సంఘ విద్రోహ శక్తులను వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నారు. మతాలు, కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం, అబద్ధపు ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టించడం ద్వారా అధికారంలోకి రావాలని వైసీపీ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగానే 'ప్రశ్న' రావణ్‌నూ వాడుకుంటున్నట్లు సమాచారం. వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాతే 'ప్రశ్న' చానల్‌లో రాక్షసత్వం మొదలైంది. హిందూ మతాన్ని దారుణంగా దూషిస్తూ, పనిలోపనిగా పవన్‌కల్యాణ్‌పై విరుచుకుపడుతూ టీడీపీ, జనసేన మధ్య చిచ్చు పెట్టే మాటలూ మాట్లాడుతున్నారు. వైసీపీ రాజకీయ వ్యూహం అమలులో జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్ ఒక జగన్ ఉపకరణమని ఇప్పుడు స్పష్టమవుతోంది. ప్రజలను గందరగోళపరిచేందుకు ఎప్పట్లాగే వైసీపీ కులతంత్రాలూ అమలు చేస్తున్నారు.

### డిజిటల్ యుగంలో ప్రజలకు కూడా బాధ్యత ఉంది

సోషల్ మీడియా సమాజానికి శాపంగా మారుతుంది. అసత్య ప్రచారం, వ్యక్తిత్వ హననం, మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు, కుల-మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, నకిలీ వార్తలు, సైబర్ వేధింపులు... ఇవన్నీ వ్యక్తిగత హక్కులనే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను ప్రమాదంగా పరిణమించింది. ఈ పరిస్థితుల్లో సోషల్ మీడియా వికృతాలపై చట్టపరంగా కఠినంగా వ్యవహరించడం అవసరం. ఈ విస్తృతమైన డిజిటల్ ప్రపంచంలో నిజమైన సమాచారంతో పాటు అబద్ధాలు కూడా అదే వేగంతో వ్యాపిస్తున్నాయి. కొద్ది నిమిషాల్లోనే ఒక తప్పుడు వార్త లక్షల మందిని చేరిపోతోంది. ఒకసారి సమాజంలో అపోహలు సృష్టిస్తే వాటిని సరిదిద్దడం ఎంతో కష్టమవుతుంది. ఫేక్ న్యూస్ నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలకు సవాలుగా మారింది. మత విద్వేషాలను రెచ్చగొట్టడం, అత్య వసర పరిస్థితుల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం వంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సోషల్ మీడియా సంస్థల బాధ్యత తక్కువ కాదు. నకిలీ ఖాతాలను గుర్తించడం, ద్వేషపూరిత కంటెంట్‌ను తొలగించడం, చట్టబద్ధమైన అభ్యర్థనలకు సహకరించడం, వినియోగదారుల భద్రతను పెంచే వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి చర్యలు నిరంతరం కొనసాగాలి. అంతేకాదు డిజిటల్ యుగంలో ప్రజలకు కూడా బాధ్యత ఉంది. ప్రతి సందేశాన్ని ధ్రువీకరించకుండా ఫార్వర్డ్ చేయరాదు. సమాజంలో శాంతి, పరస్పర గౌరవం, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే సోషల్ మీడియా దుర్వినియోగంపై చట్టం సమర్థంగా పనిచేయాలి. సాంకేతికతకు నైతికత జతకావాలి. అప్పుడే డిజిటల్ భారత్ బలోపేతం అవుతుంది. అప్పుడే సోషల్ మీడియా ప్రజలను విడదీసే వేదిక కాకుండా ప్రజలను కలిపే ప్రజాస్వామ్య వేదికగా నిలుస్తుంది.

### ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛకు కూడా హద్దులుంటాయి

సోషల్ మీడియా నేరాల వేదికగా మారింది. అభివృద్ధికి ఉపయోగపడాల్సిన సాంకేతికత ఉన్మాదానికి ఆయుధంగా మారినప్పుడు చట్టం కఠినంగా వ్యవహరించడం సహజం. భారతదేశంలో సోషల్ మీడియా నేరాలకు సంబంధించి వివిధ చట్టాల కింద చర్యలు తీసుకోవచ్చు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను గౌరవించాలి. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛకు కూడా హద్దులు ఉంటాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19ళి1రిళ్ఖురి భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను కల్పిస్తుంది. అయితే ఆర్టికల్ 19ళి2రి ప్రకారం ప్రజా శాంతి, దేశ భద్రత, పరువు నష్టం, న్యాయస్థాన ధిక్కారం, నేరాలకు ప్రేరేపించడం వంటి అంశాల దృష్ట్యా సహేతుకమైన పరిమితులు వున్నాయి. సోషల్ మీడియా సమాజ నిర్మాణానికి శక్తివంతమైన సాధనం కావాలి తప్ప సమాజాన్ని చీల్చే ఆయుధం కాకూడదు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను కాపాడుతూనే, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి అత్యవసరం. పదేళ్ల క్రితంతో పోల్చితే ఇప్పుడు సోషల్ మీడియా వికృత పోకడలు హద్దులు దాటింది. యూట్యూబ్ చానళ్లు కూడా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. రాజకీయ పార్టీలు కూడా వాటిని స్పాన్సర్ చేస్తున్నాయి. జర్నలిస్టులు కూడా ఏదో ఒక సంస్థలో నిలకడగా ఉద్యోగం చేసే విధానానికి స్వస్తి చెప్పి రాజకీయ పార్టీల ప్రాపకంతో యూట్యూబ్ చానళ్లు ప్రారంభిస్తున్నారు.

### ఈ ధోరణిని అరికట్టకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే పెనుముప్పు

సోషల్ మీడియా విస్తృతమైన దగ్గర నుంచీ అరాచకం పెరిగిపోయి విలువలు అథఃపాతాళానికి దిగజారాయి. భావ ప్రకటనా స్వేచ్ఛ ముసుగులో వ్యక్తిగత హననం, అవాస్తవాల ప్రచారాలకు ఈ వేదికలను ఉపయోగించే వారిపై నియంత్రణకు కఠినమైన చట్టాలు లేకపోవడంతో ఈ వికృత ధోరణి మరింత పెరిగింది. కొన్ని యూట్యూబ్ చానల్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ ఏది నిజమో? ఏది అబద్ధమో తెలుసు కోలేనంతగా ఫేక్ వీడియోలు, ఫేక్ విశ్లేషణలు తయారు చేసి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. మంచిని సమాజానికి చేరవేయాల్సిన సోషల్ మీడియా స్వార్ధ ప్రయోజనాల కోసం చెడును సమాజానికి చేరవేస్తోంది. పత్రికా స్వేచ్ఛను అడ్డుపెట్టుకు ని మీడియా ముసుగులో ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా నిలిచే సోషల్ మీడియాను స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు ఉప యోగించుకుంటున్నారు. ప్రజాహితం లేకుండా దుర్బుద్ధితో మీడియాను ఏర్పాటుచేసుకుని అభాండా లు వెయ్యడం, బురదచల్లడం, అరాచకపు వితండ వాదనలు, వికృత ధోరణితో విశ్లేషణలు చెయ్యడం, నందిని పందిని చేస్తూ వికృత వీడియోలు తయారు చెయ్యడంతో పాటు అబద్దాల కథనాలతో విషం చిమ్ముతున్నారు. ఈ ధోరణిని అరికట్టకపోతే ప్రజా స్వామ్య వ్యవస్థకే పెనుముప్పు ఏర్పడనుంది. సోషల్ మీడియాలో ఈ అడ్డమైన అబద్ధాల మార్ఫింగ్, ఫేక్ వీడియోలు, అరాచక అడ్డగోలు విశ్లేషణలు ఆపడాని కి గానీ, పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న వారికి జైలు శిక్ష విధించడానికి ప్రెస్ కౌన్సిల్‌కి ఎటువంటి అధికారాలు లేకపోడంతో సోషల్ మీడియా దురాగ తాలకు అడ్డుఅదుపై లేకుండా పోయింది.

### అబద్ధాలు, ఫేక్ విశ్లేషణలు, ఫేక్ వీడియోలను ప్రజలు అర్థం చేసుకోవాలి

జర్నలిజం పేరుతో అనేక చిన్నాచితకా యూట్యూబ్ ఛానల్స్, సోషల్ మీడియా వేదికలు ఏర్పాటుచేసి వారు చెప్పిందే వార్త అన్నట్టు, వారి వ్యక్తిగత అభిప్రాయాలను వినాల్సిందే అన్నట్లుగా ప్రజల చెవుల్లోకి విషాన్ని నింపి బుర్రలోకి ఎక్కిస్తున్నారు. ఫేక్ న్యూస్, అబద్ధాలు, అసత్యాలతో కూడిన సమాచారం, తప్పుడు విశ్లేషణలు, మార్ఫింగ్, మిక్సింగ్ చేసిన వీడియోలు తయారు చేస్తున్నారు. కొన్ని యూట్యూబ్ ఛానళ్లను ఓపెన్ చేస్తే జర్నలిజం ఆకారమై, వికృతానికి ప్రాకారమవుతుంది. పుంఖాను పుంఖాలుగా ఆరోగ్యం, వైరాగ్యం, రాజకీయం, అరాచకీయం ఏదైనా వారి సొంత అభిప్రాయాల కలబోతను మనకు సూక్తి ముక్తావళిగా వినిపిస్తున్నారు. చదువుకున్న వారు కూడా సోషల్ మీడియాకు బానిసలుగా మారిపోయారు. యువతరం సాంఘిక మాధ్యమాలకు ప్రభావితమై అనేక అరాచకాలకు ఒడిగడుతున్న మాట వాస్తవం. మంచిని పెంపొందించే, మంచి విశ్లేషణ అందించే వ్యక్తులకు ఆదరణ కరువైంది. జుగుప్సాకరమైన దృశ్యాలు అత్యంత వేగంగా ప్రజాదరణ పొందడాన్ని చూస్తుంటే చెడుపై ఆకర్షణ ఎలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. సోషల్ మీడియా తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి పచ్చిగా నిజానిజాలతో నిమిత్తం లేకుండా కుత్సితంగా, కుతంత్రంతో వ్యవహరిస్తోంది. పాత్రికేయ, ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి సోషల్ మీడియా అబద్ధాలను, ఫేక్ విశ్లేషణలను, ఫేక్ వీడియోలను ప్రజలు అర్థం చేసుకోవాలి. సోషల్ మీడియా దురాగతాలకు అడ్డుకట్ట వెయ్యాలి. సోషల్ మీడియాలో బాధ్యతా రాహిత్యంతో వ్యవహరించే ఉన్మాదులపై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఎంత అవసరమో, డిజిటల్ పౌరులుగా ప్రజలు కూడా అంతే బాధ్యతాయుతంగా వ్యవహరించడం ముఖ్యం. సాంకేతికత మానవ వికాసానికి తోడ్పడాలే తప్ప వినాశనానికి దారితీయకూడదు. అప్పుడే మనం ఆరోగ్యకరమైన డిజిటల్ సమాజాన్ని నిర్మించుకోగలం. మనిషి విజ్ఞానం, సమాజ శ్రేయస్సు కోసమే సాంకేతికతను వినియోగించాలి. ఏది ఏమైనా సోషల్ మీడియా వేదికగా సాగే దుశ్చర్యలను అణిచివేయడానికి ప్రభుత్వ ఉక్కుపాదం మోపాలి.

- నీరుకొండ ప్రసాద్

## సర్ ప్రక్రియతో సమగ్రమైన ఓటర్ల జాబితా

**●రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



నిమ్మాడ (చైతన్యరథం): ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. శనివారం నాడు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడిని ఎస్ఐఆర్ బీఎల్వో కలిసి ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు. మంత్రి అచ్చెన్నాయుడు తన ఓటరు పేరు, ఫోటో, గుర్తింపు కార్డు నంబరు తదితర వివరాలను ఎన్యూమరేషన్ పత్రాల్లో నమోదు చేసి సంతకం చేశారు. అనంతరం బీఎల్వో సంతకం చేసిన ఎక్నాలెడ్జ్‌మెంట్ ప్రతిని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితా మరింత సమగ్రంగా, పారదర్శకంగా రూపొందుతుందని అన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని, ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహించిన ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు ప్రకారం శ్రీకాకుళం, రణస్థలం మండలం హెడ్ క్వార్టర్ గల వారి క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యలపై"ప్రజా దర్బార్" నిర్వహించి ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి తక్షణ పరిష్కారం కొరకై సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ... ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, తన దృష్టికి వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు వాటిని ఒకటి రెండు వారాల గడువులో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన వెంటనే అందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగిన సమయం కేటాయించాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సూచించారు.

## భావితరాలే దేశ సంపద.. యువ జనాభా పెరుగుదలపై సీఎం చంద్రబాబు దూరదృష్టి ప్రశంసనీయం

**●రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



అల్లూరి సీతారామరాజు జిల్లా (చైతన్యరథం): డుంబ్రిగూడ మండలం కించుమండ పంచాయతీలోని కించుమండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని "పిల్లల మధ్య ఎడం పాటిద్దాం – ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం" అనే సందేశంతో రూపొందించిన పోస్టర్‌ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కిడారి శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచంలోని పలు దేశాల్లో పనిచేసే వయస్సు గల యువ జనాభా క్రమంగా తగ్గుముఖం పడుతోందని, భవిష్యత్తులో ఇది ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. రాష్ట్రం, దేశం వేగంగా అభివృద్ధి చెందాలంటే ఆరోగ్యవంతమైన, విద్యావంతమైన యువత ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను చాలా ముందుగానే గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. భావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర భవిష్యత్తు కోసం యువ జనాభా ప్రాధాన్యాన్ని ఆయన ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తున్నారని తెలిపారు. పిల్లలను కనడమే కాకుండా వారికి మంచి ఆరోగ్యం, పోషకాహారం, నాణ్యమైన విద్య, మంచి విలువలు అందించడం ప్రతి కుటుంబం బాధ్యత అని అన్నారు. యువశక్తి పెరిగితేనే రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, దేశ ప్రగతి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తల్లి–శిశు సంక్షేమం, పోషకాహారం, వైద్య సేవలు, విద్య వంటి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన కుటుంబాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**●ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వినతులను ఓపికగా విన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

**●న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**



సాలూరు (చైతన్యరథం): రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని శనివారం సాలూరులోని ఆమె నివాసంలో ఏపీ జేఏసీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించిన పలు సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ ప్రతినిధులు కొత్త పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, పీఆర్సీ అమలు, డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, సీపీఎస్–ఓపీఎస్, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ–వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు, పెన్షనర్లకు సంబంధించిన అంశాలతో పాటు పలు డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారి వినతులను సుమారు అరగంటపాటు ఓపికగా ఆలకించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలిస్తుందని పేర్కొన్న మంత్రి, జేఏసీ ప్రతినిధులు సూచించిన అంశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అనేక సానుకూల నిర్ణయాలు తీసుకుందని, ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి స్పందనకు ఏపీ జేఏసీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ వినతులను సానుకూలంగా స్వీకరించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చింతాడ రాము, పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ జి.వి.ఆర్.ఎస్. కిషోర్, విజయనగరం జిల్లా చైర్మన్ ఆవు సురేష్, సాలూరు తాలూకా యూనిట్ చైర్మన్ బాలి పద్మలతతో పాటు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెలగపూడి



విశాఖపట్నం (చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని, పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వ్యాఖ్యానించారు. శనివారం నియోజకవర్గంలోని పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం వైద్య సహాయం పొందిన రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వారి యోగక్షేమాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూటమి పాలనలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి– సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. పేదల పాలిట కల్పతరువు.. సీఎం రిలీఫ్ ఫండ్ అని పేర్కొన్నారు. నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షల ధీమా

**● కార్యకర్తల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న నారా లోకేష్ ఆలోచన!**

**● రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**





ఎస్.కోట (చైతన్యరథం): కేవలం వంద రూపాయల సభ్యత్వంతో ఒక కుటుంబానికి ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ రక్షణ కల్పించాలనేది ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుతమైన ఆలోచన అని.. అదే నేడు లక్షలాది మంది కార్యకర్తల కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన జామి మండలం, జామి గ్రామానికి చెందిన టీడీపీ క్రియాశీల కార్యకర్త బీల అచ్చెన్న కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా రూ.5 లక్షల క్లెయిమ్ మంజూరైంది. ఈ మేరకు శనివారం నామినీ అయిన అచ్చెన్న భార్య బీల కనకమ్మకు రూ.5 లక్షల విలువైన బీమా నగదుతో పాటు పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చే అధిష్ఠానం లేఖను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ.. సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా సభ్యత్వ నమోదును కేవలం ఒక ప్రక్రియగా చూస్తుందని, కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం కార్యకర్తల సామాజిక, ఆర్థిక భద్రతకు ఒక రక్షణ కవచంగా మార్చిందని కొనియాడారు. మంత్రి నారా లోకేష్ చొరవతో రూపొందిన ఈ క్యాడర్ ఇన్సూరెన్స్ పథకం వల్ల, ప్రమాదవశాత్తు ఏ కార్యకర్త ప్రాణం కోల్పోయినా ఆ కుటుంబం రోడ్డున పడకుండా రూ.5 లక్షల ఆర్థిక అండ లభిస్తుందన్నారు. ఎస్.కోట నియోజకవర్గంలో ఇప్పటివరకు ప్రమాదాలకు గురైన 8 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.40 లక్షల బీమా సొమ్మును అందించి పార్టీ ఆదుకుందని ఆమె గుర్తుచేశారు. టీడీపీ సభ్యత్వం అనేది కేవలం ఒక రశీదు కాదని, ప్రతి కార్యకర్త కుటుంబానికి లభించే కొండంత ధీమా అని పేర్కొన్నారు.

# చంద్రబాబు దూరదృష్టికి నిలువుటద్దం పట్టిసీమ

**●రంగన్నగూడెంలో గోదావరి జలాలకు జలహారతి సమర్పించిన సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు**



రంగన్నగూడెం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో దూరదృష్టితో 2015లో పట్టిసీమ ద్వారా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలను అందించటం ద్వారా కృష్ణా డెల్టా సస్యశ్యామలమైందని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. శనివారం ఉదయం కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామములోని పోలవరం కుడికాలువ 129 కి.మీ. బ్రిడ్జిదగ్గర పైనుంచి వస్తున్న గోదావరి జలాలను ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఆధ్వర్యంలో సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, ప్రజా ప్రతినిధులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి గోదావరి జలాలకు జలహారతి సమర్పించారు. అనంతరం ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... పట్టిసీమద్వారా ఇప్పటివరకు 443 టి.ఎం.సి.ల గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు అందించటం వలన కృష్ణాడెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల్లో ఉన్న వరి, చేపల చెరువులు, రొయ్యల చెరువులకు సాగునీరు ఇవ్వటం వల్ల రైతులకు 45వేల కోట్ల రూపాయలు ఆదాయం రావటమే కాకుండా భారతదేశ జి.డి.పి.లో కృష్ణాజిల్లా 2వ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమగ్ర నీటి యాజమాన్యంతో అన్ని ప్రాజెక్టులలోను ఆయకట్టులో నీటి కొరత లేకుండా చూసుకుంటున్నారని ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో కృష్ణాడెల్టాకు పైనుంచి సాగునీరు రాని పరిస్థితిలో ఈనెల 8వ తారీఖునే గోదావరికి వరద వచ్చిన వెంటనే పట్టిసీమ ద్వారా రాష్ట్ర జలవనరులశాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు 20 పంపులను ఆన్ చేసి 7,080 క్యుసెక్కుల గోదావరి జలాలను విడుదల చేయటం కృష్ణాడెల్టాకు ఎంతో ఉపయోగమన్నారు. ఈనీరు కృష్ణాడెల్టాల్లో ఇప్పటికే వెదజల్లే పద్ధతిలో వరినాట్లు వేసిన రైతులకు సాగునీరు అంది ఎంతో ఉపయోగం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. బాపులపాడు మండల టి.డి.పి అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ తదితరులు మాట్లాడుతూ పట్టిసీమ గోదావరి జలాలవలన కృష్ణాడెల్టాకు ఊపిరి వచ్చిందని పోలవరం కుడికాలువ వెంబడి గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుగారి వితరణతో రు.2 కోట్లతో ఏర్పాటు చేసిన మోటర్లతో గన్నవరం నియోజకవర్గంలో 30వేల ఎకరాలకు సాగునీరు, చెరువులకు త్రాగునీరు అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. నీటి యాజమాన్యంలో రైతుల భాగస్వామ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తున్న నీటి సంఘాల రాష్ట్రనేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావును దయాల రాజేశ్వరరావు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు.

# వియత్నాం పడవ ప్రమాదం అత్యంత విషాదకరం

**● కృష్ణా జిల్లా బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి : కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి**



విజయవాడ (చైతన్యరథం): వియత్నాంలో జరిగిన ఘోర పడవ ప్రమాదంలో భారతీయులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారితో పాటు కృష్ణా జిల్లాకు చెందిన వారు కూడా మృతి చెందడం అత్యంత బాధాకరమని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ ఆయన ఘన నివాళులు అర్పిస్తూ, ముఖ్యంగా కృష్ణా జిల్లా బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. విదేశాల్లో జరిగిన ఈ విషాద ఘటనలో బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తాయని, అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడం నుంచి బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించే వరకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో కృష్ణా జిల్లా ప్రజల తరఫున బాధిత కుటుంబాలకు సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తూ, వారి కష్టసుఖాల్లో ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని వీరంకి వెంకట గురుమూర్తి భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకుని క్షేమంగా స్వదేశానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ అపారమైన దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని వీరంకి వెంకట గురుమూర్తి ప్రార్థించారు.

# సొంత నిధులతో వృద్ధురాలికి పించన్ అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా

**●వృద్ధురాలి సమస్యకు చలించిన ఎమ్మెల్యే... సొంత నిధులతో ప్రతినెలా పించన్ అందజేస్తానని హామీ**



విజయవాడ (చైతన్యరథం): వృద్ధ,వితంతు,దివ్యాంగులు,ఆడ బిడ్డలు,చదువుల బాలికలు అంటే ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అమితమైన ఇష్టం.వారు వచ్చి ఆయన వద్ద తమ సమస్యలను చెప్పుకుంటే చాలు,తక్షణమే స్పందించి వారి కావాల్సిన వారికి ఇవ్వడం బొండా ఉమామహేశ్వరరావుకు మొదటి నుండి వస్తున్న ఆనవాయితీగా ఉంది. సింగ్ నగర్ సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద మధ్యాహ్నం వంటిగంట సమయంలో, ఓవృద్ధురాలు ఎండలోపడి నడచి వచ్చి,కార్యాలయంలో సేద తీరుతున్నది.ఎమ్మెల్యే బొండా ఉమా తన ఇంటికి వెళ్ళడానికి బయటకు రాగానే,ఆ వృద్ధురాలిని చూచి,ఏంటమ్మా, ఇక్కడ ఉన్నావు అని కుశల ప్రశ్నలు అడిగారు. అందుకు ఆవృద్ధురాలు తాను 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటకు చెందిన కొట్ల రంగమ్మనని చెప్తూ తన గోడును ఎమ్మెల్యే వద్ద విలపించింది.స్పందించిన ఎమ్మెల్యే బొండా ఉమా తన సొంత నిధులతో సదరు వృద్ధురాలికి టీడీపీప్రభుత్వం అందించే నాలుగు వేల రూపాయల నగదును అందజేసి, ప్రతి నెల ఈ పుస్తకం వెంట తెచ్చుకుని పించన్ తీసుకొని వెళ్ళు అని భరోసా ఇచ్చారు. దీంతో ఆ వృద్ధురాలు చెమ్మగిల్లిన కన్నీళ్లతో ఆ నగదును తీసుకొని, చల్లగా ఉండు అయ్యా అని ఆశీర్వదించింది.ఇటువంటి సమస్యలు ప్రతి రోజూ ఏదో ఒకచోట తక్షణమే పరిష్కరించబడటం టీడీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పైడితులసి, కార్యదర్శి సుల్తానా, నియోజకవర్గం డ్వాక్రా అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు గులివిందల లీలావతి, మహిళా ఉపాధ్యక్షురాలు తాడిశెట్టి శ్రీనాగలక్ష్మి, విజయలక్ష్మి, ఉపేంద్ర, జయపాల్, వైకుంఠం, కాసిం పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : బొడ్డు వెంకటరమణ చౌదరి




రాజానగరం (చైతన్యరథం): నియోజకవర్గం బూరుగుపూడి గేట్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన (గ్రీవెన్స్ మరియు క్యాడర్ మీటింగ్‌లో రూడా ఛైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన బొడ్డు వెంకటరమణ చౌదరి వారి సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని, గ్రామస్థాయి నుంచి ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా, సమన్వయంతో పనిచేస్తే రాజానగరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణా డెల్టాకు జీవనాడిగా నిలిచిన పట్టిసీమ

**● గోదావరి జలాలకు హారతి ఇచ్చిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

మైలవరం (చైతన్యరథం): ఎత్తిపోతల పథకం ద్వారా విడుదల చేసిన గోదావరి జలాలు శనివారం జి.కొండూరు మండలంలోని వెలగలేరు గ్రామానికి చేరాయి. ఈ సందర్భంగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశానుసారం జలహారతి కార్యక్రమాన్ని వెలగలేరులో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. టీడీపీ సీనియర్ నేత జంపాల సీతారామయ్య, పోలవరం కుడి ప్రధాన కాలువ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని, సీనియర్ నాయకులు ఉయ్యూరు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెములకొండ వెంకటేశ్వరావు, లంక నాగేశ్వరావు తదితరులు కుటమి నాయకులు గోదావరి జలాలకు పూలు చల్లి హారతి ఇచ్చి సారె సమర్పించారు.

# ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణని సత్కరించిన టీడీపీ నేతలు



హైదరాబాద్ (చైతన్యరథం): "కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుకు" ఎంపికైన ప్రముఖ రంగస్థల నటులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గుమ్మడి గోపాలకృష్ణని తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేజెండ్ల కిషోర్‌బాబు యూసుఫ్‌గూడలోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గుమ్మడి గోపాలకృష్ణ అమోఘమైన నటనా ప్రతిభను గుర్తించి ఒక రంగస్థల నటుడికి మొదటిసారిగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు ప్రకటించడం తెలుగు వారందరికీ గర్వకారణంగా భావిస్తూ, తెలుగు రంగస్థల వైభవంకు జాతీయస్థాయిలో లభించిన గుర్తింపు, ప్రోత్సాహకంగా భావించదమైంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్‌గా సేవలందిస్తున్న గుమ్మడి గోపాలకృష్ణని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ డిస్ట్రిబ్యూటర్ పోలవరపు సుభాష్ చంద్రబోస్, తెలుగు యూనివర్సిటీకి చెందిన రత్నాల మురళి శాలువాతో సత్కరించారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ధ్యేయం

భామిని (చైతన్యరథం): ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తామని బత్తిలి, సీతంపేట ఎస్సైలు రవీంద్ర, అమ్మనరావులు అన్నారు. ఆపరేషన్ వజ్రప్రహార్లో భాగంగా జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు బత్తిలి, బొడ్డగూడ గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, నాటుసారా తదితర వాటిని అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానమున్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఇతర ప్రదేశాలలో మొత్తంగా సుమారు 50 ఇళ్లలో సోదాలు చేశారు. ఈ ఆపరేషన్లో భాగంగా మొత్తం 200 మంది వ్యక్తులను తనిఖీ చేశారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.

## బుద్ధవరంలో ఆధునీకరించిన పీఏసీఎస్ భవనం ప్రారంభం

●ఎద్దుల బండిపై ర్యాలీగా కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు

●భవనాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార రంగమే వెన్నెముక అని కృష్ణా జిల్లా కేంద్ర సహకార (కేడీసీసీ) బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో శనివారం నూతనంగా ఆధునీకరించిన ది బుద్ధవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (పీఏసీఎస్) ను కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి పీఏసీఎస్ కార్యాలయం వరకు ఎడ్ల బండిపై ర్యాలీగా చేరుకుని రైతులు, ప్రజలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నూతన భవనాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ భవన నిర్మాణానికి స్థలం అందించిన దాత గూడవల్లి మల్లిఖార్జున వరప్రసాద్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార వ్యవస్థ వెన్నెముక వంటిదని అన్నారు. ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రైతులు, చేతివృత్తిదారులకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం "సహకార్ సే సమృద్ధి" నినాదంతో దేశవ్యాప్తంగా సహకార సంఘాలను కంప్యూటరీకరణ, డిజిటలైజేషన్ చేస్తోందని, రుణాల దరఖాస్తు నుంచి మంజూరు, ఆడిట్ వరకు అన్ని ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించేలా సాంకేతికతను వినియోగిస్తున్నామని చెప్పారు. కృష్ణా జిల్లాలో 425 సహకార సంఘాలు రైతులకు సేవలందిస్తున్నాయని, వ్యవసాయ రుణాలతో పాటు వ్యవసాయేతర రుణాలను కూడా అందించే దిశగా కేడీసీసీ బ్యాంకు పనిచేస్తోందన్నారు.

**ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ...** గన్నవరం నియోజకవర్గంలోని సహకార సంఘాల అభివృద్ధిని ప్రత్యేకంగా చూడాలని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్‌ను బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే కోరినట్లు తెలిపారు. ఆ మేరకు బుద్ధవరం పీఏసీఎస్ భవనం ఆధునీకరణతో పాటు కొత్తపల్లి సహకార సంఘం అభివృద్ధి, సూరంపల్లిలో కళ్యాణమండపం నిర్మాణం, కేసరపల్లి పీఏసీఎస్ పునరుద్ధరణ, అక్కడ మూతపడిన బ్యాంకు శాఖను తిరిగి ప్రారంభించేందుకు అంగీకరించినందుకు నెట్టెం రఘురామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని సహకార సంఘాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురై దాదాపు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయని, కేసరపల్లి పీఏసీఎస్ కూడా అలాంటి పరిస్థితినే ఎదుర్కొందన్నారు. ఆ సంఘాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు రూ.8 లక్షలు అవసరమని ఫోన్‌లో చెప్పగానే వెంటనే నిధులు మంజూరు చేసిన కేడీసీసీ చైర్మన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో 2 వేలకుపైగా సహకార సంఘాలు ఉండగా, కృష్ణా జిల్లాలో 425 సంఘాలు పనిచేస్తున్నాయని చెప్పారు. సహకార సంఘాల్లో పారదర్శక పాలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ-90ను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఒకే గ్రామంలో 30--35 సంవత్సరాల పాటు ఒకే వ్యక్తి సెక్రటరీగా కొనసాగడం వల్ల సహకార సంఘాల్లో అక్రమాలు, అవకతవకలకు అవకాశం ఏర్పడుతోందన్నారు. చదువు లేని పీఏసీఎస్ అధ్యక్షులు ఉన్న చోట్ల కార్యదర్శులదే పూర్తి పెత్తనం సాగుతోందని, ఆర్థిక సంస్థల్లో ఒకే చోట సుదీర్ఘకాలం పనిచేయడం మంచిది కాదన్నారు. జీఓ-90 అమలుపై పలుమార్లు సహకార శాఖ మంత్రిని కోరినా ఇప్పటికీ అమలు కాలేదని, ఇకనైనా కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురామ్ ఆప్కాబ్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి అమలుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తాను కేడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా ఉన్న సమయంలో తన నియోజకవర్గానికి ప్రత్యేకత ఇవ్వలేకపోయానని... తాను అడిగిన వెంటనే ప్రస్తుతం నెట్టెం రఘురామ్ ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా మంజూరు చేస్తుండడం సంతోషకరమన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని పీఏసీఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సంఘాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను కేడీసీసీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

## వియాత్నాం ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర విచారం

మచిలీపట్నం (చైతన్యరథం): వియాత్నాంలో జరిగిన పడవ ప్రమాదంలో 15 మంది భారతీయులు మరణించిన వార్త కలచివేసింది. మచిలీపట్నంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గెల్లి కిషోర్ భార్య జయశ్రీ మరణించడం అత్యంత బాధాకరం. తీవ్ర అస్వస్థతకు గురైన కిశోర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, వారి పరిస్థితిపై ఆరా తీశారు. బాధిత కుటుంబ సభ్యులు వియత్నాం వెళ్లేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం తరఫున చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఇండియన్ ఎంబసీ అధికారులతో మాట్లాడి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రుల సమావేశం

● 23 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేత



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రులు కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్ సచివాలయంలో సమావేశమయ్యారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, సేవా సంబంధిత అంశాలు, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మొత్తం 23 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రులకు అందజేశారు. ఈ అంశాలను పరిశీలిస్తామని వారికి మంత్రులు హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

## అర్జీదారుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేయండి

● ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి నేరుగా అర్జీలు తీసుకున్న మైనార్టీ శాఖ మంత్రి ఎన్. ఎం.డి ఫరూక్

● ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని ఆదేశాల మేరకు రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎం ఎం డి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి నేరుగా స్వీకరించారు.ప్రజల సమస్యకు అధికారులు పరిష్కారం చూపినప్పుడు వారి ముఖంలో ఆనందం మన కృషికి దక్కిన ఫలితమని.. ప్రజా స్నేహ పూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు గడువులోగా నాణ్యమైన పరిష్కారాన్ని చూపేందుకు అధికారులు కృషిచేయాలని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫారుక్ ప్రజల నుంచి నేరుగా అర్జీలు తీసుకోవడం వారి సమస్యలు విని త్వరితగతిన సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. గత వైసిపి హయాంలో జరిగిన భూకబ్జాలు అనేక రకాల కేసులు మరియు వివిధ రకాల అంశాలపై అనే కార్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోనూ ప్రజా దర్బార్ లాంటి ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమం జరగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ ప్రజా దర్బార్ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి ప్రతి సమస్యకు పరిష్కారం వచ్చే విధంగా కృషి చెయ్యాలి అని ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూకు సంబంధించిపోలీసు శాఖకు సంబంధించి పురపాలక పట్టణాభివృద్ధికి సంబంధించి అర్జీలు వచ్చాయి ఈ అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. శనివారం సత్తెనపల్లి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ... గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు. నా దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్‌లో తమకు వచ్చిన అధిక అర్జీలు రెవెన్యూ సమస్యలకు సంబంధించిన వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల విషయంలో వైసీపీ నేతల చిల్లర రాజకీయాలకు
### కూటమి పార్టీ కౌన్సిలర్ల ఎదురుదాడి : ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కూటమి కౌన్సిలర్లు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం చిల్లర రాజకీయాలు చేసే తత్వం తమ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కాదని స్పష్టం చేశారు. జగ్గయ్యపేట పట్టణం బలుసుపాడు రోడ్డులోని టిడ్కో గృహాలను వీలైనంత త్వరగా లబ్ధిదారులకు అందజేయాలన్న దృఢ నిశ్చయంతో శ్రీరాం తాతయ్య ఎన్నో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ స్వయంగా తిరిగారని, ఏ ఒక్క లబ్ధిదారుడికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు క్షేత్రస్థాయిలో పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారని కౌన్సిలర్లు వివరించారు. పనులను వేగవంతం చేసేందుకు అదనపు సిబ్బందిని కూడా రప్పించి, లబ్ధిదారులకు త్వరితగతిన గృహాలు అందించాలని ఆయన కృషి చేస్తుంటే, వైఎస్ఆర్‌సీపీకి చెందిన కొందరు నేతలు చిల్లర రాజకీయాలతో, చిల్లర మాటలతో ప్రజలను భ్రమల్లో పడేసే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు. మౌలిక సదుపాయాలు లేకుండానే గృహాల పంపిణీ చేస్తున్నారంటూ వైఎస్ఆర్‌సీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై కౌన్సిలర్లు తీవ్రంగా స్పందించారు. తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ వంటి పనులన్నీ ఇప్పటికే చురుగ్గా జరుగుతున్నాయని, ఎమ్మెల్యే స్వయంగా ప్రతి వారం క్షేత్రస్థాయికి వెళ్లి పనుల పురోగతిని సమీక్షిస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇది కేవలం ఎన్నికల కోసం చేస్తున్న హడావుడి కాదని, గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల కష్టాలను తీర్చే ప్రయత్నమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు అటకెక్కిన టిడ్కో గృహాల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే వేగవంతం చేసిందని కౌన్సిలర్లు గుర్తు చేశారు. కరోనా సాకుతో, స్థల సేకరణ బకాయిల సాకుతో ఐదేళ్లు కాలయాపన చేసిన వైఎస్ఆర్‌సీపీ, ఇప్పుడు కేవలం 25 నెలల్లోనే జరిగిన పనులను చూసి ఓర్వలేకపోతోందని ఎద్దేవా చేశారు.

# జిల్లా స్థాయి వైద్యశాలగా పలమనేరు ఏరియా ఆసుపత్రి

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి



పలమనేరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం నేతృత్వంలో పలమనేరు ఏరియా ఆసుపత్రిని జిల్లా వైద్యశాలగా ఉన్నతీకరించేందు తమ వంతు కృషి చేస్తామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి సంయుక్తంగా ప్రకటించారు. ముందుగా పలమనేరు పట్టణంలో 20 లక్షల ఎంపీ నిధులతో పునఃర్నిర్మాణం చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ బాలికల వసతి గృహంలో అందుతున్న విద్యా, వసతి సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈనేపథ్యంలో విద్యార్థినుల అవసరాలకు సోలార్, సింటెక్స్ ట్యాంకు అవసరమని గుర్తించిన ఎంపీ , ఎమ్మెల్యేలు, త్వరలో వాటిని ఏర్పాటు చేసి బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత శాఖా అధికారులను ఆదేశించారు. అనంతరం పలమనేరు ఏరియా ఆసుపత్రికి చేరుకొని అక్కడ దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్, రూ. 3.80 లక్షలతో ఏర్పాటు చేసిన డబుల్ ఫ్రీజర్లను వారు ప్రారంభించారు. అదేవిధంగా ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, ఎంపీలు అక్కడ రోగులకు అందుతున్న సేవలు, సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరమైన పరికరాలు ఇతరత్రాల గురించి సూపరింటెండెంట్ మమతా రాణి ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలమనేరు ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మూడు రాష్ట్రాల కూడలి ప్రాంతంలోని ఆసుపత్రిని ఉన్నతీకరించాలని, యోచించిన తాము, ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో సంబంధిత శాఖ మంత్రితో పాటు ఉన్నతాధికారులతో చర్చించి ఆసుపత్రిని అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి, రోగుల పట్ల సానుభూతితో మెలగాలని సూచించారు. రోగులకు మెరుగైన సేవలు అందించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని, పలమనేరు ఏరియా ఆసుపత్రి ప్రతిష్టను మరింత పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, పలమనేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, టీడీపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కూటమి నాయకులు కుట్టి, గిరిబాబు, నాగరాజు, సుధాకర్, ఖాజాపీర్ చాంద్ బాషా, బాబాజాన్, లోకేష్, సుబ్బు, జిల్లా ఉపాధ్యక్షురాలు పర్వీన్, ప్రమీలమ్మ లతో పాటు జనసేన అనాయకులు దిలీప్ కుమార్, హరీష్, అరుణ్ పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు

దర్శి (చైతన్యరథం): పట్టణంలో కురిచేడు రోడ్ లోని షైదా మౌలా లా కాలేజ్ యాజమాన్యం ఏర్పాటు చేసిన "న్యా వెరా" మహిళల ఐక్యత, భద్రత సాధికారత న్యాయ అవగాహనా సదస్సు కార్యక్రమంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు, ఆమెతో పాటు పాటు కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అల్లాబక్షు, దర్శి ఎస్సై ఏడుకొండలు, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు, ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానంపై, సైబర్ భద్రత పై ఈ సదస్సు లో అవగాహన కల్పించారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణ చట్టాలు ఐపీసీ సెక్షన్లు, పోక్సో చట్టం అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో, ఉద్యోగం మనం ఆర్థికంగా నిలబడితేనే మన మాటకు విలువ ఉంటుంది అన్నారు. అదేవిధంగా మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు లేదా నేరాలకు గురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టాలపై అవగాహన పెంపొందించుకుని తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు.




రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పిల్లల కోసం రూపొందించిన "బ్రహర్షి పత్రీజీ" సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# పట్టణాభివృద్ధికి పకడ్బందీ ప్రణాళిక : డాక్టర్ గొట్టిపాటి



దర్శి (చైతన్యరథం): విధ్వంసం నుండి వికాసం వైపు అడుగుపెడుతున్నామని అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్నామన్నారు. దర్శి పట్టణం, పొదిలి రోడ్, 8వ వార్డ్ లో రూ : 43.20లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ అభివృద్ధి పనులను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాల కల్పన తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడడం, విద్యా, ఉపాధి అవకాశాలు పెంచే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని ఆమె వివరించారు. కూటమి చేపడుతున్న అభివృద్ధికి అండగా నిలబడాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి సొసైటీ చైర్మన్ కాలువకొలను చంద్రశేఖర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మున్సిపల్ కమిషనర్ కె. మల్లిఖార్జున రావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్నా, బిజెపి నాయకులు తిండి నారాయణ రెడ్డి, దేవతి మహానంది, టౌన్ టీడీపీ ప్రధానకార్యదర్శి శ్రీనాథ్, క్లస్టర్ నారపుశెట్టి మధు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డ్ అధ్యక్షులు టీడీపీ నాయకులు నెలకుర్తి మాల్యాద్రి, దిరిశలా రామకృష్ణ, మహిళా నాయకురాలు శోభారాణి, నాగమణి, ధనలక్ష్మి, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# వెంకటగిరి చేనేతలకు అండగా ప్రభుత్వం

## పరికరాల పంపిణీలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హామీ




వెంకటగిరి (చైతన్యరథం): వెంకటగిరి చేనేత కార్మికులకు పూర్వ వైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెంకటగిరి శాసనసభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. వెంకటగిరి పట్టణంలోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రాంగణంలో "శ్రీ పోలేరమ్మ స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం" కింద మంజూరైన నిధులతో చేనేత స్టాండ్ మగ్గాలు, ఇతర పరికరాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పరికరాలను అందజేశారు. ఈ క్లస్టర్ డెవలప్‌మెంట్ పథకము కింద రూ.1 కోటి 58 లక్షలు మంజూరయ్యాయి. మొత్తం 150 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా,మొదటి విడతలో భాగంగా నేడు 43 మందికి మగ్గాలు, ఇతర పరికరాలను పంపిణీ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ విడతల వారీగా పరికరాలు అందుతాయి. ఉచిత విద్యుత్ సబ్సిడీలు: చేనేత కార్మికుల ఆర్థిక భారాన్ని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు (పవర్ లూమ్స్) 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది.అలాగే నాణ్యమైన పట్టు, నూలుపై సబ్సిడీలను పునరుద్ధరించి ఆదుకుంటాం.గత ప్రభుత్వ నిర్లక్ష్యం: గత ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని, కనీస సదుపాయాలు కల్పించకపోవడంతో చేనేత కార్మికులు మగ్గాలను అటకెక్కించి, పారేసుకునే దుస్థితికి చేరుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మన ప్రభుత్వం ఆ కష్టాలను దూరం చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది.మార్కెటింగ్ అవకాశాలు: దళారుల ప్రమేయం లేకుండా, కష్టం మొత్తం కార్మికులకే దక్కేలా నేరుగా విక్రయాలు జరుపుకోవాలన్నారు. ఇందుకోసం మెయిన్ రోడ్డులో చేనేతలు అందరూ కలిసి ఒక దుకాణం ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వ పరంగా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నారా లోకేష్ స్ఫూర్తి: మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ చేనేతలకు ఎలాగైతే అండగా నిలిచి వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారో, అదే స్ఫూర్తితో వెంకటగిరి పట్టణములో కూడా ప్రతి చేనేత కుటుంబాన్ని ఒక పెద్దన్నలా ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ-నూవీజ చైర్మన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, హ్యాండ్లూమ్ శాఖ అధికారులు, మాజీ పట్టణ అధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జీలు, జనసేన పట్టణ అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జీలు, చేనేత సంఘాల నాయకులు, కార్మికులు, అధికారులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టీకరణ



చాగలమర్రి (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మండలంలోని డి.వనిపెంట గ్రామంలో రూ. 11 లక్షలతో చేపట్టిన అభివృద్ధిపనులను ఆమె ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో కొత్తగా రోడ్లు వేసేందుకు రూ. 8 లక్షలతో ప్రతిపాదనలు చేస్తున్నామని అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో తాహిర్‌హుసేన్, డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, ఏవో రంగనేతాజీ, ఎంఈవో శేషశయనారెడ్డి, ఏఈలు కొండారెడ్డి, రమణయ్య, నవీన్, సింగిల్‌విండో అధ్యక్షుడు ఉసేన్‌రెడ్డి, టీడీపీ నాయకులు నరసింహా రెడ్డి, గోపాల్, లక్ష్మీరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, గంగయ్య, బాబు నాయుడు, నరసింహులు, దస్తగిరి, సురేష్‌కుమార్‌రెడ్డి, బ్రహ్మం, శ్రీనివాస రెడ్డి, జనార్దన్‌రెడ్డి, విక్రమ్, పీరయ్య, రమణ పాల్గొన్నారు.



# టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ, 50 వేల ఆర్థికసాయం

మడకశిర (చైతన్యరథం): పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు బాబా ఫకృద్దీన్ మరణంతో ఆయన కుటుంబాన్ని మడకశిర ఎమ్మెల్యే రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన భార్య హసీనాకు రూ. 50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫకృద్దీన్ మృతితో ఇద్దరు ఆడపిల్లలు దిక్కులేనివారయ్యారని వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు.

# పారదర్శకంగా సహకార పాలన : కలెక్టర్ ఏ సిరి



కర్నూలు (చైతన్యరథం): జిల్లాలోని సహకార సంఘాల పరిపాలనను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. జిల్లాలో సహకార సంఘాల పనితీరు, హెచ్‌ఆర్ఎంసీ అమలు, డైనమిక్ ఈవోడీ విధానం, ఉద్యోగుల జీతాల చెల్లింపులు, గోదాముల నిర్మాణం తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు చెందిన ఉద్యోగులందరినీ తప్పనిసరిగా హెచ్‌ఆర్ ఎంఎస్ మాడ్యూల్‌లో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఉద్యోగుల సేవా వివరాలు, హాజరు, వేతనాల నిర్వహణ, ఇతర పరిపాలన అంశా లన్నీ ఇకపై ఈ వ్యవస్థ ద్వారానే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉద్యోగుల జీతాలను కూడా హెచ్‌ఆర్ఎంఎస్ మాడ్యుల్ ద్వారానే చెల్లించే విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ఆధునిక, సాంకేతిక విధానాలను పూర్తి స్థాయిలో అమలు చేసి పారదర్శకంగా సహకార సంఘాలను నడిపించాలని అన్నారు. జిల్లా జిల్లాలోని 43 సహకార సంఘాల్లో బ్యాంకుల తరహాలో ప్రతి రోజు డైనమిక్ అండ్ ఆఫ్ ద డే ప్రక్రియను తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీని వల్ల రోజువారి లావాదేవీల్లో పారదర్శకత పెరుగుతుందనీ, ఆర్థిక నిర్వహణ మరింత క్రమబద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 114 మంది ఉద్యోగులు ఉండగా.. వారిలో 103 మందికి డీఎల్ఐసీ ఆమోదం లభించిందన్నారు. అయితే ఈ 103 మందిలో ఇప్పటి వరకు కేవలం 9 మందికి మాత్రమే హెచ్‌ఆర్ఎంఎస్ మాడ్యుల్ ద్వారా జీతాలు చెల్లించడం సంతృప్తికరంగా లేదన్నారు. మిగిలిన అర్హులైన ఉద్యోగులందరికీ రాబోయే రెండు రోజుల్లో హెచ్‌ఆర్ ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవోను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీవో శిరీష, జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో బాలాజీరావు పాల్గొన్నారు.



# మిరపసాగు ప్రారంభం

అనంతపురము (చైతన్యరథం): బోరు బావుల కింద మిరప సాగును రైతులు ప్రారంభించారు. అదేవిధంగా జీబీసీ, హెచఎల్‌సీ కాలువ కింద పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. అయి తే ఈ యేడు వర్షాభావ పరిస్థితి నెలకొనటంతో తుంగభద్రా డ్యాంకు ఇప్పటి వరకూ తగిన నీరు చేరకపోవడంతో మిరప సాగు చేసే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ బోరు బావుల కింద రైతులు జూన మూడవ వారం నుంచే ప్రాంభించారు. ఆదును ఆలస్యం కాకుండా ఉం డాలని ముందుగానే నర్సరీల్లో మిరప నారును పోయించి 15 రోజుల మొక్కలను తెచ్చి నాట్లు జోరుగా వేస్థున్నారు. జీబీసీ–హెచఎల్‌సీ కాలు వ కింద రైతులు తమ పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. వర్షాలు పడితే అయినా కాలువలకు నీళ్లు వచ్చే సరికి కనీసం మిరప మొలకెత్తే అవకాశం ఉంటుందని ఆశపడుతున్నారు. జూలై నెల మొదటి వారంలో మిరప సాగు ప్రారంభం కావాల్సి ఉంది. ఇప్పటి వరకూ వాన దేవుడు జాడ కనిపంచలేదు. వర్షం వస్తుందనే ఆశ రైతులను మిరప సాగు వైపు లాగుతోంది. తుంగభద్రా డ్యాంకు వరదలు వచ్చి కనీసం సగం నీరు చేరినా హెచఎల్‌సీకి నీటిని విడుదల చేస్తారు. హెచఎల్‌సీకి నీరు వచ్చిన వారం 10 రోజులకు జీబీసీకి సాగు నీరు విడుదల చేస్తారు. ఇదంతా జరగాలంటే ఇంకో వారం రోజుల్లో కర్ణాటకలోని కూడ్లిగి, శివ మొగ్గ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడితేనే డ్యాంకు నీరు చేరుతుంది. రైతులు మిరప సాగుకు దైర్యం వస్తుంది. వర్షాలు కురవక పోతే హెచ ఎల్‌సీ –జీబీసీ కింద వేల ఎకరాల్లో మిరప సాగు వదిలేసే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు భయాందోళన వ్యక్తం చేస్థున్నారు. ఈ ఏడాది మిరప సాగు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంది. గత ఏడాది లాభాలు పొందిన రైతులు ఈ సారి అధికంగా సాగు చేయాలని ఆశ పడుతున్నా రు. కాలువ కింద భూములు సాగు చేసే రైతులు ఈ ఏడాది ఎకర కౌలు రూ. 50వేలు పెట్టి సాగుకు సిద్ధం అయ్యారు. మరి వర్షాలు ఏ విధంగా ఆదుకుంటాయో అనే ఆలోచనలో పడ్డారు. మిరప రైతులు ఆగస్టు 15 వరకు నాట్లు చేయవచ్చు. జూన చివరి వారంలోనే విత్తనం వేయటం ప్రారంభిస్తారు. కానీ ప్రస్తుతం వర్షా లు ఆలస్యం కావటంతో ఇంకా సాగు ప్రారంభించలేదు. బోరు బావుల కింద అప్పుడే రైతులు మిరప సాగు చేస్తున్నారు. ఇక జీబీసీ, హెచఎల్‌సీ కాలువ కింద రైతులు పొలాలను సిద్ధం చేసుకున్నారు. బోదులు పాసి సిద్ధం అయ్యారు. వర్షాలు పడి, కాలువలకు నీరు వస్తే వేల ఎకరాల్లో మిరప సాగువుతుంది. వర్షాలు వచ్చిన రెండు నెలలు అనగా ఆగస్టు నెల వరకు మిరప వేయ వచ్చు.

# అర్హులందరికీ పక్కాగా ఇళ్ళు కట్టిస్తాం

## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వెల్లడి



చిత్తూరు (చైతన్యరథం): టిడ్కో గృహాల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వంలో చెల్లించిన లబ్ధిదారుల వాటా సొమ్ములను..ఇళ్లు రద్దు అయిన లబ్ధిదారులకు 8 ఏళ్ల తర్వాత ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో తిరిగి చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గత వైకాపా ప్రభుత్వం టిడ్కో గృహాలను నిర్మించకపోగా, లబ్ధిదారులకు ఇల్లు కేటాయింపులు రద్దు చేసిందని, వారి వాటా సొమ్ము ఇవ్వలేదన్నారు. చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో గత ప్రభుత్వంలో టిడ్కో గృహాలు రద్దు అయిన వారికి వారి వాటా సొమ్ములు ఇచ్చే కార్యక్రమాన్ని శనివారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే ఇల్లు రద్దు అయిన వారికి వారి వాటా సొమ్ములు తిరిగి చెల్లిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి మీద నమ్మకంతోనే నాడు లబ్ధిదారులు వాటాను చెల్లించాలని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విషయాన్ని సీఎం గారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కాబట్టే వాటా సొమ్ములు తిరిగి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. చిత్తూరు నగరంలో ఏ ఒక్కరు ఇల్లు లేకుండా ఉండరాదనే లక్ష్యం మేరకు త్వరలోనే మంచి స్థలాన్ని ఎంపిక చేసి గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రంలోని కూటమి ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో, చిత్తూరులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇల్లు కేటాయించని 672 మంది లబ్ధిదారులకు రూ. 3.71 కోట్ల రూపాయలను అందించారు. లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, కూటమి నాయకులు అముద, రాజేష్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, అట్లూరి శ్రీనివాసులు, టిడ్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్ర NRI TDP చైతన్యరథం

## ఎన్నారై టీడీపీ కేంద్ర కమిటీ సారథులు వీరే


కిషోర్‌బాబు చలసాని
జనరల్ సెక్రటరీ


గంగాధర్‌రావు బొడ్డు
జనరల్ సెక్రటరీ


శ్యామ్ కోడూరి
వైస్ ప్రెసిడెంట్


విజయ్ చెన్నుపాటి
ఆర్గనైజింగ్ సెక్రటరీ


వేణుగోపాల్ రెడ్డి చెంచు
ఆర్గనైజింగ్ సెక్రటరీ


రాచూరి మోహన్
ఆర్గనైజింగ్ సెక్రటరీ



విజేత జవ్వాది
ఆర్గనైజింగ్ సెక్రటరీ


నర్మద జొన్నలగడ్డ
సెక్రటరీ

# వియత్నాం బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ

### బోటు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి: సహాయ చర్యలకు ఆదేశం

**అమరావతి (చైతన్యరథం):** వియత్నాంలోని ప్రసిద్ధ ఫు క్వోక్ దీవి వద్ద జరిగిన పడవ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు పర్యాటకులు దుర్మరణం పాలవ్వడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత హృదయ విదారకమైనదని ఆయన ఆవేదన చెందారు. వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అందించిన అధికారిక సమాచారం ప్రకారం.. ప్రమాదానికి గురైన టూరిస్టు స్పీడ్ బోటులో మొత్తం 32 మంది భారతీయ పర్యాటకులు ప్రయాణించారు. దురదృష్టవశాత్తూ 15 మంది భారతీయులు విగతజీవులయ్యారు. మృతుల్లో తమిళనాడుకు చెందిన వారు 10 మంది, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ముగ్గురు, కేరళకు చెందిన వారు ఇద్దరు ఉన్నారు. మిగిలిన ప్రయాణికులను వియత్నాం రక్షణ సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నానికి చెందిన గెల్లి కిషోర్ అనే పర్యాటకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు.





**ఏపీ మృతుల వివరాలు:**

నల్లపేట ఆదిశేషయ్య రవితేజ
ముడియం శ్రీధర్ (కడప)
గెల్లి జయలక్ష్మి (మచిలీపట్నం)

ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీనియర్ అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా నిలవాలని ఆదేశించారు. రక్షించబడిన పర్యాటకులను సురక్షితంగా స్వస్థలాలకు చేర్చడంతో పాటు మృతుల భౌతికకాయాలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన ఆంధ్రప్రదేశ్‌కు రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన కిషోర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**రౌండ్ ది క్లాక్ అప్రమత్తంగా ఆంధ్ర భవన్**

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఢిల్లీలోని ఆంధ్ర భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో ఒక ప్రత్యేక అధికారుల బృందం 24×7 పని చేస్తోంది. హనోయ్‌లోని భారత రాయబార కార్యాలయం, హోచిమిన్ సిటీలోని భారత కాన్సులేట్ జనరల్... వియత్నాం స్థానిక అధికారులతో ఈ బృందం నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. కౌన్సులర్ సహాయం, ప్రయాణ పత్రాల (డాక్యుమెంట్స్) జారీ, అత్యవసర రవాణా సదుపాయాల కోసం రౌండ్ ది క్లాక్ సమన్వయం చేస్తున్నారు. ప్రమాదంలో రక్షించబడిన పర్యాటకులందరూ సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునే వరకు, మృతదేహాల తరలింపు ప్రక్రియ ముగిసే వరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయక చర్యలను కొనసాగిస్తుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

### మంత్రి లోకేష్ తక్షణ స్పందన



వియత్నాంలో జరిగిన బోటు ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తక్షణం స్పందించారు. ప్రమాద ఘటనలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నట్టు సమాచారం అందడంతో వారి వివరాలను ఆరా తీశారు. భారత ఎంబసీ అధికారులతో మాట్లాడి బాధితులకు తక్షణ సాయం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. వారి కుటుంబ సభ్యులకు సకాలంలో అవసరమైన వైద్య, రవాణా సహాయం అందేలా అధికారులను సమన్వయం చేస్తున్నారు.

# విశాఖ టు లండన్

### యూకే యూత్ పార్లమెంట్‌లో తెలుగు వెలుగు

**యువత సమస్యలు, విద్య, సామాజిక న్యాయంపై గళం విప్పిన కలశనాయుడు**

**చిన్న వయసులోనే సామాజిక సేవ.. 11 ఏళ్లకే గౌరవ డాక్టరేట్**



**'కలలు కనాలి... ఆ కలలను సాకారం చేసుకోవాలి.. అప్పటివరకు శ్రమించాలి..' ఇది మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పిన మాట. ఆ మాటనే జీవిత బాటగా మార్చుకుని ప్రపంచ వేదికపై మెరిసింది ఓ చిన్నారి. విశాఖలో పుట్టి 13ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ స్థాయికి ఎదిగి అందరి మన్ననలూ అందుకుంటోంది కలశనాయుడు.**

**విశాఖ:** విశాఖపట్నానికి చెందిన కలశనాయుడుకు చిన్నతనం నుంచే ఏదో సాధించాలనే తపన. అందరికంటే కాస్త భిన్నంగా ఆమె ఆలోచించేది. నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని సేవా కార్యక్రమాల్లో ముందుండేది. విభిన్న రంగాల్లో ప్రతిభతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. విశాఖ సంస్కృతి, భారతీయ విలువలు, ప్రపంచ దృక్పథం అనే మూడు అంశాలను సమన్వయం చేసుకుంటూ పురోగతి సాధించి యువతకు ఇన్స్పిరేషన్‌గా నిలిచింది. సాధారణ కుటుంబంలో జన్మించినా కృషి, అంకితభావం, పట్టుదలతో ప్రపంచ గుర్తింపు పొందింది. యూకే యూత్ పార్లమెంట్లో.. సభ్యురాలిగా గుర్తింపు దక్కించుకుంది.

2013 ఆగస్టు 13న పుట్టిన ఆమె సమాజం కోసం పరితపించింది. పలక, బలపం పట్టాల్సిన పసిపిల్లలు పనిముట్లు పట్టుకోవడాన్ని చూసి తల్లడిల్లి పోయింది. అలా కష్టపడుతున్న చిన్నారులకు పలకలు, బలపాలు, చాక్లెట్లు, పెన్సిళ్లు, నోట్‌బుక్‌లు, ఆటబొమ్మలు అందించింది. వాటితో పాటు వెల కట్టలేనంత ప్రేమను పంచింది. దీంతో ఆమె సేవాభావాన్ని గుర్తించిన యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ పీస్ కౌన్సిల్ 11 ఏళ్ల వయసులోనే కలశకు డాక్టరేట్ ప్రదానం చేసింది. 'ప్రపంచవ్యాప్తంగా అతి చిన్న ప్రాయంలోనే డాక్టరేట్ అందుకున్న తొలి చిన్నారిగా రికార్డుల్లోకి ఎక్కింది. బ్రిటిష్ పార్లమెంట్, గౌరవ పార్లమెంటు సభ్యులు, గ్రేట్ బ్రిటన్‌లోని ఇండియన్ హైకమిషనరుతో పాటు అనేక మంది ప్రముఖులనుద్దేశించి చిన్నారి కలశ రెండు నిమిషాల పాటు అద్భుతంగా ప్రసంగించింది.

విద్య, విజ్ఞానం, సామాజిక సేవ, నాయకత్వం అనే నాలుగు రంగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతోంది కలశ. యువత కేవలం భవిష్యత్ నాయకులు మాత్రమే కాదు ప్రస్తుత సమాజ మార్పులో కూడా కీలక భాగస్వామ్యం వహిస్తున్నారని ఆమె నిరూపించింది. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ... ప్రపంచ అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ప్రేరణ కల్పిస్తోంది. అతి చిన్న వయసులోనే వివిధ దేశాల యువ నాయకులతో కలిసి పని చేసిన ఆమె... విద్య, ఉపాధి, మానసిక ఆరోగ్యం, సామాజిక న్యాయం అంశాలపై చర్చల్లో పాల్గొంది.




ప్రజాస్వామ్య వ్యవస్థలో యువతకు ప్రధానం కల్పించే ప్రతిష్టాత్మక వేదికలో యూకే యూత్ పార్లమెంట్ ఒకటి. యువత సమస్యలు, విద్య, ఉపాధి సామాజిక న్యాయం, మానసిక ఆరోగ్యం సమాన అవకాశాలు వంటి అంశాలపై యువత అభిప్రాయాన్ని ప్రభుత్వానికి చేరవేసే బాధ్యతను ఆమె సమర్థవంతంగా నిర్వహిస్తోంది. విశ్వవ్యాప్తంగా వివిధ నేపథ్యాల నుంచి వచ్చిన యువ నాయకులతో కలిసి పనిచేయడం ఆమె నాయకత్వ పరిధిని మరింత విస్తృతం చేసింది.

కలశ సేవాభావాన్ని పేరెంట్స్ కూడా ప్రోత్సహించారు. యువత అభివృద్ధి, మహిళా సాధికారత, విద్య అవకాశాల విస్తరణ, సామాజిక చైతన్యం వంటి అంశాల్లో ఆమె నిరంతరం పనిచేస్తోంది. వెనుకబడిన వర్గాలకు అవకాశాల కల్పన, యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచడం వంటి కార్యక్రమాల ద్వారా ఆమె మరింత సేవాభావం చాటుకుంటోంది.



నేటి ప్రపంచంలో ఒక దేశానికే పరిమితమైన ఆలోచనలు సరిపోవు. ప్రపంచ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారంలో భాగస్వామ్యం కావాల్సిన అవసరముంది. డాక్టర్ కలశనాయుడు ఈ భావనకు ప్రతిరూపం. ప్రపంచ పౌరసత్వం అంటే కేవలం విదేశాల్లో నివాసం ఉండటం కాదు.. ప్రపంచ శ్రేయస్సు కోసం ఆలోచించడం, వివిధ సంస్కృతులను గౌరవించడం, మానవతా విలువలను కాపాడడం. ఈ లక్షణాలను కార్యాచరణ చేసుకుంటూ కొత్త తరానికి ఆమె దిశానిర్దేశం చేస్తున్నారు.



## వియత్నాం విహారయాత్రలో విషాదం

- సముద్రంలో పడవ బోల్తాపడి 15 మంది భారత టూరిస్టులు మృతి
- మృతుల్లో ఇద్దరు ఏపీ వాసులు

విహారయాత్ర కోసం వియత్నాం పర్యటనకు వెళ్లిన భారతీయులకు ఊహించని విషాదం ఎదురైంది. ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో వీరు ప్రయాణిస్తున్న స్పీడ్ బోటు సముద్రంలో బోల్తాపడిన దుర్ఘటనలో 15 మంది భారత టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో తెలుగు రాష్ట్రాల వాసులుకూడా ఇద్దరు ఉన్నారు. కడప జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన జయశ్రీ ఈ ప్రమాదంలో మరణించారు. కడప కు చెందిన మరో డిస్ట్రిబ్యూటర్ నయాం ఒడ్డున ఉండ టంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ఓ మొబైల్ కంపెనీ భారత్ నుంచి తమ డిస్ట్రిబ్యూటర్ల కుటుంబాలను వియ త్నాం పర్యటనకు తీసుకెళ్లింది. మొత్తం 250 మంది ఈ యాత్రకు వెళ్లారు. వీరిలో ఏపీ నుంచి 35, తెలంగాణ నుంచి 40మంది ఉన్నారు. ట్రిప్‌లో భాగంగా వీరు మూడు పడవల్లో సముద్రంలో శనివారం విహార యాత్ర కు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్ థోయ్ పోర్టుకు ఒక స్పీడ్ బోట్ బయల్దేరింది. అందులో 32మంది భారతీయులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఈ పడవ తీరానికి 400 మీటర్ల దూరంలో ఉండగా.. సముద్రంలో ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ప్రయాణికులు నీటిలో మునిగి పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు.. అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయి తే, బోటు పూర్తిగా తలకిందులు కావడంతో సహాయక చర్యలకు తీవ్రఆటంకం ఏర్పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.అటు అలలఉధృతి కూడా తీవ్రంగా ఉండ టంతో టూరిస్టులను కాపాడటం కష్టంగా మారింది.

వీరిలో కొందరిని రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. మరికొందరు గల్లంతవ్వగా వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగానే బోటు మునిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై వియత్నాంలోని భారత ఎంబసీ స్పందించింది. సహాయక చర్యలు కొనసాగుతు న్నట్లు తెలిపింది. బాధితుల కోసం కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది.

## ఉగ్ర నెట్‌వర్క్‌పై ఏటీఎస్ గట్టి నిఘా

పాకిస్థానీ గ్యాంగ్‌స్టర్ షాజాద్ భట్టీతో సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తున్న 102 మందిపై మహారాష్ట్ర ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) దర్యాప్తు ప్రారంభిం చింది. అతడితో నిరంతరం సంప్రదింపులు జరుపుతు న్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల ఆచూకీ, కార్యకలాపా లను పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్లో రాష్ట్రవ్యాప్తంగా 58బృందాలు పని చేస్తున్నా యి. భారత యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించడా నికి షాజాద్, అతడి సహచరులు ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, వాట్సప్ వంటి సోషల్ మీడియా వేదికలను ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు వెల్లడించారు. డబ్బు ఆశ చూపి నిరుద్యోగ యువకులను తమ వైపు తిప్పుకొని.. భారత్‌లో ఉగ్ర నెట్‌వర్క్‌ను విస్తరించడానికి కుట్రపన్నినట్లు తెలిపారు. ఆర్మీకి చెందిన సున్నితమైన సమాచారాన్ని సేకరించ డం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అక్రమ ఆయు ధాల తరలింపు వంటి చర్యల్లో వీరిని ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నట్లు తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారు లు హెచ్చరించారు.





# సవాళ్లను ఎదుర్కొనేందుకు సదా సన్నద్ధం

- బలమైన రక్షణ కవచంలా భారత నౌకాదళం
- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటన
- విశాఖ తూర్పు నావికా దళంలో కొలువుదీరిన 'మహేంద్రగిరి'



మారుతున్న వ్యూహాత్మక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భారత నావికాదళం సదా అప్రమత్తంగా ఉంటోందని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. విశాఖ తూర్పునావికాదళంలో యుద్ధనౌక ఐఎన్ఎస్ 'మహేంద్రగిరి' కమిషనింగ్ వేడుకకు శనివారం రక్షణమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యుద్ధ నౌకను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లా డారు.భవిష్యత్తులో యుద్ధాలస్వభావం పూర్తిగా మారి పోతోంది. డ్రోన్లు,సైబర్ దాడుల రూపంలో సవాళ్లు ఎదరయ్యే ప్రమాదం ఉంది. సాంకేతికంగా ఇంకా బలంగా ఉండేలా నూతన ఆవిష్కరణలకు ప్రణాళి కలు రూపొందిస్తున్నాం. రక్షణరంగం మరింత బలో పేతం చేసే దిశగా శరవేగంగాఅడుగులు వేస్తున్నాం. అత్యాధునిక, సరికొత్త యుద్ధనౌకలను నావికాదళం సమకూర్చుకుంటోంది. స్వదేశీ నైపుణ్యంతో రూపు దిద్దుకొని సేవలందించేందుకు మహేంద్రగిరి సిద్ధ మైంది. శత్రు రాడార్లకు చిక్కకుండా కదలిలో దూసు కుపోవడం దీని ప్రత్యేకత. భవిష్యత్తులోనూ మరిన్ని ఆవిష్కరణలు రాబోతున్నాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు.

### బలమైన రక్షణ కవచంలా నౌకాదళం

ప్రస్తుత పశ్చిమాసియా సంక్షోభ పరిస్థితుల నడుమ భారత నౌకాదళం దేశ ఆర్థిక స్థిరత్వానికి బలమైన రక్షణ కవచంగా నిలిచిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో నౌకాదళం చేపట్టిన 'ఆపరేషన్ ఊర్జా సురక్ష' అద్భుత విజయాన్ని సాధించిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

పశ్చిమాసియాలో ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి సముద్ర మార్గాల్లో వాణిజ్య నౌకలకు ముప్పు పెరిగిన నేపథ్యంలో,భారత నౌకాదళం వ్యూహాత్మకం గా వ్యవహరించిందని రక్షణ మంత్రి పేర్కొన్నారు.' ఆపరేషన్ ఊర్జా సురక్ష'ద్వారా రక్షణరంగం సుమా రు 18 వాణిజ్య నౌకలకు సురక్షిత రక్షణ(ఎస్కార్ట్) కల్పించిందని తెలిపారు.ఈనౌకల్లో తరలించిన అత్య వసర సరకుల విలువ రూ.9,000 కోట్లకు పైగా ఉంటుందని స్పష్టంచేశారు.'మన నౌకాదళం పోరాడే శక్తిగా మాత్రమే కాదు,భారతదేశ ఆర్థిక ప్రయోజనా లను కాపాడే బలమైన రక్షకుడిగా కూడా అవతరిం చిందని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు.

### 'బ్లూ-వాటర్' సామర్థ్యం

ప్రాజెక్ట్ 17ఏ కింద నిర్మించిన చివరి ఫ్రిగేట్ క్లాస్ యుద్ధనౌక అయిన 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' నౌకాదళం బలాన్ని మరింత పెంచుతుందని మంత్రి తెలిపారు.'ఇది ఒక 'బ్లూ-వాటర్' నౌక. అంటే కేవ లం తీరప్రాంతాలకే పరిమితం కాకుండా, సుదూర ప్రాంతాల్లోని అగాధ సముద్రాలలో వారాల తరబడి భారత నౌకా దళ ప్రయోజనాలను ఇది కాపాడగల దు. ఇప్పటివరకు భారతదేశం సముద్రం ఆధారంగా తన దిశను మార్చుకుంది. కానీ ఇప్పుడు సముద్రపు దిశను శాసించే సామర్థ్యాన్ని మన దేశం సొంతం చేసుకుంటోందిదని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.

# 'ప్రజలతో నేరుగా మమేకం.. అదే మోదీ ప్రత్యేకత'



ప్రజలతో నేరుగా సంబంధాలు పెట్టుకుని, మాట్లాడ టమే ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేకత అని విదే శాంగ మంత్రిత్వశాఖ సీనియర్ అధికారి, ప్రముఖ దౌత్యవేత్త రుద్రేంద్ర టాండన్ చెప్పారు. ప్రస్తుతం మూడుదేశాల పర్యటనలో భాగంగా న్యూజిలాండ్‌లో ఉన్న భారత ప్రధాని మోదీ పొలిటికల్ కమ్యూ నికేషన్ స్టైల్‌పై అంతర్జాతీయ మీడియా నుంచి ఆస క్తికరప్రశ్న ఎదురైంది.ఆక్లాండ్‌లోని భారతరాయబార కార్యాలయ అధికారులతో జరిగిన ఓముఖాముఖి సమావేశంలో, ఓస్థానిక జర్నలిస్ట్ నేరుగా దౌత్యవేత్త లను ఉద్దేశించి'ప్రధాని మోదీ మీడియా సమావేశా లు ఎందుకు నిర్వహించరు?' అని ప్రశ్నించారు. దీనికి రుద్రేంద్ర టాండన్ అత్యంత చాకచక్యంగా స్పష్టమైన సమాధానమిచ్చారు.

### ప్రజలతో నేరుగా కనెక్ట్ అవ్వడమే మోదీ శైలి

జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ అధికారి రుద్రేంద్ర టాండన్ స్పందిస్తూ.. ప్రధాని రాజకీయ వ్యూహాలను ఒక ప్రభుత్వ అధికారిగా తాను ప్రశ్నించలేనని చెబుతూనే, భారతీయ రాజకీయాల నేపథ్యాన్ని వివరించారు. ప్రధాని మోదీ పక్కా భారతీయ రాజకీయవేత్త. సాధారణంగా భారతీయ నాయకులు తమ ఓటర్లతో నేరుగా సంబంధాలు కలిగి ఉండటానికి ఇష్టపడతారు. మధ్యవర్తులు లేదా మీడియా ద్వారా ప్రజలతో మాట్లాడటం కంటే, నేరుగా ప్రజలకే తమ సందేశాన్ని చేరవేయాలని భావిస్తారని టాండన్ పేర్కొన్నా రు. అదే సమయంలో భారతీ యుల్లో అత్యధికులు గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు. రాజకీయ నేతలతో వారు ప్రత్యక్ష సంబంధాలనే కోరు కుంటారు. తమను తక్కువచేసి మాట్లాడటాన్ని వాళ్లు ఇష్టపడ రు. మధ్యవర్తుల ద్వారా సంభా షించడంకంటే నేరుగా ఓటర్లతో మమేకమవడంలో మోదీ ముందుంటారు. ప్రధాని మోదీ ఈ 'డైరెక్ట్ కాంటాక్ట్' విధానంలో అద్భుతమైన నైపుణ్యం సాధించారని, అందువల్లే ఆయన భారతదేశంలో అత్యధిక కాలం పనిచేసిన ప్రధానులలో ఒకరిగా నిలిచారని గుర్తు చేశారు. ప్రజలు ఆయన విధానాన్ని ఆదరించబట్టే వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చారని స్పష్టం చేశారు.

# 18 నెలల బాలుడికి గుండెపోటా!

- ఆసుపత్రిలో చిన్నారి మృతిపై యాజమాన్యం సాకులు
- వైద్యురాలి నిర్లక్ష్యమే కారణమని బాధిత కుటుంబం ఆందోళన



కేరళంలోని కన్నూర్ జిల్లాలో పెదవికి గాయమైన 18నెలల బాలుడు మృతిచెందడం కలకలంరేపింది. వైద్యం కోసం ఆస్పత్రికి వెళితే ప్రాణాలు తీశారంటూ బాధిత తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చికిత్స సమ యంలో ఇచ్చిన మత్తుమందు(అనస్థీషియా) కారణం గానే తమ కుమారుడి ప్రాణాలు పోయాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేప ట్టారు.మరోవైపు, ఈ ఆరోపణలను ఆస్పత్రి యాజ మాన్యం తోసిపుచ్చింది.

కన్నూర్‌జిల్లా ఎరమం-కుట్టూర్ ప్రాంతానికి చెందిన టి.సూరజ్, విజయ షా దంపతుల కుమారుడు దేవాన్ష్ శౌర్య జులై 5న ఇంటి బయట ఆడుకుంటూ కిందపడి పోయాడు. దీంతో బాలుడి పెదవికి గాయమైంది. రక్తం కారుతుండటంతో తల్లిదండ్రులిద్దరూ చిన్నారిని తొలుత మథమంగళంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం పయ్యన్నూరు లోని బేబీ మెమోరియల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే, చికిత్సలో భాగంగా బాలుడి గాయానికి కుట్లు వేయాలని వైద్యులు నిర్ణయించారు. ఈ మేరకు మత్తుమందు ఇచ్చి కుట్లు వేశారు.

ఆ కాసేపటికే చిన్నారి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో వైద్యులు కన్నూరులోని బేబీ మెమో రియల్ ఆస్పత్రికి తరలించి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. అయినప్పటికీ శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో బాలుడు మృతిచెందాడు. కుమారుడి మరణవార్త విన్న తల్లిదండ్రులు, బంధు వులు గుండెలు పగిలేలా రోదించారు. వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగానే తమ కుమారుడు మృతిచెందా డంటూ ఆరోపించారు.వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. బీఎన్ఎస్ సెక్షన్ 125 కింద వైద్యురాలిపై కేసు నమోదు అయింది.

మరోవైపు వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగానే బాలుడు మృతిచెందాడనే ఆరోపణలను బేబీ మెమోరియల్ ఆస్పత్రి యాజమాన్యం ఖండించింది. మత్తుమందు ఇచ్చిన వెంటనే చిన్నారికి ఊహించని విధంగా గుండెపోటు వచ్చిందని, వెంటనే వెంటి లేటర్‌పై ఉంచామని తెలిపింది. మెరుగైన చికిత్స కోసం కన్నూర్ శాఖకు తరలించినట్లు పేర్కొంది. అనస్థీషియా సరైన మోతాదులో ఇచ్చినా, అన్ని వైద్య ప్రమాణాలు పాటించినప్పటికీ కొన్నిసార్లు ఇలాంటి అరుదైన సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని ఆస్పత్రి పేర్కొంది. బాలుడి ప్రాణాలను కాపాడేందు కు వైద్య బృందం అన్ని విధాలా ప్రయత్నించిందని యాజమాన్యం స్పష్టం చేసింది. ప్రస్తుతం దీనిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# పెట్టుబడులకు గమ్యస్థానం భారత్

- ప్రపంచ వృద్ధికి లాంచ్‌ప్యాడ్‌గా ఇండియా
- స్వర్ణయుగంలోకి భారత్, న్యూజిలాండ్ సంబంధాలు
- ఆ దేశ పర్యటనలో ప్రధాని మోదీ



అంతర్జాతీయ పెట్టుబడులకు భారతదేశం ఒక గమ్యస్థానమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. తమదేశం ప్రపంచ ఉత్పత్తులకు మార్కెట్‌గా మాత్రమే లేదని, ప్రపంచ వృద్ధికి ఒక లాంచ్‌ప్యాడ్‌గా అభివర్ణించారు. భారత్-న్యూజిలాండ్ వ్యాపార, క్రీడాభాగస్వామ్య కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరుదేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం.. సాంకేతికత, సేవలు, రెండు దేశాల మధ్య రాకపోకలు, పెట్టుబడులు సహా పలు అంశాల్లో మరిన్ని అవకాశాలను సృష్టిస్తుందని వెల్లడించారు. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు అవుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. రానున్న 15ఏళ్లలో భారత్‌లో 20బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు న్యూజిలాండ్ ముందుకువచ్చిందని, ఇది పెట్టుబడి మాత్రమే కాదని, భారత్ వృద్ధి ప్రయాణంలో భాగంకావాలనే నిబద్ధతకునిదర్శనమని పేర్కొన్నారు.

అలాగే భారత్‌లో అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద 100 నగరాల్లో 8వేలకు పైగా ప్రాజెక్టులను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ రవాణా, నీరు, వ్యర్థాల నిర్వహణ వంటి రంగాల్లో భాగం కావాలని న్యూజిలాండ్ కంపెనీలను ఆహ్వానించారు. భారత్‌లో క్యాంపస్ లు ఏర్పాటు చేయాలని ఆ దేశ యూనివర్సిటీలను కోరారు.

**కలిసి ప్రయాణం..**

న్యూజిలాండ్ నలుమూలలా భారతీయులు విస్తరించి ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వీరే ఇరు దేశాల స్వర్ణయుగ శకానికి నావికులని అభివర్ణించారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యాయని చెప్పారు. అక్లాండ్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'అనే పదాన్ని ప్రధాని ప్రస్తావించారు. ప్రజలను ఏకంచేసేందుకు ఈపదం ప్రతీకగా నిలుస్తోంది. "వాకా అంటేకేవలం ఒక పడవ అనేఅర్థం మాత్రమే కాదు.. కలిసి చేసే ప్రయాణానికి ఇది ఓ చిహ్నం" అని ప్రధాని వివరించారు. భారత్-న్యూజిలాండ్ 'వాకా' ఒక కొత్త ప్రయాణాన్ని ఆరంభించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుతదేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. రగ్బీ క్రీడలో న్యూజిలాండ్ నుంచి భారత్ నేర్చుకోవాలని అనుకుంటోంది. అందుకోసం మాకు నిపుణులు, కోచ్‌ల అవసరం ఉంది. భువనేశ్వర్లో 'న్యూజిలాండ్ రగ్బీ',రగ్బీ ఇండియా' భాగస్వామ్యంతో శిక్షణా కార్యక్రమం నిర్వహించాం. క్రీడా, సాంకేతిక రంగాల్లో రెండుదేశాలు కలిసిఎంతో సాధించగలవనే నమ్మకం ఉంది" అని మోదీ అన్నారు.

ఇరుదేశాల మధ్య 100ఏళ్లుగా ఉన్న క్రీడా సంబంధాలకు గుర్తుగా రెండు దేశాల మధ్య స్నేహపూర్వక ఫుట్బాల్ సిరీస్ జరగనుంది. దానిలో భాగంగా భారత పురుషుల ఫుట్బాల్ జట్టు నవంబర్‌లో న్యూజిలాండ్‌లో పర్యటించనుంది. నవంబర్ 12, 15 తేదీల్లో ఇరు జట్లు రెండు మ్యాచ్లు ఆడనున్నాయి.

## నా తండ్రి చావుకు ప్రతీకారం తీర్చుకుంటాం

**- ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ**



తన తండ్రి ఆయతుల్లా అలీ ఖమేనీ మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ అన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న వేళ ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ స్పందించారు. తన తండ్రి మరణానికి బాధ్యులైన వారు పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది తమ దేశవ్యాప్తంగా ఉన్న డిమాండ్ అని.. దానిని కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఈ మేరకు ఆయన టెలిగ్రామ్‌లో ఓ సందేశాన్ని విడుదల చేశారు. మా నాయకుడితో పాటు అమరులైన వారందరి కోసం.. ఆ హంతకులపై ప్రతీకారం తీర్చుకుంటాం.. అని అందులో పేర్కొన్నారు. అయితే, ఈ విషయం తన నాయకత్వంపై లేదా ఇతర అధికారులపైనా ఆధారపడి లేదన్నారు. తనను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రయత్నిస్తే తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని ఇరాన్ ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఈ ప్రకటన వచ్చింది. ఇదిలాఉంటే, ఈ ఏడాది ఫిబ్రవరి 28 నాటి అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఆయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందగా.. జులై 9న ఆయన అంత్యక్రియలు పూర్తయ్యాయి. అయితే, ఆ దాడిలో తీవ్రంగా గాయపడిన మొజ్తబా మాత్రం.. తండ్రి అంత్యక్రియల కార్యక్రమానికి హాజరుకాలేదు.

**స్వీయ రక్షణ ఇరాన్ హక్కు**

కాగా తమను తాము రక్షించుకునేందుకు ఇరాన్ ఎప్పుడూ సన్నద్ధంగానే ఉంటుందని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబాఫ్ స్పష్టం చేశారు. యుద్ధాన్ని ముగించడం ప్రపంచ దేశాలకు అవసరమే. కానీ ఇరాన్ సంయమనం పాటించినంత మాత్రాన ఈ ఘర్షణ ముగియదనే విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. శాంతి ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘిస్తే, స్వీయ రక్షణకు పూర్తి సిద్ధంగా ఉంటాము. ఎంతవరకైనా పోరాడి ఇరాన్ ప్రజల హక్కులను కాపాడుకుంటామన్నారు. అమెరికాతో చర్చలకు ఇరాన్ తరపున ఘాలిబాఫ్ కీలకంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

**ఇరాన్‌లో భారీ పేలుళ్లు**

ఇరాన్ రాజధాని టెహ్రాన్ తూర్పు ప్రాంతంలో శనివారం భారీ పేలుడు శబ్దం వినిపించడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. పాక్‌దష్త్, ఖియామ్‌దష్త్ ప్రాంతాల ప్రజలు ఈ పేలుడు శబ్దాలను విని దాడులు జరుగుతున్నట్టు భయపడ్డారు. అయితే కొద్దిసేపటికే ఇరాన్ ప్రభుత్వ మీడియా నుంచి స్పష్టత వచ్చింది. ఆ శబ్దాల గురించి ఇరాన్ ప్రభుత్వ మీడియా స్పందిస్తూ.. అది దాడి కాదని స్పష్టం చేసింది. యుద్ధం అనంతరం మిగిలిపోయిన మందుగుండు సామగ్రిని నియంత్రిత పద్ధతిలో నిర్వీర్యం చేస్తున్న సమయంలో జరిగిన పేలుడేనని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ వల్ల ప్రజలకు ఎలాంటి ప్రమాదమూ లేదని, ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు.

## వెయ్యి క్షిపణులతో ఇరాన్‌ను ధ్వంసం చేస్తాం: ట్రంప్



ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఘాటైన హెచ్చరిక జారీ చేశారు. క్షిపణులతో విరుచుకుపడి పూర్తి ధ్వంసం చేస్తామన్నారు. అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరినప్పటికీ.. ఉద్రిక్తతలు ఏమాత్రం సమసిపోలేదు. రెండుదేశాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు ట్రంప్ మరో వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ వారు తనను హత్య చేయాలని ప్రయత్నిస్తే.. క్షిపణుల వర్షం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే 1000 క్షిపణులను మోహరించి ఉంచామని వెల్లడించారు. అందుకు సంబంధించి సైన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ మేరకు ట్రూత్లో పోస్ట్ పెట్టారు. ఇరాన్‌లోని అన్ని ప్రాంతాలను పూర్తిగా ధ్వంసం చేయడానికి తమ సైన్యం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

అంతకుముందు మీడియాతో మాట్లాడు తూ ట్రంప్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. తనను చంపడంలో ఇరాన్ సఫలమైతే.. తదుపరి ఏం చేయాలన్న దానిపై ఇప్పటికే సూచనలు జారీ చేశానన్నారు. "ఏదైనా జరిగితే.. ఇంతకు ముందెన్నడూ లేనంత భారీస్థాయిలో ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించాలని నేను సూచనలు జారీ చేశా. అయితే టెహ్రాన్‌కు తనను చంపేంత సామర్థ్యం లేదన్నారు.

హర్మూజ్లో ప్రయాణిస్తోన్న నౌకలపై ఇరాన్ దాడులు చేయడం..ఆ వెంటనే ఆ దేశంపై అమెరికా క్షిపణుల వర్షం కురిపించడంతో మరోసారి పశ్చిమాసియాను యుద్ధమేఘాలు కమ్మేశాయి. ఈ క్రమంలోనే డీల్ ముగిసిందంటూ ట్రంప్ ప్రకటనచేశారు. దాంతో.. ఇప్పటికే అంగీకరించిన అంశాల్లో వేటినైనా ఉల్లంఘిస్తే ప్రతిచర్యతప్పదని ఇరాన్‌హెచ్చరించింది.

**చర్చలకు సానుకూలం**

ఇరాన్‌తో శాంతి ఒప్పందం ముగిసిపోయిందన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. తాము ఇరాన్‌తో చర్చలకు ఇప్పటికీ సుముఖంగానే ఉన్నామని చెప్పారు. ఇప్పటికే ఇరాన్‌కు చెందిన ఒక బృందం అమెరికాతో చర్చలు కొనసాగించేందుకు శనివారం ఒమన్‌కు వెళ్లింది. హోర్ముజ్‌లో ఆయిల్ ట్యాంకర్‌లపై దాడి పొరపాటున జరిగిందని ట్రంప్ సలహాదారులకు ఇరాన్ బృందం చెప్పినట్టుతెలుస్తోంది. చర్చలు ముందుకు సాగకుండా ఇరాన్‌లో కొందరు అతివాదులు ఈ దాడి చేశారని ఇరాన్ బృందం చెప్పినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.



## బహామాస్‌లో కూలిన విమానం

### 10 మంది దుర్మరణం

బహామాస్ 53వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ జరిగిన విమాన ప్రమాదం ఆ దేశంలో తీవ్ర విషాదాన్ని నింపింది. శుక్రవారం జరిగిన విమాన ప్రమాదంలో 10 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ ఘోర ప్రమాదం నేపథ్యంలో బహామాస్ ప్రభుత్వం 'ఫ్లెమింగో ఎయిర్' విమానాల సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేసింది. ద్వీపసమూహ దేశమైన బహామాస్ రాజధాని నసావుకు పశ్చిమంగా ఉన్న నార్త్ ఆండ్రోస్ ప్రాంతంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. నసావు నుంచి శాన్ ఆండ్రోస్ వెళుండగా ఈ విమానం ప్రమాదానికి గురైంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్న నసావుకు పశ్చిమాన ఉన్న నార్త్ ఆండ్రోస్ లోని అటవీ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడినట్లు బహామాస్ ప్రధాన మంత్రి ఫిలిప్ బ్రేవ్ డేవిస్ మొదట తెలిపినప్పటికీ, ఆ తర్వాత సదరు వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు నిర్ధారించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## వెనెజువెలా మృతులు 4 వేలకు పైగానే



గత నెలలో వెనెజువెలాలో వణికించిన జంట భూకంపాల కారణంగా 4 వేల మందికి పైగా మృతి చెందినట్లు ఆ దేశ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. శిథిలాల కింద చిక్కుకుపోయిన వేలాది మంది జాడ ఇంకా తెలియలేదని, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపింది. వెనెజువెలాలో జూన్ 24వ తేదీన కొద్ది సెకెన్ల వ్యవధిలో సంభవించిన రెండు తీవ్ర భూకంపాలు భారీ విషాదాన్ని మిగిల్చాయి. లా గువేరా తీర ప్రాంతం శిథిలాల గుట్టగా మారింది. అనేక బహుళ అంతస్తుల భవనాలు కుప్పకూలగా, వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ ప్రకృతి విపత్తు కారణంగా 16,740 మంది గాయపడ్డారు. శిథిలాల తొలగింపు కార్యక్రమం ఇంకా కొనసాగుతున్నందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనబడుతోంది. భూకంపాల కారణంగా వేలాది కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోయాయి. తాత్కాలిక శిబిరాల్లో ఆశ్రయం పొందిన ప్రజలు తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవల కొరతను ఎదుర్కొంటున్నారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల పునర్నిర్మాణం కోసం, బాధితులకు అత్యవసర సహాయం అందించేందుకు ఐక్యరాజ్యసమితి వందల మిలియన్ల డాలర్ల నిధులను సమీకరించే ప్రయత్నాలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించే కార్యక్రమంలో దేశీయ, అంతర్జాతీయ సేవా సంస్థలు పాల్గొంటున్నాయి. అయినప్పటికీ చాలా మంది గల్లంతైన తమ కుటుంబ సభ్యుల కోసం ఇంకా శిథిలాల వద్ద వెతుకులాట కొనసాగిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో భారీ యంత్రాలు లేకపోవడంతో ప్రజలే స్వచ్ఛందంగా శిథిలాలను తొలగిస్తూ మృతదేహాల కోసం అన్వేషిస్తున్నారు.

# పరాజయం సంపూర్ణం




- ఐదో టీ 20లోనూ చిత్తుగా ఓడిన టీమిండియా
- 4-0తో సిరీస్ ఇంగ్లాండ్ కైవసం
- సెంచరీతో చెలరేగిన జోస్ బట్లర్

టీ20ల్లో వరుసగా రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియాకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ప్రపంచ కప్ తర్వాత భారత జట్టు వరుసగా రెండో సిరీస్‌లో వైట్ వాష్‌కు గురయింది. మొన్న ఐర్లాండ్ చేతిలో కంగుతిన్న టీమ్ ఇండియా.. ఇప్పుడు ఇంగ్లాండ్ గడ్డపై కూడా పేలవ ప్రదర్శన చేసి ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించకుండా సిరీస్ ను చేజార్చుకుంది. శనివారం జరిగిన ఐదో టీ20లో భారత్‌పై ఇంగ్లాండ్ 56 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆతిథ్య జట్టు 4-0తో కైవసం చేసుకుంది. వర్షం కారణంగా తొలి టీ 20 రద్దవగా మిగిలిన 4 మ్యాచ్‌ల్లో గెలిచిన ఇంగ్లాండ్ సిరీస్‌ను 4-0తో చేజిక్కించుకుంది.

ఐదో టీ 20లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 3 వికెట్ల నష్టానికి 257 పరుగులు చేసింది. కొండంత లక్ష్యఛేదనలో భారత జట్టు 201/8 స్కోరుకు పరిమితమైంది. భారత బ్యాటర్లలో తిలక్ వర్మ ( 53, 25 బంతుల్లో). ఇషాన్ కిషన్ (56, 35 బంతుల్లో) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో సామ్ కరన్ 3, ఆదిల్ రషీద్ 2, జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్, లియమ్ డాసన్ తలో వికెట్ తీసుకున్నారు.

తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ఇండియాకు శుభారంభమే దక్కింది. ప్రసిద్ధ కృష్ణ వేసిన రెండో ఓవర్‌లో విధ్వసకర ఓపెనర్ ఫిల్‌సాల్ట్ (6) ఔటయ్యాడు. అయితే ఆ తరువాత భారత బౌలర్లు తేలిపోయారు. జోస్ బట్లర్ (131, 64 బంతులు: 12 ఫోర్లు, 8 సిక్స్‌లు), హ్యారీ బ్రూక్ (95 నాటౌట్: 45 బంతులు, 4 ఫోర్లు, 8 సిక్సులు) రెండో వికెట్‌కి 102 బంతుల్లో 233 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జాస్ బట్లర్ తరువాత బరిలోకి వచ్చిన విల్ జాక్స్ కేవలం 9 పరుగులకే వెనుదిరిగాడు. 20 ఓవర్లు ముగిసే సరికి ఇంగ్లండ్ భారత్‌కు 258 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత బౌలర్ ప్రసిద్ధ కృష్ణ ఒక వికెట్ తీయగా, శివమ్ దూబె రెండు వికెట్లు తీశాడు.

### స్టోక్స్ రిటైర్మెంట్ ప్రకటనపై వివాదం..

## ఈసీబీపై చర్యలు ఉండవన్న ఐసీసీ




ఇంగ్లండ్ టెస్ట్ జట్టు మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్ రిటైర్మెంట్ ప్రకటనకు సంబంధించిన డ్రెస్సింగ్‌రూమ్ వీడియో వ్యవహారంపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ)పై ఎలాంటి చర్యలూ తీసుకోబోమని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) తెలిపింది. ఈ అంశంపై విచారణ చేపట్టిన అనంతరం తదుపరి చర్యలేవీ అవసరంలేదని నిర్ణయిస్తూ స్పష్టతనిచ్చింది.

ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్ సందర్భంగా స్టోక్స్ తన అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు డ్రెస్సింగ్‌రూమ్‌లో సహచర ఆటగాళ్ల మధ్య ప్రకటించాడు. ఈ దృశ్యాలను మ్యాచ్ నాలుగో రోజు ఆట కొనసాగుతుండగానే సోషల్ మీడియాలో ఈసీబీ పోస్ట్ చేసింది . ఆ సమయంలో స్టోక్స్ ఇంకా మ్యాచ్ ఆడుతూ ఉండటంతో ఈ వీడియోపై వివాదం చెలరేగింది. ఆటగాళ్లు, అధికారులు ఉండే డ్రెస్సింగ్ రూమ్‌లో ఇలాంటివి రికార్డింగ్ చేయకూడదనే నిబంధనను ఆటు ఆటగాళ్లు, ఇటు ఈసీబీ ఉల్లంఘించినట్లు తేలింది. ఆటగాళ్లు, అధికారులు ఉండే ప్రాంతంలో చిత్రీకరించిన దృశ్యాలలో ఆడియో ఉండకూడదు. అలాగే మ్యాచ్ ముగిసేలోపు వాటిని విడుదల చేయకూడదు. కానీ, వీడియోను ఈసీబీ సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వివాదం రేగింది. ఈ వివాదంపై ఈసీబీని ఐసీసీ వివరణ కోరింది. దీనిపై ఐసీసీ, ఈసీబీ మధ్య చర్చలు జరిగాయి. సమస్య పరిష్కారమైందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## రెండు క్రీడలు.. ఇద్దరు దిగ్గజాలు




వింబుల్డన్ టోర్నీ ప్రత్యేక అతిథులతో కళకళలాడుతోంది. టెన్నిస్ ప్రముఖులే కాకుండా.. ఇతర క్రీడా దిగ్గజాలు కూడా ఆటను వీక్షించేందుకు వస్తున్నారు. ఆ వీడియోలు, ఫొటోలు వైరల్ గా మారుతున్నాయి. ఈ సందర్భంగా టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్‌ను క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ కలిసిన ఫొటోను వింబుల్డన్ షేర్ చేసింది. "రెండు క్రీడలు.. ఇద్దరు ఐకాన్లు" అని దానికి క్యాప్షన్ ఇచ్చింది. సచిన్ కూడా స్పందిస్తూ.. "కొన్ని ర్యాలీలు ఎప్పటికీ ముగియవు. మా స్నేహం కూడా అందులో ఒకటి. రోజర్.. నీతో కలిసి సమయం గడపడం చాలా సంతోషంగా ఉంది. మళ్లీ మనం కలుద్దాం" అని పోస్టు పెట్టారు.

### ఇంగ్లాండ్‌తో ఏకైక టెస్ట్‌లో...

# పట్టు బిగిస్తున్న భారత మహిళల జట్టు

- ఇంగ్లాండ్ వెన్ను విరిచిన క్రాంతి గౌడ్, ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 170 ఆలౌట్
- లార్డ్స్ ఆనర్స్ బోర్డులో క్రాంతి పేరు
- రెండో ఇన్నింగ్స్‌లోనూ రాణించిన స్మృతి మంధాన
- ఇండియా 154/1, ప్రస్తుతానికి 269 పరుగుల ఆధిక్యం




ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఏకైక టెస్టులో భారత మహిళల జట్టు పట్టు బిగిస్తోంది. రెండో రోజు శనివారం ఆట ముగిసే సరికి భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 154 పరుగులు చేసి ప్రస్తుతానికి 269 పరుగుల ఆధిక్యం సాధించి పటిష్ట స్థితిలో నిలిచింది. స్మృతి మంధాన (69), యాషికా భాటియా (39) క్రీజులో ఉన్నారు.

21/1తో రెండో రోజు శనివారం ఆటను మొదలు పెట్టిన ఇంగ్లాండ్.. ఐదు వికెట్లతో చెలరేగిన క్రాంతి గౌడ్ ధాటికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే ఆలౌటైంది. ఫలితంగా భారత్ 115 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించింది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో అమీ జోన్స్ (52), నాట్ సీవర్ బ్రంట్ (44) రాణించారు. ఓపెనర్ మైయా బౌచియర్ (23) పరుగులు చేసింది. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్ (5/37) సత్తాచాటింది. క్రాంతికి జతగా సయాలి సత్ఘరే (2-40), స్నేహ్ రాణా (2-41), దీప్తి శర్మ (1-10) కూడా రాణించారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ లో యామీ జోన్స్ (52) ఒక్కరే అర్ధ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ (44) ఓ మోస్తరు స్కోర్ చేసింది. వీరితో పాటు మయా బౌచియర్ (23), మ్యాడీ విల్లియర్స్ (10), సోఫీ ఎక్లెస్టోన్ (11) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.

అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 285 పరుగులు చేసింది. స్మృతి మంధాన (83), హర్మన్ ప్రీత్ కౌర్ (58), దీప్తి శర్మ (57) అర్ధ సెంచరీలతో రాణించారు. లార్డ్స్ మైదానంలో భారత్-ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న తొలి మహిళల టెస్ట్ మ్యాచ్ ఇదే.

**క్రాంతి గౌడ్ అరుదైన ఘనత**

యువ పేసర్ క్రాంతి గౌడ్ లార్డ్స్ మైదానంలో టెస్ట్ మ్యాచ్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా చారిత్రాత్మక అరుదైన ఘనత సాధించి ప్రతిష్ఠాత్మక లార్డ్స్ ఆనర్స్ బోర్డులో తన పేరు లిఖించుకుంది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో ఆమె ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్లో క్రాంతి 17 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 37 పరుగులు మాత్రమే ఇచ్చి ఐదు కీలక వికెట్లు పడగొట్టింది.ఈ ప్రదర్శనతో క్రాంతి మరో ఘనత కూడా సాధించింది. టెస్ట్ క్రికెట్లో ఐదు వికెట్లు సాధించిన అత్యంత పిన్న వయస్కురాలైన భారత మహిళా ఫాస్ట్ బౌలర్‌గా రికార్డు నెలకొల్పింది.

# ఉత్కంఠ పోరులో విజయం

### ఫిఫా వరల్డ్‌కప్ సెమీస్‌కు స్పెయిన్







ఫిఫా ప్రపంచ కప్ 2026లో బెల్జియం కథ ముగిసింది. క్వార్టర్ ఫైనల్‌లో జరిగిన ఉత్కంఠ పోరులో బెల్జియంపై స్పెయిన్ 2-1 తేడాతో విజయం సాధించింది. దీంతో స్పెయిన్ సెమీ ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. చివరి నిమిషాల్లో ప్రత్యర్థి గోల్ కీపర్ సెన్నె లామెన్స్ చేసిన తప్పిదాన్ని స్పెయిన్ ఆటగాడు మికెల్ మెరినో సద్వినియోగం చేసుకోవడంతో స్పెయిన్ విజయాన్ని అందుకుంది. సెమీస్‌లో ఫ్రాన్స్ జట్టుతో తలపడనుంది.

మ్యాచ్ 30వ నిమిషంలో ఫాబియన్ రుయిజ్ గోల్‌తో స్పెయిన్ ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే 41వ నిమిషంలో బెల్జియం ఆటగాడు చార్లెస్ డి కెటెలారే గోల్ చేసి స్కోరును సమం చేశాడు. ఈ టోర్నీలో స్పెయిన్‌పై నమోదైన తొలి గోల్ ఇదే కావడం విశేషం. మ్యాచ్ అదనపు సమయానికి వెళ్లేలా కనిపించగా.. 88వ నిమిషంలో స్పెయిన్ గోల్ చేసి విజయం సాధించింది.

ఇక్కడ స్పెయిన్ గెలిచిందని అనడం కంటే.. స్వయంకృతాపరాధంతో బెల్జియం ఇంటిముఖం పట్టిందనే చెప్పాలి. 87వ నిమిషం వరకూ ఇరు జట్లూ 1-1తో సమంగా నిలిచాయి. స్పెయిన్ ఆటగాడు మైకెల్ మెరినో 88వ నిమిషంలో గోల్ కొట్టి తన జట్టును గెలిపించాడు. అయితే, బెల్జియం గోల్ కీపర్ సెన్నె లామెన్స్ ఘోర తప్పిదంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. స్పెయిన్ ఆటగాడు పౌ కుబర్సి కొట్టిన బంతి గోల్ పోస్ట్ వైపు వచ్చింది. ఆ బంతిని లామెన్స్ సరిగ్గా పట్టుకోలేక వదిలేశాడు. రీ బౌండ్‌గా వచ్చిన బంతిని మెరినో మెరుపు వేగంతో నెట్‌లోకి పంపి స్పెయిన్‌కు విజయాన్ని అందించాడు. పోర్చుగల్‌పై ప్రీ క్వార్టర్స్‌లోనూ చివరి నిమిషంలోనే విజయం అందించిన మెరినో మరోసారి హీరోగా నిలిచాడు.

బెల్జియం రెగ్యులర్ గోల్ కీపర్ థిబో కోర్టువా రెండో అర్ధంలో గాయపడటంతో లామెన్స్ బరిలోకి దిగాడు. మ్యాచ్ అనంతరం నిరాశలో ఉన్న అతడిని కోర్టువా ఓదార్చిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పెయిన్ తరఫున యువ సంచలనం లామిన్ యమాల్ అద్భుత ప్రదర్శన కనబరిచి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నాడు. సెమీ ఫైనల్లో స్పెయిన్.. ఫ్రాన్స్‌ను ఢీకొంటుంది.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 12 జూలై 2026 X



# 'రామాయణ' ట్రైలర్ ఈ నెల 24న థియేటర్లలో..

భారతీయ చలన చిత్ర పరిశ్రమ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. విడుదలకు ముందే భారీ అంచనాలు, విపరీతమైన ఆసక్తి రేకెత్తించిన ఈ చిత్రం ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆత్రుతగా ఎదురు చూస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీస్ లిస్ట్‌లో అగ్రస్థానంలో ఉంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి చిత్ర బృందం ఒక క్రేజీ అప్‌డేట్‌ను అధికారికంగా ప్రకటించింది. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్ర ట్రైలర్ విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేశారు. ట్రైలర్‌ను జూలై 24న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం తమ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించింది. "కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో 'రామాయణం' ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం" అని ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో మేకర్స్ పేర్కొన్నారు.

### రెండు భాగాలుగా 'రామాయణం'


నితీశ్ తివారి దర్శకత్వంలో విజువల్ వండర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సౌత్ స్టార్ హీరోయిన్ సాయిపల్లవి సీతగా నటిస్తున్నారు. వీరితో పాటు పలువురు భారతీయ అగ్రతారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో నిర్మాత నమిత్‌మల్హోత్రా ఈచిత్రాన్ని అత్యంత భారీవ్యయంతో నిర్మిస్తున్నారు.

# అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు
## 'లెనిన్' సక్సెస్ మీట్‌లో నాగార్జున ఎమోషనల్ స్పీచ్

అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంటున్న నేపథ్యంలో చిత్ర బృందం ఘనంగా సక్సెస్ మీట్ నిర్వహించింది. ముఖ్యఅతిథిగా హాజరైన కింగ్ నాగార్జున చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా అక్కినేని అభిమానులపై ఆయన వ్యక్తం చేసిన ప్రేమ, కృతజ్ఞతలు అభిమానులను భావోద్వేగానికి గురిచేశాయి. వేదికపై మాట్లాడిన నాగార్జున... అక్కినేని అభిమానుల సహనాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అక్కినేని ఫ్యాన్స్ దేవుళ్లు. అఖిల్‌కు ఒక బ్లాక్‌బస్టర్ రావాలని ఇన్నేళ్లు ఎంతో ఓపికగా ఎదురు చూశారు. నాగచైతన్యకు 'తండేల్' లాంటి విజయం రావాలని ఎలా ఎదురుచూశారో, అదే ప్రేమతో అఖిల్ కోసం కూడా నిలబడ్డారు. మీ అందరికీ మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ ఎమోషనల్‌గా మాట్లాడారు.

'లెనిన్' కోసం అఖిల్ తన లుక్, బాడీ లాంగ్వేజ్, నటనలో కూడా మార్పులు తీసుకువచ్చారు. ఆ కృషికి ఇప్పుడు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక అక్కినేని అభిమానులు కూడా మొదటి రోజు నుంచే సినిమాకు బలమైన మద్దతు అందించారు. అడ్వాన్స్ బుకింగ్స్, థియేటర్ల వద్ద కనిపించిన సందడి, సోషల్ మీడియాలో వస్తున్న స్పందన చూస్తుంటే అఖిల్‌కు చాలా కాలం తర్వాత ఒక మంచి కమర్షియల్ సక్సెస్ దక్కినట్లేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఆమె పాడిన ప్రతి పాట ఒక మధుర జ్ఞాపకం... ప్రతి స్వరం ఒక సంగీత పాఠం... ప్రతి ఆలాపన ఒక భావానుభూతి. ఆ గొంతు పేరే ఎస్.జానకి. భారతీయ సినీ సంగీత చరిత్రలో ఎన్నటికీ చెరగని ముద్ర వేసిన గానమూర్తుల్లో ప్రముఖురాలు. ఆమె స్వరం కేవలం ఒక గాయకురాలి గొంతు మాత్రమే కాదు భావోద్వేగాలకు రూపం, సంగీతానికి ఆత్మ. కోట్లాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మధురానుభూతి. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె సంగీత ప్రస్థానం భారతీయ సంగీత సంపదలో ఒక స్వర్ణయుగంగా నిలిచిపోతుంది. ఒకే స్వరంతో విభిన్న భావాలను వ్యక్తీకరించే అసాధారణ సామర్థ్యం ఆమెది. ప్రేమ, భక్తి, విషాదం, జానపదం, హాస్యం... ఏ పాటైనా తగిన భావాన్ని స్వరంలో ప్రతిబింబించగల అరుదైన గాయని. ప్రతి పాటకు కొత్తదనం తీసుకురావడం ఆమెకే చెల్లింది. అందుకే జానకిని అభిమానులు ప్రేమగా "గానకోకిల" అని పిలుస్తారు.



# దివికేగిన గానకోకిల
## మధుర గాయని ఎస్.జానకి కన్నుమూత

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తన అద్భుతమైన మధుర గాత్రంతో కొన్ని దశాబ్దాల పాటు శ్రోతలను ఓలలాడించిన సుప్రసిద్ధ నేపథ్యగాయని, 'గాన కోకిల' ఎస్.జానకి (88) కన్నుమూశారు. వృద్ధాప్యం కారణంగా మైసూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె శనివారం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తెలుగు సినీ వినీలాకాశంలో మధుర గాయనిగా ఖ్యాతి గడించిన ఆమె మృతితో సినీ ప్రముఖులతో పాటు సంగీత ప్రియులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.

ఎస్.జానకి 1938 ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రేపల్లె మండలం పల్లపట్లలో జన్మించారు. తన సుదీర్ఘ కెరీర్‌లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడంలతో పాటు పలు భాషల్లో సుమారు 50వేలకు పైగా పాటలు పాడి రికార్డు సృష్టించారు. తొలితరం మహా మహుడైన ఘంటసాల నుంచి మలితరం గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వరకు అందరితో కలిసి అద్భుతమైన గీతాలను ఆలపించారు.

పాటలతో మిమిక్రీ చేసి చూపిన అరుదైన సంగీత సరస్వతి జానకమ్మ. చిన్న పిల్లల గొంతు దగ్గర నుంచి వృద్ధుల వరకు ఏ వయసు పాత్రకైనా, ఎలాంటి ఎమోషన్‌కైనా తన గళంతో ప్రాణం పోయడం ఆమె ప్రత్యేకత. ప్రకృతి సైతం తన్మయత్వంలో మునిగిపోయేలా ఆమె గళం సాగింది.

### అవార్డులు, పురస్కారాలు

ఎస్.జానకిని మొత్తం 32 ప్రతిష్టాత్మక అవార్డులు వరించాయి. ఉత్తమ గాయనిగా నాలుగుసార్లు జాతీయ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి పదిసార్లు ప్రతిష్టాత్మక నంది అవార్డు స్వీకరించారు. కేరళ ప్రభుత్వం నుంచి 11, తమిళనాడు ప్రభుత్వం నుంచి 6, ఒడిసా ప్రభుత్వం ఒకటి అవార్డులు అందుకున్నారు.

**1886: సినీ అవార్డు**
**1997: ఫిలింఫేర్ అవార్డు**
**2002: అచీవర్ అవార్డు**
**2005: స్వర్ణాలయ జేసుదాసు ప్రత్యేక అవార్డు**
**2009: గౌరవ డాక్టరేట్**
**2017:వేటూరి జీవన సాఫల్య పురస్కారం, సైమా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు.**

పద్మభూషణ్ తిరస్కరణ: 2013లో భారత ప్రభుత్వం ఆమెకు 'పద్మభూషణ్' ప్రకటించింది. అయితే దక్షిణాది కళాకారులకు గుర్తింపు చాలా ఆలస్యంగా దక్కిందంటూ నిరసన తెలిపి ఆ పురస్కారాన్ని గౌరవపూర్వకంగా తిరస్కరించారు.

తెలుగు చలనచిత్ర సీమలో ఆణిముత్యం లాంటి పాటలకు ప్రాణం పోసిన జానకమ్మ భౌతికంగా మన మధ్య లేకపోయినా అమర గీతాల రూపంలో సంగీత ప్రియుల గుండెల్లో ఎప్పటికీ జీవించే ఉంటారు.

ఎస్.జానకి-ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జంట భారతీయ సినీ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. వీరిద్దరూ కలిసి ఆలపించిన వేలాది యుగళగీతాలు నేటికీ ప్రతి ఇంటిలో వినిపిస్తూనే ఉన్నాయి. సంగీత దర్శకుడు ఇళయరాజా స్వరపరిచిన ఎన్నో పాటలకు జానకి గాత్రం ప్రాణం పోసింది.

వేలాది పాటలు పాడి ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించినప్పటికీ జానకి ఎప్పుడూ నిరాడంబర జీవితాన్నే గడిపారు. ప్రచారానికి దూరంగా ఉంటూ సంగీతానికే తన జీవితాన్ని అంకితం చేశారు. సహ గాయకులు, సంగీత దర్శకులు, వాద్యకారులు అందరితోనూ ఆప్యాయంగా మెలిగేవారు.

జానకి మరణం భారతీయ సంగీత ప్రపంచానికి తీరని లోటు. ఆమె శరీరంగా మన మధ్య లేకపోయినా ఆమె స్వరం యుగయుగాల పాటు మార్మోగుతుంది. రేడియో, టీవీ, డిజిటల్ వేదిక, సంగీత కచేరీ... ఇలా అన్నిచోట్లా ఆమె పాటలు ఎప్పటికీ జీవిస్తూనే ఉంటాయి. కాలం మారినా, తరాలు మారినా, సంగీతాభిమానుల హృదయాల్లో 'గానకోకిల' జానకి అనే పేరు శాశ్వతంగా నిలిచి ఉంటుంది.

### జానకి సూపర్ హిట్ సాంగ్స్:

తొలిసారి మిమ్మల్ని (శ్రీవారికి ప్రేమలేఖ), మంచు కురిసే వేళలో (అభినందన), అరె ఏమైందీ (ఆరాధన), బంతి చామంతి (అభిలాష), సిరిమల్లె పువ్వా (పదహారేళ్ల వయసు), మౌనమేలనోయి (సాగర సంగమం), ప్రియతమా నా హృదయమా (ప్రేమ), అందాలలో (జగదేకవీరుడు అతిలోకసుందరి), ఈ దుర్యోధన దుశ్శాసన (ప్రతిఘటన), మాటే మంత్రము (సీతాకోకచిలుక), సుందరి నీవే (దళపతి-తెలుగు వెర్షన్)

# ఓటీటీ కంటెంట్‌కూ సెన్సార్‌షిప్!
## ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం

భారతదేశంలో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ హాట్‌స్టార్ వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్‌లపై కేంద్ర ప్రభుత్వం నిఘా పెంచాలని చూస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న సమాచార సాంకేతిక రూల్స్-2021 స్థానంలో సరికొత్త కఠిన నిబంధనలను తీసుకురావడానికి కసరత్తులు జరుగుతున్నట్టు సమాచారం. ప్రస్తుత విధానం ప్రకారం... ఓటీటీ కంటెంట్‌ను థియేటర్లలో విడుదలయ్యే సినిమాల మాదిరిగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ముందస్తుగా పరిశీలించి ఎటువంటి సర్టిఫికెట్ ఇవ్వదు. ఇదంతా ఐటీ రూల్స్-2021 పరిధిలోని డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్ ప్రకారమే నడుస్తోంది. దీనివల్ల ఆయా ప్లాట్‌ఫామ్‌లు తమ కంటెంట్‌ను వయస్సు ఆధారంగా విభజించి, కేవలం స్వీయ నియంత్రణ మాత్రమే పాటిస్తున్నాయి. అయితే




ఇటీవల కొన్ని ఓటీటీ సినిమాలు, వెబ్ సిరీస్‌లలో మితిమీరిన బోల్డ్ సీన్లు, బూతులు, వివాదాస్పద రాజకీయ, సామాజికాంశాలు ఎక్కువవుతున్నాయనే ఫిర్యాదులు ప్రభుత్వానికి పెద్ద ఎత్తున అందాయి. తాజా ఉదాహరణగా పంజాబీ నటుడు దిల్జీత్ దోసాంజ్ నటించిన 'సత్లుజ్' సినిమా నిలిచింది. ఈ చిత్రం థియేట్రికల్ విడుదల కోసం సెన్సార్ బోర్డ్ వద్దకు వెళ్లినప్పుడు ఏకంగా 120కి పైగా కట్స్ చెప్పారు. అందుకు నిర్మాతలు నిరాకరించి నేరుగా ఓటీటీ వేదికపై విడుదల చేసినప్పటికీ వివాదం రేగడంతో కేవలం 48 గంటల్లోనే ఆ సినిమాను తొలగించాల్సి వచ్చింది. ఇలాంటి ఘటనల నేపథ్యంలోనే థియేటర్ల కోసం కాకుండా నేరుగా డిజిటల్ వేదికలపై వచ్చే కంటెంట్‌కు కూడా ముందస్తు పర్యవేక్షణ ఉండాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుంది.

ఇందులో భాగంగానే ఓటీటీలో నేరుగా విడుదలయ్యే చిత్రాలకు కూడా జదీఖీజ సర్టిఫికేషన్ తప్పనిసరి చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. కేవలం సినిమాలకే కాకుండా ఓటీటీ వెబ్ సిరీస్‌లను కూడా ఈ సెన్సార్ పరిధిలోకి తీసుకురావాలా లేదా అనే అంశంపై వివిధ వర్గాలతో, ఐటీ శాఖతో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ప్రస్తుతం కీలకచర్చలు జరుపుతోంది. ఒకవేళ ఈనిబంధనలు కనుక అమల్లోకివస్తే... డిజిటల్ కంటెంట్ క్రియేటర్ల సృజనాత్మక స్వేచ్ఛపై తీవ్ర ప్రభావంపడే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.